# నేను ప్రజల వెనకే ఉన్నా...

నేనెవరి వెనకా లేనన్న సిఎం రేవంత్





DD9 వార్త

తెలుగు దినపత్రిక








www.dd9vaartha.com | సంపుటి : 01 సంచిక : 29 | గురువారం, సెప్టెంబర్ 04, 2025 , | పేజీలు - 12 | వెల : 3/-


# తగ్గేదే లే...

## కథనానికి కవితక్కా సై...





- తండ్రి చర్యకు దీటైన ప్రతి చర్య
- టిఆర్ఎస్ ముఖాన కొట్టినట్లు ఎమ్మెల్సీ కి రాజీనామా
- పార్టీ సభ్యత్వానికి గుడ్ బై
- భజన బ్యాచ్ కి ఇచ్చి పడేసింది
- మితిమీరిన విమర్శకుల చెంప చెల్లుమనిపించింది
- హరీష్ సంతోష్ రావులపై ఆరోపణల పరంపర
- వారిళ్లల్లో బంగారం ఉంటే బంగారు తెలంగాణ వచ్చినట్లు కాదు
- ఆ ఇద్దరినీ ఎద్దేవా చేస్తూ కవిత వ్యాఖ్యలు

**బిఆర్ఎస్ నుండి సస్పెన్షన్ వేటుపడ్డ కవిత ఆ విషయాన్ని పెద్దగా సీరియస్ గా తీసుకున్నట్లు లేదు,క్రమశిక్షణారాహిత్యం పేరుతో పార్టీకి నష్టం జరుగుతోందనే నెపంతో కేసీఆర్ కవిత పై సస్పెన్షన్ చర్యకు పాల్పడితే అందుకు ప్రతి చర్యగా ఆయన కుమార్తె సైతం దీటైన సమాధానమే ఇచ్చింది. గులాబీ పార్టీ నుండి తనకు సంక్రమించిన ఎమ్మెల్సీ పదవిని తృణప్రాయంగా విడిచిపెట్టింది,పార్టీ సభ్యత్వానికి సైతం రాజీనామా చేసి తండ్రికి తానేమీ తీసి(కో)పోలేదని నిరూపించుకుంది. కవిత పై సస్పెన్షన్ వేటును ఏదో అద్భుతమైన చర్యగా భావించిన గులాబి టీంకు గూబగుయ్యిమనేలా కేసీఆర్ కుమార్తె ఇచ్చిన సమాధానం ఇప్పుడు సంచలనంగా మారింది.**



డిడి9 వార్త పొలిటికల్ బ్యూరో


బిఆర్ఎస్ మాటలు కోటలు దాటేలోపు, ఆ పార్టీ నాయకుల మాడు పగిలేలా...కవిత ఇచ్చిన కౌంటర్కు గులాబీ శ్రేణుల గూబ గుయ్యి మనిపించింది.కవితపై సస్పెన్షన్ వేటు వేసిన వెంటనే,ఆ పార్టీ నేతలు కెసిఆర్ ను కీర్తించే పనిలో పడ్డారు.రాజకీయాల్లో కెసిఆర్ నిబద్ధతకు ఇదో పెద్ద నిదర్శనం,అని తప్పు చేస్తే కన్న కూతురుని కూడా అయన క్షమించలేదంటూ.....పతాక స్థాయిలో ప్రశంసలు కురిపించే పనిలో పడ్డారు, సొంత కూతురిని పార్టీ నుండి గెంటేసిన పరిస్థితుల మధ్య మనోవ్యధతో ఉన్న కెసిఆర్ పరిస్థితిని అంచనా వేయకుండానే,పాపం బిఆర్ఎస్ నేతలు భజన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఎబ్బెట్టుగానే అనిపించింది.సస్పెన్షన్ వార్త భాహిర్గతం కాగానే బిఆర్ఎస్ ప్రముఖులు ఏవో ఆదేశాలు ఇచ్చినట్టుగానే రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ ప్రముఖులు ముఖ్యంగా మహిళా నాయకులు కవిత పట్ల అత్యంత కర్కాసమైన రితిలో కాయ్యానికి కాలు దువ్వినట్లుగానే విమర్శలు మొదలెట్టేసారు.కవిత పార్టీ నేతగా ఉన్నప్పుడు మంత్రుల స్థాయిలో ఉండి కూడా ఒంగి ఒంగి దండాలు పెట్టిన మహిళా నాయకురాళ్లు,ఆమెను పార్టీ నుండి సస్పెండ్ చేయగానే శత్రువు మాదిరిగా విమర్శలు


మిగతా 2లో...


## 6న హైదరాబాద్ గణేశ్ నిమజ్జనం

హాజరవుతున్న హోంమంత్రి అమిత్ షా



**హైదరాబాద్, సెప్టెంబర్ 03:** హైదరాబాద్‌లో నిర్వహించే గణేశ్ నిమజ్జనంలో పాల్గొనేందుకు ఈ నెల 6న కేంద్ర హోంశాఖమంత్రి అమిత్ షా రానున్నారు. మోజం జాహి మార్కెట్ వద్ద గణేశ్ విగ్రహాలకు స్వాగతం పలికి ప్రసంగిస్తారు. ఆరోజు మధ్యాహ్నం 1:10కి మిగతా2లో...

## ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదు

### కాంగ్రెస్ అంటేనే పేదలపక్షం

- ఇందిరమ్మ ఇళ్ల బాధ్యతను నెరవేరుస్తున్న పొంగులేటి
- పదేళ్లుగా లేని రేషన్ కార్డులు ఇచ్చాం
- పేదలందరికి సన్నబియ్యం సరఫరా
- బిఆర్ఎస్ సచ్చిన పాము..దానిని మళ్లీమళ్లీ చంపడమెందుకు?
- లక్షకోట్లను పంచుకోవడంలో కెసిఆర్ కుటుంబంలో కలహాలు
- వారి పంచాయితీలో తలదూర్చే సమయంమాకెక్కడిది
- ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభంలో సిఎం రేవంత్ రెడ్డి



**భద్రాద్రి కొత్తగూడెం,సెప్టెంబర్3:** హనుమాన్ గుడి లేని ఊరు ఉండొచ్చు గానీ.. ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పేదలందరికీ ఇళ్లు వచ్చేలా చేయాలన్నా.. ధరణి భూతం నుంచి రైతులకు విముక్తి కల్పించాలన్నా సమర్థుడైన మంత్రి కావాలని భావించా. అందుకే, పార్టీ అధిష్ఠానాన్ని ఒప్పించి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి గృహనిర్మాణ, రెవెన్యూ శాఖలు అప్పగించా. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని మంత్రి పొంగులేటి విజయవంతం చేశారని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఏర్పాటు చేసిన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం దామరచర్లలో నిర్వహించిన బహిరంగసభలో సీఎం ప్రసంగించారు.ఇల్లులేని ప్రతి పేదవాడికి ఇల్లు ఇస్తామని గతంలో వైఎస్ఆర్ ప్రకటించారు. రాష్ట్రంలో 2004 నుంచి 2014 మధ్య 22 లక్షల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించి ఇచ్చింది. ఇందిరమ్మ ఇళ్లలోకి పేదలు ప్రవేశించినప్పుడు మిగతా2లో...

## బిఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునే కుట్రలు

- రేపు కెటిఆర్‌కు కూడా ఇలాంటి గతే పడుతుంది
- నన్ను బయటకు పంపేందుకు ఎప్పటినుంచో ప్లాన్‌లు
- మీడియా సమావేశంలో కవిత సంచలన వ్యాఖ్యలు




2లో


## కాళేశ్వరం అవినీతిపై కావాలనే కాలయాపన

- ఫోన్ ట్యాపింగంంపై ఎందుకు అడగడం లేదు
- మీడియాతో మంత్రి బండి సంజయ్


2లో


## విదేశాల నుంచి ఆగిన యూరియా దిగుమతులు

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల


2లో

# తగ్గేదే లే ...





గుప్పించడం విశేషం.బిఆర్ఎస్ నాయకులు కవిత పై తీవ్ర స్థాయిలో నోరు జారడం, ఫ్లెక్సీ లు తొలిగించడం,కవిత ఫ్లెక్సీ లను తగలబెట్టడం,వెనుక హరీష్ రావు కెటిఆర్ ల లోపాకారి సూచనలు ఉన్నట్లుగా గుసగుసలు వినిపిస్తున్నాయి.

ఒ యూట్యూబ్ ఛానల్ లో కవితను ఉద్దేశించి చేసిన మంచం పొత్తు వ్యాఖ్యలపై కవిత పార్టీ లో ఉన్నప్పుడికి మద్దతు ప్రకటించని బిఆర్ఎస్ నేతలు,మహిళా నాయకురాళ్లు, ఇప్పుడు ఆమె పై విరుచుకుపడడం చూస్తుంటే పార్టీ నుండి కవితను దూరం చేసేందుకు ఎప్పటినుండో కుట్రలు మొదలైనట్టుగానే అనిపిస్తుంది. కవిత చర్యలు కారణంగా పార్టీ కి నష్టం అనే అంశాన్ని పరిగణలోకి తీసికుని కెసిఆర్ ఆమెను సస్పెండ్ చేసినట్లు చెప్తున్నారు. అయితే సస్పెన్షన్ వేటు పై వార్త బహిర్గతమైన కొద్దీ గంటల్లోనే ఆమెను టార్గెట్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణులు విమర్శలకు శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం కవిత పార్టీ లో లేకున్నప్పటికి కెసిఆర్ కుమార్తె గా ఆమెకంటూ ఒక విలువ ఉంటుంది.

కవితను పార్టీ నుండి సస్పెండ్ చేసే క్షణంలో,కెసిఆర్ ఖచ్చితంగా మనోవేదనకు గురై ఉంటారు.కవిత విషయంలో జరిగిన వ్యవహారంలో ఇప్పటికి అయన మానసికంగా బాధపడుతూనే ఉంటారు.ఇన్ని నిగూఢమైన అంశాలు ఉన్నప్పటికి అవన్నీ పట్టించుకోకుండా,దొరికిందే ఛాన్స్ అన్నట్టుగా,అమె పై విరుచుకు పడడం వెనుక కవిత చెప్పే దయ్యాల పాత్ర ఉన్నట్లుగా అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## మీ బిక్ష నాకు అక్కర్లేదు :

బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్,కవిత విషయంలో తీసుకున్న నిర్ణయానికి,ఆమె కూడా దీటైన సమాధానమే ఇచ్చింది.పార్టీ సభ్యత్వంతో పాటు,తరపున వచ్చిన ఎమ్మెల్సీ పదవిని సైతం,తునప్రాయంగా వదిలేసి,తానేమి తక్కువ కాదనే,ధీటైన సమాధానం బిఆర్ఎస్ పార్టీ ముఖం మీద కొట్టినట్లుగా ఇచ్చేసింది.ఈ చర్య బిఆర్ఎస్ భజన బ్యాచ్ కి చెంపపెట్టు లా మారిందనే చెప్పొచ్చు.. కవితను విపరీతంగా విమర్శించి కేటీఆర్ హరీష్ రావుల మెప్పును పొందాలనే తాపత్రయంతో,శృతి మించి విమర్శలు చేసిన మహిళా నేతలకు కవిత ఇచ్చిన సమాధానంతో దిమ్మతిరిగినట్లయింది.

# ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదు

(మొదటి పేజీ తరువాయి)

వచ్చే ఆనందం వెలకట్టలేనిది. పేదల కష్టాలు మాకు తెలుసు కాబట్టే .. పేదరికాన్ని రూపుమాపాలని నిర్ణయించుకున్నాం. రాష్ట్ర ప్రజలకు పదేళ్లపాటు-.. కొత్త రేషన్ కార్డులు అంటే ఏంటో తెలియదు. మా ప్రభుత్వం రాగానే లక్షలాది రేషన్ కార్డులు, ఇళ్లు ఇచ్చాం. మేము ఏ బియ్యం తింటున్నామో.. పేదలకూ అవే సన్నబియ్యం ఇస్తున్నాంఅని రేవంత్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ విషనాగు. ఈ పాములో కాలకూట విషం ఉంది. అయితే, ప్రజలు దాని కోరలు ఎప్పుడో పీకేశారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డితో కుమ్మక్కయ్యారంటూ కవిత చేసిన వ్యాఖ్యలపైనా ఆయన స్పందించారు. లక్ష కోట్లు- దోచుకున్న వ్యక్తి ఇంట్లో కలహాలు మొదలయ్యాయి. పంపకాల్లో తేడాలు వచ్చి ఒకరినొకరు కొట్టుకుంటున్నారు. అక్క, అన్న, చెల్లి, బావ ఒకరినొకరు కత్తులతో పొడుచుకుంటున్నా రు. దోపిడీ సొమ్ము వాళ్లింట్లో చిచ్చు పెట్టింది. సంపాదించుకున్న టీవీలు, పేపర్ల కోసం కొట్టుకుంటున్నారు. వాళ్లు వాళ్లు కొట్టు-కుంటూ మాపై నిందలు వేస్తున్నా రు. మీ పంచాయితీల్లోకి మమ్మల్ని లాగొద్దు. చచ్చిన పామును మళ్లీ చంపాల్సిన అవసరం మాకేముంది. బీఆర్ఎస్ ను ప్రజలే బొందపెట్టారని సీఎం రేవంత్ మండిపడ్డారు. దామరచర్ల బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, సొంతిల్లు అనేది ప్రతి పేదవాడి జీవితస్వప్నం అని.. గత పదేళ్లు పేదలకు ప్రభుత్వ ఇళ్లు దక్కలేదని అన్నారు. ఏటా 2 లక్షల ఇళ్లు కట్టినా పదేళ్లలో 20 లక్షల మందికి వచ్చేవని.. కానీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అంటూ గత ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టిందని విమర్శించారు. ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కళ్లలో ఆనందం కనబడుతోంది. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ తెచ్చిన ధరణికి పాతరేసి భూభారతి తీసుకొచ్చి రైతుల సమస్యలు పరిష్కరించామని వెల్లడించారు. మునుపెన్నడూ లేని విధంగా రేషన్ షాపుల్లో సన్నబియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. మన పిల్లలు బర్రెలు, గొర్రెలు కాచుకోవాలని కేసీఆర్ పార్టీ వాళ్లు అంటారని.. వాళ్ల పిల్లలు మాత్రం చదువుకుని రాజ్యం ఏలి దోచుకు ఒటారట అంటూ తీవ్రంగా విమర్శించారు. టీవీలు, పేపర్లు సంపాదించుకు న్నారు.. వాటి కోసం కొట్టు-కుంటున్నారని ఆరోపించారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పు డు అండగా నిలబడాలని కమ్యూనిస్టులు కాంగ్రెస్‌తో కలిశారు. ఇది ఎన్నికల స్టంట్ కాదు. ప్రజలు ఆలోచన చేయాలి. రోటీ, కప్డా, మకాన్ అనే నినాదాన్ని నాడు ఇందిరమ్మ కొనసాగిస్తే, అదే నినాదాన్ని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోంది. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి గల్లీ గల్లీ.. ఊరు ఊరు తిరిగి ప్రతి పేద వాడికి 25 లక్షల ఇండ్లు కట్టించి ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు ఉన్న ఊర్లోనే ఓట్లు- అడుగుతామని 2023 ఎన్నికల్లో కేసీఆర్‌కు సవాలు విసిరా. పేదలు ఇందిరమ్మ ఇళ్లలోకి గృహ ప్రవేశం చేసినప్పుడు కలిగిన ఆనందం నేను జూబ్లీహిల్స్‌లో గృహప్రవేశం చేసిన రోజు కూడా రాలేదన్నారు. 4500 ఇండ్లు కేవలం అశ్వరావు పేటకు ఇచ్చా. కొందరికి పేదరికం అంటే ఎక్స్ కర్షన్.. మేము పేద వర్గంలో పుట్టి పెరిగి, వారితో అన్ని సమానంగా పంచుకున్నాం. పేదలుగా బతకడం మా జీవన విధానం. పేదరికం తెలిసి, కుటుంబ సభ్యులుగా భావించే పార్టీ కాంగ్రెస్ పార్టీ. ఇందిరమ్మను పేద ప్రజల గుండెల్లో అమ్మలా గుడి కట్టుకున్నారు. పేదలు కళ్లు కాయలు కాసేలా వేచి చూసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి సంక్షేమం అందలేదు. ఉమ్మడి ఖమ్మం జిల్లా సమయస్ఫూర్తి కలిగిన జిల్లా. అందుకే ఈ జిల్లా నుంచి ముగ్గురు మంత్రులను చేశాం. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలి. పదేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఉండి ఉంటే పేద వర్గాల కష్టాలు తీరిపోయేవని సీఎం అన్నారు. కర్యక్రమంలో మంత్రి పొంగులేటి, ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునే కుట్రలు

హైదరాబాద్,సెప్టెంబర్ 03: బిఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునేందుకు గుంట నక్కల్లా చుట్టూ చేరిన హరీష్ రావు, సంతోష్ రావులతో జాగ్రత్త అంటూ కెసిఆర్ తనయ కవిత హెచ్చరించారు. అధికారంలో ఉండగా అడ్డగోలుగా సంపాదించుకున్న వీరు ఇప్పుడు మీకు కూడా ఎసరు పెట్టే పనిలో ఉన్నారు.. తస్మాత్ జాగ్రత్త అని అన్నారు. అన్నా రామన్నా నీవు కూడా వరితో జాగ్రత్త అంటూ హెచ్చరికలు చేశారు. నన్ను పార్టీ నుంచి బయటకు పంపడానికి కారణమైన వీరు మన కుటుంబం విచ్ఛిన్నం కావాలని పన్నాగం (మొదటి పేజీ తరువాయి)పన్నా రని అన్నారు. బిఆర్ఎస్‌లోని కొందరు తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేశారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ ఎంపీ సంతోష్‌ను ఉద్దేశించి ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. భారత రాష్ట్ర సమితి నుంచి సస్పెండ్ చేసిన నేపథ్యంలో కవిత మీడియా సమావేశం నిర్వహించారు. హైదరా బాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో మాట్లాడుతూ.. భారత రాష్ట్ర సమితి ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఈ సందర్భంగా కవిత ప్రకటించారు. పార్టీలో ఉంటూ కేవలం డబ్బు సంపాదించుకోవాలనే ఆలోచన ఉన్నవాళ్లు, వ్యక్తిగత లబ్ధి పొందాలనుకునే వాళ్లు మేం ముగ్గురం కలిసి ఉండకూడదని ఇలా కుట్రలు చేశారని కవిత ఆరోపించారు. ఈ సందర్భంగా ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. మా కుటుంబం బాగుండొద్దు.. మేం విచ్ఛిన్నమైతేనే వాళ్లకు అధికారం వస్తుంది. నేను, నాన్న, అన్న కలిసి ఉండటం చాలా మందికి ఇష్టం లేదు. దీనిలో



భాగంగా మొదటిగా నన్ను బయటకు పంపించారు. అదిక్కడితో ఆగదు. నాన్నా.. మీ చుట్టూ ఏం జరుగుతుందో ఓసారి చూసుకోండి. రేపటి నాడు ఇదే ప్రమాదం రామన్న (కేటీ-ఆర్)కు, మీకూ పొంచి ఉంది. భారత రాష్ట్ర సమితిని హస్తగతం చేసుకునే కుట్రలోనే నన్ను బయటకు పంపించారని కవిత వ్యాఖ్యానించారు. అక్రమ కేసులు పెట్టి తిహార్ జైలులో ఐదున్నర నెలలు ఉండి వచ్చాక గతేడాది నవంబర్ 23 నుంచి ప్రజాక్షేత్రంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టానని కవిత తెలిపారు. గురుకులాలు, బీసీ రిజర్వేషన్లు, మహిళలకు రూ.2500 ఆర్థిక సాయం అందించాలని పోస్ట్ కార్డు ఉద్యమం చేశామన్నారు. తెలంగాణ తల్లి స్వరూపాన్ని మార్చినపుడు గళమెత్తినట్లు- చెప్పారు. బనకచర్ల, భద్రాచలం సమీపంలోని ముంపు గ్రామాల అంశాలపై రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి నట్లు- కవిత తెలిపారు. సీఎం సొంత జిల్లాలో భూనిర్వాసితులకు అండగా ఉన్నామని చెప్పారు. 47 నియోజకవర్గాల్లో పార్టీ కార్యకర్తలను కలుపుకొని.. గులాబీ కండువాలతో అనేక ప్రజాసమస్యలపై మాట్లాడామన్నారు. ఇవన్నీ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు ఎలా అవుతాయని ఆమె ప్రశ్నించారు. ఈ అంశంపై భారత రాష్ట్ర సమితి పెద్దలు పునరాలోచన చేయాలన్నారు. తనపై ఎలా కుట్రలు సాగించారో సోదాహరణంగా వివరించారు. నేను రామన్నను గడ్డం పట్టుకొని, బుజ్జగించి అడుగుతున్నా. ఒక చెల్లిని, మహిళా ఎమ్మెల్సీని.. నాపై కుట్రలు జరుగుతున్నాయని గతంలో తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ పెట్టి చెప్పా. మీరు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఏం జరిగిందో నాకు ఫోన్ చేయరా అన్నా? నేను కూర్చొని ప్రెస్‌మీట్ పెడితేనే న్యాయం జరగలేదంటే.. మామూలు మహిళా కార్యకర్తకు పార్టీలో అన్యాయం జరిగితే స్పందిస్తారా.. నాకైతే అనుమానమే. హరీశ్‌రావు, సంతోష్ గురించి ఆలోచించాలని కేసీఆర్‌కు బిడ్డగా చెబుతున్నా. తెలంగాణ ఉద్యమంలో మొదటినుంచీ హరీశ్‌రావు లేరు. పార్టీ పెట్టిన 10 నెలల తర్వాత వచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు ఎప్పుడో లొంగిపోయారు. ఆయన్ను గమనించుకో రామన్న అంటూ హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు ఒకే విమానంలో ప్రయాణించారా? లేదా? చెప్పాలి. సంతోష్, హరీశ్‌రావు గ్యాంగ్‌లు భారత రాష్ట్ర సమితికి పట్టిన జలగలని కవిత తీవ్రస్థాయిలో విమర్శించారు. కాళేశ్వరంలో అవినీతికి హరీష్ రావే కారణమన్నారు. తుమ్మడిహట్టి నుంచి మార్చిందే హరీష్ రావని అన్నారు. హరీష్ రావు మీద ఆరోపణలు వచ్చిన పాల సరఫరా, ఫామ్ హౌజ్ గురించి మరుసటి రోజే మాయం అయ్యాయని అన్నారు.

## 6న హైదరాబాద్ గణేశ్ నిమజ్జనం

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా ఐటీసీ కాకతీయకు చేరుకుంటారు. భోజన విరామం అనంతరం మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు బీజేపీ ముఖ్య నేతలతో భేటీ-కానున్నారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికల సమాయత్తంపై ఆరా తీయనున్నట్లు- పార్టీ వర్గాలు తెలిపాయి. మధ్యాహ్నం 3 నుంచి 3:30 వరకు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి 46 ఏళ్ల ప్రయాణంపై ఐటీసీ కాకతీయలో ఏర్పాటు చేసే ఫోటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర హోంమంత్రి ప్రారంభించి.. కమిటీ- సభ్యుల తో గ్రూప్ ఫోటో దిగనున్నారు. 3:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎస్ఎస్‌బీ 28వ బెటా లియన్ హెడ్‌క్వార్టర్స్‌కి వర్చువల్‌గా శంకు స్థాపన చేస్తారు. ఐటీసీ కాకతీయ నుంచి సాయంత్రం 4 గంటలకు మెజాంజాహీ మార్కెట్ వినాయక చౌక్‌కు చేరుకుని గణనాథులకు స్వాగ తం పలకడంతో పాటు- గణేష్ శోభాయాత్రను ఉద్దేశించి ప్రసంగిస్తారని భాజపా వర్గాలు తెలిపాయి.

## కాళేశ్వరం అవినీతిపై
## కావాలనే కాలయాపన

కరీంనగర్,సెప్టెంబర్3: కాళేశ్వరం అవినీతిపై ఎన్డీఎస్ఏ, విజిలెన్స్ రిపోర్టులు వచ్చాక కూడా కాలయాపన చేశారని, ఇప్పుడు సీబీఐకి అప్పగిస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శించారు. మరి ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి ఎందుకు ఇవ్వట్లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. కవిత భారత రాష్ట్ర సమితికి రాజీనామాచేస్తే ఏంటని ప్రశ్నించారు. కాళేశ్వరం నుంచి దృష్టి మరల్చేందుకే కవిత అంశం ముందుకు వచ్చిందన్నారు. కాళేశ్వరం, గొర్రెలు, బర్రెల కుంభకోణంపై చర్చ జరగాలని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై సీబీఐ వేయాలని తొలుత డిమాండ్ చేసింది తామేనని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. అయితే తమ డిమాండ్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండేళ్ల కాలయాపన చేశారని మండిపడ్డారు. బుధవారం కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా సీబీఐ విచారణ ఎలా చేస్తుందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. కమిషన్ రిపోర్ట్ బీఆర్ఎస్ చేతిలో పెట్టి.. సీబీఐ తో విచారణా అని ఆయన వ్యంగ్యంగా ప్రశ్నించారు. ఘోష్ కమిషన్ రిపోర్ట్ బీఆర్ఎస్‌కు ఇచ్చి.. దొంగ చేతికి సీఎం రేవంత్ రెడ్డి తాళాలు ఇచ్చారంటూ ఎద్దేవా చేశారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బిడ్డ కవిత చెప్పిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ గుర్తు చేశారు. కవితను సస్పెండ్ చేస్తే ఎం చేయకపోతే ఎంఅంటూ అభిప్రాయ పడ్డారు.

## విదేశాల నుంచి ఆగిన యూరియా
# దిగుమతులు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 03: యుద్దాల కారణంగా కేంద్రం ఇతర దేశాల నుంచి యూరియా దిగుమతి చేసుకోలేదని, అందు వల్లనే కొరత ఏర్పడిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డారు. దేశంలో యూరియా సరైన సమయంలో ఉత్పత్తి చేయలేదన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న కొరత తెలంగాణను కూడా పీడిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రానికి 9.8 లక్షల టన్నుల్లో 5.3 లక్షల టన్నులే సరఫరా చేశారు. ప్రతి నెలలో పంపిణీ చేయాల్సిన యూరియా లో కోత పెట్టారు. సెప్టెంబర్‌లో రావాల్సిన 1.6 లక్షల టన్నులు సరఫరా చేయలేదు. ఇతర దేశాల నుంచి వస్తోన్న యూరియానే సరఫరా చేస్తున్నారు. రామగుండం పరిశ్రమ నుంచి కూడా ఒక్క బస్తా ఇవ్వలేదు. కొరత కారణంగా రాష్ట్ర రైతులు ఆందోళనలో ఉన్నారు. అన్ని పంటలకు సెప్టెంబర్‌లో యూరియా చివరి కోటా వేయాల్సి ఉంటుందన్నారు. ఇటీవల భారీ వర్షాల వల్ల ఆరేడు జిల్లాల్లో అన్ని శాఖల్లో తీవ్ర నష్టం సంభవించింది. రాష్ట్రంలో పంటలు, రోడ్లు, మౌలిక సౌకర్యాలు



దెబ్బతిన్నాయి. చేనేత రంగంపై పన్నులు ఉండకూడదని కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాం. వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ రద్దు చేయాలని కేంద్రాన్ని కోరుతున్నాం. ఆయిల్‌పామ్ దిగుమతిపై సుంకాలు 40 శాతానికి పెంచాలని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. భారత రాష్ట్ర సమితి నుంచి కవిత సస్పెన్షన్ వ్యవహారంతో తమకు సంబంధం లేని వ్యవహారం అని తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆయిల్ పామ్ గెలలకు టన్నుకు రూ. 25000 కనీస మద్ధతు ధర కల్పించేలా ఆయిల్ పామ్ దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని మంత్రి విజ్ఞప్తి.చేశారు. తెలంగాణలోని నారాయణపేట, ములుగు, కొమురంభీం ఆసిఫాబాద్, సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడం జిల్లాలను ప్రధాన్ మంత్రీ ధన్-ధాన్య కృషి యోజన పథకంలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు.

## నేను ప్రజల
# వెనకే ఉన్నా...
## నేనెవరి వెనకా లేనన్న సిఎం రేవంత్

మహబూబ్ నగర్, సెప్టెంబర్ 03: భారత రాష్ట్ర సమితి నేతలను ప్రజలు తిరస్కరించారని, అలాంటి వారి వెనుక తాను ఎందుకుంటానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వారి రాజకీయ లబ్ది కోసం తనను వాడుకుంటానని అంటే ఎలా అని అన్నారు. బుధవారం



మీడియా సమావేశం ఏర్పాటు- చేసిన ఎమ్మెల్సీ కవిత.. హరీశ్‌రావు వెనుకాల రేవంత్‌రెడ్డి ఉన్నారని ఆరోపించారు. ఆమె వ్యాఖ్యలపై సీఎం తాజాగా స్పందించారు. నేను కవిత వెనుకున్నానని కొందరు అంటు-న్నారు. హరీశ్‌రావు, సంతోష్ వెనుక ఉన్నానని మరికొందరు అంటున్నారు. నేను ఎవరి వెనుకా లేను. ఇప్పటికే ప్రజలు వాళ్లను తిరస్కరించారు. అలాంటి వారితో కలిసే సమయం నాకు లేదు. ప్రజల వెంట మాత్రమే ఉంటాను. మీ కుల, కుటుంబ పంచాయితీల మధ్య మమ్మల్ని తీసుకురావొద్దని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.ఒకప్పుడు జనతా పార్టీ చాలా ఫేమస్.. కాల గర్భంలో కలిసిపోయిందని గుర్తు చేశారు. ఏ పార్టీ, ఎవరు శాశ్వతం కాదుని హితవు పలికారు.

# బాచుపల్లిలో ప్లాట్ల ఈ -వేలానికి సంబంధించి ప్రీ-బిడ్ మీటింగ్





**హైదరాబాద్,సెప్టెంబర్3,(వార్త):** నగరంలో మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండిఎ) ఆధ్వర్యంలో 18.9.2025 బాచుపల్లిలోని 70 ప్లాట్ల ఈ-వేలానికి ముందు ప్రీ-బిడ్ మీటింగ్ అంటే 03.09.2025న మధ్యాహ్నం 12:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు బాచుపల్లి లేఅవుట్ ప్రాంగణంలో నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఎస్టేట్ మేనేజ్‌మెంట్ యూనిట్ డిప్యూటీ తహసీల్దార్ శ్రీ శ్రీకాంత్ రెడ్డి వేలంపాట ప్రక్రియను సవివరంగా వివరించారు. ఎంఎస్టిసి ప్రతినిధులు ఈ-వేలంపాట విధానం గురించి ప్రెజెంటేషన్ ఇచ్చారు. అలాగే, కెపిఎంజి ప్రతినిధులు ఈ ప్రాంతంలోని వ్యూహాత్మక ప్రాధాన్యతలు మరియు భవిష్యత్ అభివృద్ధి అవకాశాలపై ప్రత్యేకంగా ప్రజెంటేషన్ ఇచ్చారు. సమావేశంలో పాల్గొన్న వారి నుండి వచ్చిన సందేహాలకు హెచ్ఎండిఎ మరియు ఎంఎస్టిసి అధికారులు సమగ్ర సమాధానాలు ఇచ్చారు. ఈ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు హెచ్ఎండిఎ అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ సమావేశంలో హెచ్ఎండిఎ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీ సత్య ప్రసాద్, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ శ్రీ కె. శ్రీకాంత్ రెడ్డి, ప్లానింగ్ మరియు ఇంజినీరింగ్ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ ప్రీ-బిడ్ మీటింగ్ విజయవంతంగా ముగిసింది మరియు ప్రజల నుండి విశేష స్పందన లభించింది .

# మీసేవ సెంటర్ల ఆకస్మిక తనిఖీలు

**- నిర్ణీత రుసుము కంటే ఎక్కువ వసూలు చేస్తే చర్యలు తప్పవు**

**- అతి త్వరలో నూతన ఆధార్ సేవ కేంద్రాలు ఏర్పాటు**

**- ఈ -డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్.**

**- ములుగు జిల్లాలో వరుస తనిఖీలు.**

**- మీసేవ ఆపరేటర్లు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందించాలి**



**వెంకటాపురం,సెప్టెంబర్ 3,(డిడి9 వార్త):** వాజేడు మరియు వెంకటాపురం (నూ) లోని జగన్నాధపురం, పేరూరు, వాజేడు, ఆలుబాకా, పాత్ర పురం, మోర్రివానిగూడెం మీసేవ కేంద్రాలను ఈ - డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ ఆకస్మిక తనిఖీ చేశారు. మీసేవ కేంద్రాలను ప్రజలకు ఇప్పుడు అందుబాటులో ఉండి గైడ్లైన్స్ ప్రకారం మీ సేవ కేంద్రాన్ని నడపవలనని సూచించారు. ఆపరేటర్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అన్ని రకాల మీసేవ, భూభారతి మరియు మిగతా ఆన్లైన్ సర్వీస్ లను ప్రజలకు అందించాలని సూచించారు. మీసేవ సెంటర్లో తప్పకుండా సిటిజెన్ చాప్టర్, భూభారతి కి సంబంధించిన ఫ్లెక్సీలు, మీసేవ లోగో, మరియు తాహాసిల్దార్, ఈడీఎం, పరిష్కారం కాల్ సెంటర్ల యొక్క ఫోన్ నెంబర్లు తప్పనిసరిగా ఉండవలెనని ఆదేశించారు. వాజేడు మరియు వెంకటాపురం మండల ప్రజలు ఆధార్ సేవల గురించి ఇబ్బందులు పడుతున్న విషయం గుర్తించి అదనపు కొత్త ఆధార్ సెంటర్ ని మండల కేంద్రంలలో అతి త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. కళ్యాణ లక్ష్మి భర్త మరియు డెత్ సర్టిఫికెట్లు ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని మరియు మీసేవ ఆపరేటర్లు ప్రజల పట్ల సున్నితంగా ఉంటూ వారికి మీసేవ సర్వీసులను మరియు ఇతర అన్ని రకాల ఆన్లైన్ సేవలను అందించాలని ఆదేశించారు. నిర్ణీత రుసుము కంటే ఎక్కువ రుసుము దరఖాస్తుదారుడు నుంచి తీసుకున్నట్లయితే తప్పనిసరిగా అట్టి మీసేవ సెంటర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీసేవ జిల్లా మేనేజర్ పోలోజు విజయ్ మరియు మీసేవ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# గిరిజన మహిళా మంత్రి అంటే అంత చులకనా

**ఏ- ములుగు జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ -కర్రీ నాగేంద్ర బాబు**



**ములుగు మంగపేట సెప్టెంబర్ 03 (డిడి9 వార్త)**
ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన తర్వాత అన్ని కులాలకు న్యాయం చేసి ఆదివాసీ మహిళా కి రాష్ట్ర మంత్రివర్గంలోని గిరిజన మహిళా మంత్రి గా సీతక్క కి అవకాశం రావడం పట్ల బీజేపీ నాయకుడు కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలు రాష్ట్ర క్యాబినెట్ లో మావోయిస్టు లకు అవకాశం కల్పించారు అనే వాక్యాల పట్ల తీవ్రంగా ఖండిస్తున్నామని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు ఆగ్రహం వ్యక్తం చేసారు. నిత్యం ప్రజా సేవలో వుంటూ అనునిత్యం ప్రతిక్షణం ప్రజాహితం అయ్యి నిత్యం ప్రజా సంక్షేమమే ధ్యేయం గా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటు ఒక ఆదివాసీ గిరిజన సమాజం నుండి వచ్చిన మహిళను బీజేపీ నేతలు వ్యక్తిగతంగా దూషించడం చూస్తే వారికి గిరిజనుల పట్ల, మహిళల పట్ల బీజేపీకున్న చులకన భావాన్ని స్పష్టం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు. బండి సంజయ్ తన వ్యాఖ్యలతో రాష్ట్ర కేబినెట్‌ను అవమానించడమే కాకుండా, ప్రజాస్వామ్య వ్యవస్థలో పౌరులకు ఉన్న హక్కులను కూడా ప్రశ్నిస్తున్నారని అన్నారు. ఒక ఆదివాసీ గిరిజన మహిళా మంత్రిగా ప్రజలకు సేవ చేస్తున్న సీతక్కని ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు కానీ, ఆమె సేవను తక్కువ చేసి మాట్లాడడం, ఆమెను అవమానించడం అత్యంత హేయమైన చర్య అని ఈ తరహా రాజకీయాలు ప్రజాస్వామ్యానికి తీవ్ర నష్టం కలిగిస్తాయని అన్నారు. గతంలో ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగం కాని వ్యక్తులు సైతం, ఇప్పుడు ప్రజాజీవితంలోకి వచ్చి ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనను గౌరవించాలని అంతేగాని వారి గతాన్ని తవ్వి, వారిని అవమానపర్చడం, రాజకీయం చేయడం ఒక బాధ్యత గల రాజకీయ నాయకుడి లక్షణం కాదని ఆగ్రహం వ్యక్తం చేసారు. బండి సంజయ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని, తక్షణమే సీతక్క కి క్షమాపణ చెప్పి భవిష్యత్తులో ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయకుండా ఉండాలని డిమాండ్ చేసారు...

# పేదల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం : బండి రమేష్





**హైదరాబాద్, సెప్టెంబర్3,(డిడి9 వార్త):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని టీపీసీసీ ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ బండి రమేష్ పేర్కొన్నారు. మంగళవారం రోజున నియోజకవర్గ పరిధిలోని బాలనగర్, కూకట్పల్లి మండలాల్లో 163 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ చెక్కుల మొత్తం విలువ రూ. కోటి 63 లక్షల 18 వేల 908లుగా ఉంది. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, "ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి చేరుతుంది. కుల, మత, ప్రాంత భేదం లేకుండా పేదల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనం ఘాటు వద్ద

**- ఐ టి సి సేవలు ప్రశంసనీయం -**

**- రోటి క్లబ్ ఇన్ భద్ర ప్రెసిడెంట్ కొనిశెట్టి రాంబాబు**




**భద్రాచలం,సెప్టెంబర్3,(డిడి9 వార్త):**
రోటరీ క్లబ్ ఇన్ భద్ర,ఐటీసీ ఆధ్వర్యంలో భద్రాచలం గోదావరి నిమజ్జన ఘాటును భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రెవిన్యూ అధికారులు పంచాయతీ పోలీస్ శాఖ మరియు వైద్య అధికారులు వాటర్ బోర్డు తగు చర్యలు చేపట్టారు. దీంతో పాటు ఇన్ భద్ర రోటరీ క్లబ్ సీనియర్ సభ్యులు, ప్రముఖ ఐటీసీ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ ఆర్థిక సహకారంతో గణేష్ నిమజ్జనంలో సేవలాందిస్తున్న సిబ్బంది, అధికారులకి ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 వరకు టీ,కాఫీలు, బిస్కెట్లు, వాటర్ బాటిల్స్ ఉచితంగా పంపిణీ చేసే స్టాల్ ని రోటరీ ఇన్ భద్ర ప్రెసిడెంట్ కొనిశెట్టి రాంబాబు బుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ రోటరీ ఇన్ భద్ర, ఐటీసీ సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని వినాయకుని నిమజ్జనంకే కాకుండా శ్రీరామ నవమి, ముక్కోటికి ఇన్ భద్రా తరఫున మాకు తోచిన సహాయం చేస్తూనే ఉన్నామని తెలిపారు. ఈ ప్రాంతం అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఇక్కడ ఒక నాలుగు క్రేన్లు ఇన్ భద్రా తరుపున అందించమని అదేవిధంగా ఉచితంగా బిస్కెట్లు,పాలు,వాటర్ బాటిల్, టీ,కాఫీ ప్రముఖ ఐటిసి కాంట్రాక్టర్ పాకాల దుర్గా ప్రసాద్ ఏర్పాటు చేసారని అన్నారు ఈ సందర్భంగా పాకాల దుర్గాప్రసాద్ కి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వెల్లడించారు. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం పవిత్ర గోదావరి నదిలో గణనాథులను నిమజ్జనం చేసేందుకు రాష్ట్ర నలుమూలల నుండి వచ్చే భక్తులకు సేవలు అందించే బాధ్యత ఈ ప్రాంత ప్రజలపై ఉంటుందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ ఇన్ భద్ర సెక్రటరీ చాంద్ భాష, ఐటీసీ మేనేజర్ చెంగల్ రావు, చంద్రశేఖర్, ఏగి మురళీకృష్ణ విశ్వనాథం,భద్రాచలం రోటరీ క్లబ్ ఉపాధ్యక్షులు షేక్ అజీమ్, మాధవరెడ్డి,సోమశేఖర్, మహేష్ రెడ్డి, ప్రసాద్,సుధాకర్ రెడ్డి, కే వెంకటేశ్వరరావు,మూర్తి, భద్రాచలం తహసీల్దార్, పంచాయతీ ఈవో తదితరులు పాల్గొన్నారు

# భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం పెరుగుతున్నది



**భద్రాచలం, 3 సెప్టెంబర్ 2025 (డిడి9 వార్త):** భద్రాచలం ప్రాంతంలోని గోదావరి నది ప్రస్తుతం పెరుగుతున్న నీటిమట్టంతో ప్రజల గమనానికి వచ్చింది. ఉదయం నుండి నదీ స్థాయి కొద్దికొద్దిగా పెరుగుతున్నది, అందువల్ల అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఉదయం 10.00 గంటలకు నీటి మట్టం 39.5 అడుగులుగా నమోదు కాగా, ఒక్క గంటలోనే 39.6 అడుగులుగా పెరిగింది. మధ్యాహ్నం 12.00 గంటలకు ఇది 39.9 అడుగులుకు చేరింది. మధ్యాహ్నం 1.00 గంటకు 40 అడుగులు, 2.00 గంటలకు 40.3 అడుగులు వద్దకు పెరిగినట్టు అధికారులు తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయడానికి స్థానిక రెస్క్యూ మరియు పాలక సంస్థలు పర్యవేక్షణ పెంచుతున్నాయి. పాతపు తుపాన్ల కారణంగా గోదావరి ప్రాంతంలో మళ్లీ జాగ్రత్తలు అవసరమని అధికారులు తెలిపారు. ప్రజలు తాము నివసించే ప్రాంతాల వద్ద నీటి మట్టం పై లక్ష్యంగా దృష్టి పెట్టి, అవసరమైతే భద్రత చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. తుది హెచ్చరిక: గోదావరి నీటి మట్టం కొనసాగుతున్న పెరుగుదల క్రమంలో, ప్రజలు గోదావరి తీర ప్రాంతాల్లో మరియు తక్కువ ఎత్తు ఉన్న ప్రాంతాల్లో జాగ్రత్తగా ఉండవలసిందని అధికారులు ఆహ్వానించారు.

# కూకట్పల్లి పరిధిలో వినాయక మండపాల సందర్శించిన బండి రమేష్



**కూకట్పల్లి ,సెప్టెంబర్3,(డిడి9 వార్త):** టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జ్, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ బండి రమేష్ గారు బుధవారం నియోజకవర్గ పరిధిలోని వివిధ వినాయక మండపాలను సందర్శించారు. కెపిహెచ్బి, కాలనీ, అల్లాపూర్, బాలానగర్, కూకట్పల్లి తదితర ప్రాంతాల్లో గణేష్ మండప నిర్వాహకుల ఆహ్వానం మేరకు ఆయన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్వామివారికి అభిషేకాలు, అర్చనలు జరిపి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ప్రారంభమైన అన్నదాన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. భక్తులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. పార్వతీ తనయుడు గణపయ్య ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# అన్నదానానికి 2 లక్షల భక్తుల విరాళం



**భద్రాచలం, సెప్టెంబరు 3 (డిడి9 వార్త)** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో అన్నదానానికి భక్తులు రూ. 2లక్షలు బుధవారం ఆలయ అధికారులకు వితరణ అందజేశారు. ఏపీలోని రాజమండ్రికి చెందిన వి. భాస్కర్రామ్ ఈ వితరణను ఆలయ అధికారులకు అందజేశారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

# క(ఖ)ర్మ యోగి "మేడం



జీ ఆ రహే హై! ఉటోఉటో".. మెట్లపై అడ్డంగా కూర్చుని గ్రిల్స్‌కి వెల్డింగ్ పనిని తదేకంగా చేస్తున్న వాడిని హెచ్చరిస్తూ అన్నాడు, అతని పక్కతను.సన్నని తెల్లని దుమ్ము, ధూళితో నిండి ఉన్న ఆ తెల్లని పాలరాతి మెట్లపై, ఒంటిపై స్పృహ లేనట్లు, ఒంటికి-దుస్తులకు అంటిన తెల్లని సున్నంలాంటి పొడితో, ఏ రంగో గుర్తించడానికి వీలులేని విధంగా ఉన్న షార్ట్, చొక్కా, మెడలో పాముల్లా వేసుకున్న పనిముట్లతో, పరికరాలతో.. అతన్ని చూస్తే నిలువెల్లా భస్మం పూసుకున్న పరమ శివుడిలా కనిపించాడు నాకు. నా రాకతో తపోభంగం కలిగిన రుషిలా.. చేస్తున్న పని ఆపి, అతడు పక్కకు జరిగాడు.. నాకు దారిస్తూ. ఒక్కక్షణం వారికలా భంగం కలిగించినందుకు నన్ను నేనే తిట్టుకున్నాను. అతనొక్కడే నన్ను అంతగా ఆకర్షించడానికి ముఖ్య కారణం.. అతనిలో మాట పట్టింపుతో దూరమైన, నా ఒక్కగానొక్క ప్రియమైన తమ్ముని పోలికలు ఉండటమే!నేను ఒక ప్రభుత్వరంగ సంస్థ హెడ్ ఆఫీస్‌లో పనిచేస్తున్నాను. మూడు ఫ్లోర్లలో ఉన్న మా ఆఫీస్‌ను ఆధునీకరణ (మాడ్రనైజ్) చేయడం కోసం.. దశలవారీగా పనులు చేస్తున్నారు. పై రెండో ఫ్లోర్‌లో ఉన్న డిపార్ట్‌మెంట్ల వారినీ, కింది, మొదటి అంతస్తులలో, క్యాంటిన్, క్లబ్ రూమ్, గెస్ట్ హౌస్‌లతోసహా అన్నిటినీ వాడుకుని సర్దుబాటు చేసారు. ఇప్పుడు రెండో ఫ్లోర్‌లో పని అయిపోవడంతో.. అందరితో కలిసి పైకి వెళ్లిపోయాను. ప్రస్తుతం ఫస్ట్ ఫ్లోర్‌లోని వారిని, పైన కింద సర్దుబాటు చేసాక.. మొదటి అంతస్తు పని జరుగుతున్నది.మెట్టు మెట్టుకు చిన్నచిన్న రాళ్లు, రప్పలు, ఇటుక ముక్కలు, దుమ్ము ఉండటం వల్ల.. నడవడానికి ఇబ్బందిగా ఉంటుంది. ఎవరైనా కింది నుండి కేవలం లిఫ్ట్‌లోనే పైకి వెళతారు. కానీ, నాకు మొదటి నుండి దిగడం-ఎక్కడం మెట్ల మీదుగానే బాగా అలవాటు. అంతేకాకుండా ఉన్నది ఒకే లిఫ్ట్ కావడంతో నలుగురే పడతారు. బయోమెట్రిక్ హాజరు కావడంతో ఆ సమయానికి ఎప్పుడూ అది చాలా బిజీగా ఉంటుంది. ఆ సమయంలో మెట్ల ద్వారా పైకి వెళితే.. స్వామికార్యం, స్వకార్యం లాగా ఆరోగ్యం, సమయానికి అటెండెన్స్ రెండూ త్వరగా ఒకేసారి జరుగుతాయని.. లిఫ్ట్‌కి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వను. అందువల్ల నాకు ఎప్పటికీ ఈ అబ్బాయి ఎక్కడో ఒకచోట తారస పడుతూనే ఉంటాడుఒక్కో అంతస్తును అతి తొందరగా మూడు నెలల్లో పూర్తిచేసి ఇచ్చేట్లుగా అతి పెద్దదైన కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుంది మా మేనేజ్‌మెంట్. దానితో శరవేగంగా రాత్రి, పగలు పనులు జరుగుతూనే ఉన్నాయి. సదరు కాంట్రాక్టర్ దగ్గర పనిచేసే వారంతా బిహార్, ఒరిస్సా లాంటి దూర ప్రాంతాల నుండి వచ్చిన వారే! హైదరాబాద్ భవన నిర్మాణాలలో చాలామంది వీరే కనిపిస్తారు.వాళ్లంతా వాళ్ల మాతృభాష కాకుండా, మాట్లాడే హిందీ కూడా ఒక రకమైన యాసతో ఉంటుంది. మన భాష వారికి అర్థం కాదు. సిమెంటుతో పని చేసేవారు, కార్పెంటర్స్, ఎలక్ట్రిసిటీ పనివాళ్లు, వెల్డింగ్ చేసేవాళ్లు, సానిటరీ వాళ్లు, ఫ్లోరింగ్ వాళ్లు.. ఇలా రకరకాల పనులు చేసే అందరూ అందులో ఉన్నారు.వాళ్లంతా దాదాపు ఇరవై నుండి ముప్పైఐదు వయసు లోపుగా ఉన్నవాళ్లే! వాళ్లు ఎప్పుడు తింటారు? ఎప్పుడు, ఎక్కడ పడుకుంటారు? ఏ వివరాలు తెలియవు. కానీ నిశ్శబ్ద యజ్ఞంలా పనిమాత్రం జరిగిపోయేది. ఆ దుమ్ము ధూళిలోనే ఉన్న చిన్నగదిని ఉపయోగించుకోవడం చూసాను. ఆరోజు.. కింది డిపార్ట్‌మెంట్ నుండి ఫైల్ పట్టుకుని నా ఛాంబర్‌కి వెళుతూ.. పై ఆఫీసు నుండి చాలా ముఖ్యమైన ఫోన్ రావడంతో మెట్లపై ఒక చోట ఆగి సీరియస్‌గా మాట్లాడుతున్నాను. దాదాపు ఒక రెండు, మూడు నిమిషాలు మాట్లాడి ఉంటాను. అయిపోయాక ఎందుకో, ఎవరో వెనక నిలబడ్డట్టుగా అనిపించి చూస్తే.. ఒళ్లంతా దుమ్ము, తలమీద చుట్టబట్టపై ఇటుకల తట్ట, ఎడమ చేయిలో, భుజంపై పనిముట్లు, కుడిచేయితో మరొక చిన్న ఇసుక బస్తా మోస్తున్న అతను.. శంఖు చక్రాలు ధరించిన విష్ణుమూర్తిలా గోచరించాడు. అలా ఉన్నా అతని ముఖంలో ఏదో కళ తొంగి చూసేది. ఎప్పుడు చూసినా వారెవరికీ ఒంటిమీద, బట్టల మీద సోయి ఉండేది కాదు. మార్బుల్ ఫ్లోర్‌లోని తెల్లని దుమ్మంతా ఒళ్లంతా పూసుకుని, చేతుల్లో పనిముట్లతో దమరుకం పట్టిన బుడబుడకల వాళ్లలా కనిపించేవారు. వాళ్లెవరితో మాట్లాడేవారు కాదు. మేము కనిపించగానే పక్కకు తప్పుకొని పోయేవారు తప్ప.. ఒక్కమాట కూడా వారి నోటినుండి వచ్చేది కాదు. ఆఫీసులో ఎప్పుడైనా, ఎవరివైనా రిటైర్మెంట్స్, కాన్ఫరెన్స్, ట్రాన్స్‌ఫర్ లాంటి ఫంక్షన్స్‌లలో అందరికీ భోజనాలు ఆఫర్ చేసినప్పుడు మాత్రం.. అందరూ తిన్న తర్వాత వాళ్లు ప్లేట్స్ పట్టుకొని కిందికి వచ్చి.. మిగిలిన ఆహార పదార్థాలను వేసుకుని తినేవారు.సాధారణంగా వాళ్ల కాంట్రాక్టర్ సమయం వృథా అవకుండా.. అందరికీ ఒకేసారి భోజనాలు రెండు మూడు క్యాన్లలో తెస్తాడని విన్నాను. అందులో ఎన్ని పోషకపదార్థాలు ఉంటాయన్నది జగమెరిగిన సత్యమే!ఓరోజు ఫస్ట్ ఫ్లోర్‌లో పని పూర్తి అయ్యిందని సహోద్యోగులతో కలిసి చూడటానికి వెళ్లినప్పుడు.. అక్కడే అద్దాలకున్న దుమ్మంతా దులుపుతూ బట్టతో, డస్ట్ రిమూవర్‌తో తుడుస్తూ కనిపించాడు."ఆప్ కా నామ్ క్యా హై?" అన్నాను."హరే!" అన్నాడు తుడుస్తూనే.యాదృచ్ఛికంగా తమ్ముని పేరు శ్రీహరి కావడంతో.. ఆనందంగా మాటలు పొడిగించాను. మా సంభాషణ అంతా హిందీలోనే జరిగింది. "అమ్మకి శ్రీహరి అంటే బాగా ఇష్టం. అందుకే ఆపేరే నాకు పెట్టింది" అన్నాడు."చాలా బాగుంది నీ పేరు. అమ్మ ఏం చేస్తుంది?""అమ్మకు కళ్లు లేవు. కాబట్టి ఏమీ చేయదు. చెల్లి తోడుగా ఉంటుంది. నాన్న చనిపోతే.. మా అమ్మ చిన్నప్పటి నుండి కూలి పనిచేసి చాలా కష్టాలుపడి మమ్మల్ని పెంచింది. పని దగ్గర జరిగిన ప్రమాదంలో కళ్లు పోయాయి" అన్నాడు. "కానీ, నీకు ఇక్కడ చాలా కష్టం కదా!""అమ్మ బీమారిన పడ్డది. అక్కడ ఏ పని దొరకదు. అమ్మకు ఆరోగ్యం బాగు చేయించడం కోసం నేను ఇక్కడికి వచ్చాను""రోజూ దాదాపుగా 12 గంటలకు పైగా పనిచేస్తారు కదా.. ఎంత ఇస్తారు?"ఆ మాట అనగానే కంగారుగా అటూఇటూ చూసాడు. పూర్తి అయిపోయిన ఫ్లోర్‌లోని అన్ని అద్దాలూ అతన్నే తుడవమన్నట్లున్నారు, దానితో చుట్టూ ఎవరూ లేరు. "నెలకు ముప్పై నుండి నలభై వరకిస్తారు. ప్రతినెలా ఇక్కడ వచ్చిన జీతం దాదాపుగా అమ్మకే పంపించేస్తూ ఉంటాను. అవి అక్కడ చేసిన అప్పులు తీరడానికి, అమ్మ మందులకు సరిపోతాయి. కొంతకాలం వరకు ఇలా చేస్తే అప్పు తీరిపోయిన తర్వాత మంచిగా చూసుకోవచ్చు" అన్నాడు.చాలా బాధనిపించింది. శ్రమ దోపిడి! ఇలాంటి ఎన్నో వందల, వేల మంది ప్రతినిత్యం మన కళ్లముందే కనిపిస్తున్నా.. ఏమీ చేయలేము. ఏదైనా అంటే, వారికి అక్కడ పని దొరకడం లేదు. అందుకని ఇక్కడ వీళ్లు దోచుకుంటున్నారు. నాకప్పుడు శ్రీశ్రీ రాసిన గీతాలు గుర్తొచ్చాయి.'కారా?నాలో%%', 'పదండి ముందుకు, పదండి తోసుకు పోదాం..', 'ఏటి కేతం బట్టి ఏయి పుట్లు పండించి ఎన్నడూ మెతుకెరుగరన్నా!. కాకి తన్నిపోయరన్న, కాకిపిల్ల తన్ని..' పాటలోని విషాదం కూడా చెవుల్లో ధ్వనించింది. వారు పడుకోవడానికి సరైన వసతులు కూడా లేవు. కేవలం ఒక్కటే బాత్రూమ్ ఇచ్చారు. ఎక్కడ, ఎవరూ మారు మాట్లాడకూడదు. ఎవరు ఏ పని, ఎంతవరకు చేయాలో అంతా ముందే నిర్దేశిస్తారు. అందరూ సరిగ్గా పని చేస్తేనే.. వాళ్ల డబ్బులు వాళ్లకు ముడతాయి. ఆరోజు నా ఛాంబర్‌లో నేను సీరియస్‌గా పని చేస్తుంటే.. నా పక్కన ఉన్న కిటికీని తడుతూ.. "మేం సాబ్!" అని పిలుస్తున్నారు.కిటికీ తెరిచి చూసేసరికి ఈ అబ్బాయి, వాళ్ల ఫ్రెండ్ కనిపిచారు. రెండో అంతస్తు వరకు వారు అటువైపు తడకలపై నిలబడి ఉన్నారని అర్థమయ్యింది."మాఫ్ కర్ నా! బయట కిటికీవైపు పని చేస్తున్నాము. ఒక్క అరగంట దుమ్ము వస్తుంది కాబట్టి ఛాంబర్ వదిలివెళ్లండి.. ప్లీజ్!" అంటున్నారు.నాకు చాలాపని ఉండటంతో.."ఇలాంటి పనులు ఏవైనా ఉంటే ఆదివారం, శనివారం చేసుకోవాలి కానీ, ఇలా మా వర్క్ డిస్టర్బ్ చేస్తే ఎలా?" అని అడిగాను."మేం సాబ్! జరా మాఫ్ కర్ నా! ప్లీజ్" అంటూ బతిమాలుతుంటే, నాకర్థం కాలేదు. వేరే వాళ్లు చెప్పారు.. వారికి ఇవ్వాల్సిన డబ్బులు కాంట్రాక్టర్ ఆపేసాడట. ఈ పని పూర్తయితేనే ఇస్తానని అన్నాడట. దానితో వాళ్లు వారి జీతాన్ని పంపించలేక పోయారట. మరి మాట్లాడకుండా లేచి వెళ్లిపోయాను. ఒకసారి ఆఫీసుకు సెలవులైనా.. అర్జెంటుగా పంపించాల్సిన స్టేట్‌మెంట్లు వేయడానికి వచ్చాను. ఈ అబ్బాయి వాళ్లు వర్క్ చేస్తూ కనిపించారు. నా పని అయిపోయేసరికి చీకటి పడింది. అప్పుడు పైఫ్లోర్ నుండి దిగుతుంటే వీరున్న ఫస్ట్ ఫ్లోర్‌లోని వీరి గది దగ్గర..ఈ అబ్బాయి డ్యాన్స్ చేస్తూ కనిపించాడు. 'అతనిలో అంత కళ ఉందా?' అనిపించింది.చుట్టూ ఉన్నవాళ్లంతా ఎంకరేజ్ చేస్తూ చప్పట్లు కొడుతున్నారు. నిజంగా వాళ్లందరిదీ ఒక లోకంలా అనిపించింది. అందరి ముఖాలలో కల్మషం లేని చిరునవ్వు. వారి బట్టలేవీ అంత చక్కగా లేవు. కానీ అందరు కూడా సంతోషంగా ఉన్నారు. తల్లి, తండ్రి, వారి కుటుంబాన్ని మొత్తం వదిలేసి వచ్చి నెలల తరబడి ఒకచోట ఉండటం అంటే మామూలు విషయం కాదు.మన ప్రయాణం రెండు రోజులైనా ఇంట్లోవారిని వదిలిపెట్టి జరిగితే.. మొదలైన దగ్గరినుంచి అన్ని విశేషాలు ఎప్పటికప్పుడు ఇంటికి చెబుతూనే ఉంటాం. అలాంటిది వారు కుటుంబాన్ని వదిలి.. ఏదో గడ్డి గాదం తింటూ, వారి ఇంటి వాళ్ల కోసం శ్రమ పడటం.. నిజంగా ప్రేమంటే, అక్కడ కాకుండా ఇంకెక్కడ ఉంటుంది? అనిపించింది. తెల్లవారి డ్యాన్స్ గురించి అతని ఫ్రెండ్‌ను అడిగితే.. వాడికొక మరదలుందని, త్వరలో పెళ్లి అని, అందుకే ఆ డ్యాన్స్ అని చెప్పాడు. సంతోషం అనిపించింది. ఆ తర్వాత అప్పుడు, ఇప్పుడు కనిపించే హరి కనిపించక వారం రోజులయ్యాయి. హఠాత్తుగా అతను లేకుండా, కేవలం అతని ఫ్రెండ్ మాత్రమే కనిపించడం మొదలు పెట్టాడు.

# యూరియా ఇవ్వకుండా రైతులను ఏడిపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి నశించాలి.

- తక్షణమే రైతులకు సరిపడా యూరియాని అందుబాటులోకి తేవాలి.
- రైతుల సమస్యలు పట్టించుకొని కాంగ్రెస్ నీ వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓడించాలి.
- బహుజనుల ఆత్మగౌరవం, అభివృద్ధికోసం రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న బీఎస్పీ కి అధికారం ఇవ్వండి.
- బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు కొండా కౌశిక్.




**భద్రాచలం (డిడి9 వార్త)**చర్ల మండల కేంద్రంలోని రైతు సహకార భవన్ చర్ల సొసైటీ నూ బహుజన సమాజ్ పార్టీ చర్ల మండల నాయకత్వం సందర్శించడం జరిగింది. సందర్శించిన క్రమంలో అక్కడ రైతులు (యూరియా)కోసం పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు కొండా కౌశిక్ మాట్లాడుతూ మట్టినే నమ్ముకుని ఉన్న రైతన్నలు ధాన్యం పండించే క్రమంలో లక్షల రూపాయలను వడ్డీలకు సైతం లెక్కచేయకుండా అప్పులు తెచ్చి తిని తినక ఆరుగాలం కష్టించి ఆ పైసలను తను పండించే పంటపై దార పోస్తారని పంట చేతికి రావడం కోసం ఎరువులను పై మందులను పిచికారి చేస్తేనే తప్పా ఆ పంట చేతికి వచ్చే పరిస్థితి లేదని అయన అన్నారు. మరి అలాంటి సమయంలో రైతన్నలకు (యూరియా) ఎరువు బస్తాలు అందుబాటులో లేకపోవడంతో రైతన్నలు నానా అవస్థలు పడుతున్నారని చెప్పులు అరిగేలా సొసైటీలా చుట్టు తిరుగుతున్నారని ఇందుకు కారణం కచ్చితంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వమేనని అయన మండిపడ్డారు. ఇదేనా ప్రజా ప్రభుత్వం అంటే అని ప్రశ్నించారు. రైతే రాజు, రైతు లేకపోతే దేశ అభివృద్ధి లేదు అని చెప్పుకునే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సమాధానం చెప్పాలని అన్నారు. పది ఎకరాలు వరి పంట పండించే రైతుకి ఒక్కటే యూరియా బస్తా ఇస్తానని చెప్పడం సిగ్గుచేటని ఇందుకు ప్రభుత్వం సిగ్గుపడాలని ఆయన అన్నారు. ఎరువు బస్తాల కోసం రైతులను ఈ ప్రభుత్వం కాళ్ల చెప్పులు అరిగేలా తిప్పడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. తక్షణమే రైతులకు సరిపడా (యూరియా)నూ ఇతర ఎరువులను అందుబాటులోకి తెచ్చి రైతన్నలను కాపాడుకోవాలని బహుజన సమాజ్ పార్టీగా డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. ఇది ఇలాగే కొనసాగితే భారత రాజ్యాంగానికి లోబడి బాధిత రైతాంగాన్ని మొత్తం పెద్ద ఎత్తున ఐక్యం చేసి ఉద్యమ బాట పడతామని తద్వారా రైతాంగాన్ని కాపాడుకుంటామని ఆయన తెలిపారు. రైతుల పట్ల రైతుల సమస్యల పట్ల చిత్తశుద్ధి ఏమాత్రం లేనటువంటి కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ పార్టీలను రానున్న స్థానిక ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించాలని అయన పిలుపునిచ్చారు. బహుజనుల ఆత్మగౌరవం, రైతుల సంక్షేమం కోసం నిరంతరం అహర్నిశలు కష్టపడుతున్న బహుజన సమాజ్ పార్టీని రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ చర్ల మండల కోశాధికారి జహూరుద్దీన్, ఈసీ మెంబర్ మడివి నందకిషోర్, సోషల్ మీడియా ఇంచార్జ్ చెన్నం పవన్ కుమార్, బాధిత రైతాంగం, పాల్గొనడం జరిగింది.

# మంగపేట పోలీస్ స్టేషన్ తనిఖీ





- గోదావరి నది ఉధృతి పరిశీలన
- గోదావరి ముంపు ప్రాంత ప్రజలకు సూచన
- జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపిఎస్

**మంగపేట,సెప్టెంబర్03(డిడి9 వార్త ):**
ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఐపిఎస్ మంగపేట పోలీస్ స్టేషన్ ను బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వార్షిక తనిఖీలలో భాగంగా తనిఖీ చేయడం జరిగింది పోలీస్ స్టేషన్ పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ,రిసెప్షన్ సిబ్బంది యొక్క పనితీరు,ఫిర్యాదు దారులతో మర్యాదగ వ్యవహరిస్తూ ఫిర్యాదును విచారణ అధికారికి అందించడంలో జాప్యం చేయకుండా కేసు నమోదు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా పోలీసు స్టేషన్ రికార్డులను పరిశీలించి, ప్రతి వర్టికల్ కు ఒక అధికారిని కేటాయించి ఎప్పటికప్పుడు రికార్డులు పెండింగ్ లేకుండా పని పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం గోదావరి నది పరివాహక ప్రాంతమైన మంగపేట మండలంలోని కమలాపురంలోని ఇంటెక్ వెల్ వద్ద గోదావరి నది ఉధృతిని పరిశీలించారు.గోదావరి నదికి వరద పెరిగి ఉధృతంగా ప్రవహిస్తున్న తరుణంలో ముంపు ప్రాంతాల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ ఫ్రెండ్లీ పోలీసులగా వ్యవహరించాలని అన్నారు.తనిఖీ నిర్వహణలో ఏటూరు నాగారం ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్, ఏటూరునాగారం సిఐ శ్రీనివాస్, ఎస్ బి ఇన్స్పెక్టర్ శంకర్, మంగపేట ఎస్ ఐ టివిఆర్ సూరి పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి





**భద్రాచలం, సెప్టెంబర్ 3: ( డిడి9 వార్త)**
భద్రాచలం వద్ద గోదావరి క్రమంగా పెరుగుతోంది. ఉదయం 6 గంటలకు 39.60 అడుగులున్న గోదావరి మధ్యాహ్నం 12 గంటలకు 39.90 అడుగులకు చేరుకుంది. మధ్యాహ్నం 1 గంటకు 40 అడుగులకు చేరుకుని క్రమంగా పెరుగుతూ సాయంత్రం 5 గంటలకు 41.40 అడుగులకు చేరుకుంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు వరద గోదావరికి చేరడంతో భద్రాచలం వద్ద వరదనీటి ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. రాత్రికి మరికొంత ప్రవాహం పెరిగే అవకాశం ఉందని సీడబ్ల్యూసీ, ఇరిగేషన్ అధికారులు తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని ఆయా శాఖల అధికారులను ఆదేశాలు జారీచేశారు. గోదావరి వద్ద సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయాన్ని, స్నానఘట్టాలను తాకుతూ గోదావరి ప్రవహిస్తోంది. గోదావరి పరివాహక ప్రాంతాల్లోని ప్రజలు, యువకులు గణేష్ నవరాత్రుల్లో భాగంగా నిమజ్జనాలు చేసే విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గోదావరి వరద ప్రవాహం ఎక్కువగా ఉండటంతో నీళ్లలో దిగే ప్రయత్నం చేయవద్దని సూచనలు జారీచేశారు. ఈ గోదావరి వరద ప్రవాహాన్ని సబ్కలెక్టర్ మ్రినాల్ శ్రేష్ఠ పర్యవేక్షిస్తూ అధికారులకు పలు సూచనలు చేస్తున్నారు.

# తెలంగాణ ప్రజలే కేసీఆర్‌కు ముఖ్యం : ఎమ్మెల్యే మల్లారెడ్డి



హైదరాబాద్ : బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్‌పై ఆ పార్టీ ఎమ్మెల్యే మల్లారెడ్డి స్పందించారు. పార్టీని ధిక్కరించిన ఆమెపై వేటు వేయడం సరైన నిర్ణయమేనని చెప్పారు. బోయిన్‌పల్లిలోని శ్రీవెంకటేశ్వర లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన గణనాథుడి ప్రత్యేక పూజా కార్యక్రమంలో మల్లారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్‌కు కుమార్తె, కుమారుడు ముఖ్యం కాదు. ఆయనకు పార్టీయే ముఖ్యం. దేశ వ్యాప్తంగా ఇలాంటి సస్పెన్షన్లు ప్రతి పార్టీలో జరిగాయి. ప్రతి కుటుంబంలో గొడవలు సహజం. తెలంగాణ ప్రజలే కేసీఆర్‌కు ముఖ్యం. తన కుమార్తె, కుమారుడి కోసం పార్టీని ఆయన నాశనం చేసుకోలేరు. కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ విషయంలో సీబీఐ మాత్రమే కాదు.. ఎవరూ ఏమీ చేయలేరు. సీబీఐ పేరుతో కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలనుకోవడం సరికాదు. ఆయనలాంటి గొప్ప వ్యక్తి తెలంగాణ నాయకుడిగా ఉండడం మనందరి అదృష్టం. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం అంశంపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ డ్రామాలు చేస్తోందని మల్లారెడ్డి మండిపడ్డారు

## రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ సత్తా ఏంటో చూపిస్తాం




హైదరాబాద్: మాజీ సీఎం కేసీఆర్ స్థాయి ఏంటో అందరికీ తెలుసని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తెలిపారు. కేసీఆర్‌పై కుట్ర జరుగుతోందని పేర్కొన్నారు. ఆయనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ పాలనను జనం అసహ్యించుకుంటున్నారని ఆరోపించారు. ఈ మేరకు ఆయన (బుధవారం) మీడియాతో మాట్లాడారు.. రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ సత్తా ఏంటో చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.కేసీఆర్‌పై ఆరోపణలు చేస్తే.. తలదించుకోవాల్సింది సీఎం రేవంతే అని జగదీష్ రెడ్డి విమర్శించారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే అని ఉద్ఘాటించారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి మీద రాష్ట్ర ప్రజలు నమ్మకం కోల్పోయారని పేర్కొన్నారు. కాంగ్రెస్ మోసపూరిత ఆలోచనలతో.. అధికారంలోకి వచ్చిందని ప్రజలు గ్రహించారని చెప్పుకొచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నుంచి కాంగ్రెస్ పతనం ప్రారంభం అవుతుందని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో ప్రతి కార్యకర్త.. శక్తికి మించి పనిచేయాలని అప్పుడే విజయం చేకూరుతుందని పేర్కొన్నారు. కేసీఆర్ మీద వస్తున్న ఆరోపణలకు కాలమే సమాధానం చెబుతుందని.. జగదీష్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## మేడారం మహా జాతర నిర్వహణపై మంత్రుల సమీక్ష.



హైదరాబాద్: సచివాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రులు సీతక్క, అడ్లురు లక్ష్మణ్ కుమార్‌ల ఆధ్వర్యంలో మేడారం జాతర నిర్వహణపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమ్మక్క సారలమ్మ పూజారుల సూచనల మేరకు.. మేడారం దేవాలయ ప్రాంగణ నూతన డిజైన్‌ను మంత్రులు పరిశీలించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు.దేవాలయ ప్రాంగణ నూతన డిజైన్లో చేయాల్సిన మార్పులపై కొండా సురేఖ అధికారులకు పలు సూచనలు చేశారు. మేడారం నిర్వహణ పనులను సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. సమ్మక్క సారలమ్మ పూజారులతో చర్చించి వారి అభిప్రాయం మేరకు ఆధునికరణ పనులు చేపట్టాలని తెలిపారు. భక్తుల సందర్శనార్థం అమ్మవారి గద్దెల ఎత్తు పెంచాలని పూజారులు ప్రభుత్వాన్ని కోరినట్లు గుర్తుచేశారు. అలాగే.. సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలు ఒకే వరుస క్రమంలో ఉండేలా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. తద్వారా ఎలాంటి జాప్యం లేకుండా భక్తులు దర్శించుకునేందుకు అనువుగా ఉంటుందని భావించారు.గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రులు సూచించారు. సమ్మక్క సారలమ్మ సేవ కోసం జాతర సమయంలో భక్తులకు సహాయపడేందుకు వాలంటీర్లను నియమించాలని పేర్కొన్నారు. ఆదివాసి సంస్కృతి సాంప్రదాయ బద్ధంగా మేడారం పరిసరాలను తీర్చిదిద్దుతున్నామని చెప్పుకొచ్చారు. మేడారం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ మహా మేడారం జాతరకు రూ.150 కోట్లు ప్రజా ప్రభుత్వం కేటాయించిందని స్పష్టం చేశారు. అవసరమైతే ఇతర శాఖల సహాయంతో మరిన్ని నిధులు కేటాయిస్తామని మంత్రులు వివరించారు.జాతర నిర్వహణ ఏర్పాట్లు, మేడారం మాస్టర్ ప్లాన్ డిజైన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చూయించి అప్రూవల్ తీసుకుంటామని మంత్రులు చెప్పారు. ముఖ్యమంత్రి సలహాలు సూచనల మేరకు మాస్టర్ ప్లాన్‌పై ముందుకు వెళ్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. మేడారం అభివృద్ధి ప్రతి దశలో పూజారులను భాగస్వామ్యం చేస్తామని చెప్పుకొచ్చారు. సమ్మక్క సారలమ్మల త్యాగాన్ని, ఔన్నత్యాన్ని మరింత చాటి చెప్పే విధంగా మేడారం ఆలయ ప్రాంగణాన్ని సిద్ధం చేస్తామని మంత్రులు ధీమా వ్యక్తం చేశారు.

## హాస్యావధానికి అరుదైన గౌరవం




హైదరాబాద్,: హాస్య బ్రహ్మ, ప్రముఖ హాస్యావధాని శంకర నారాయణ వండర్ బుక్ అఫ్ రికార్డ్స్)లో స్థానం సంపాదించుకున్నారు. త్యాగరాయ గానసభ కళాసుబ్బారావు కళావే దికలో బుధవారం నాడు జరిగిన కార్యక్రమం లో త్యాగరాయ గాన సభ అధ్యక్షుడు కళాజనార్దన మూర్తి, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ఇండియా చీఫ్ కో-ఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్,కళాజనార్దన మూర్తి, వండర్ బుక్ అఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ఇండియా శంకర నారాయణకు ఈ రికార్డ్ ప్రదానం చేశారు.దేశ విదేశాల్లో వేలాది హాస్య కార్యక్రమాలు నిర్వహించిన శంకర నారాయణ(గత 27సంవత్సరాల నుంచి 550 హాస్యావధానాలు చేశారని, త్యాగరాయ గానసభలోనే 25 గంటల పాటు నిర్విరామ ప్రజా హాస్యావధానం నిర్వహించారని వీటిని గుర్తించి వండర్ బుక్ అఫ్ రికార్డ్స్ ఇంటర్ నేషనల్ వారు రికార్డ్ ఇచ్చారని నరేందర్ గౌడ్, కళా జనార్దన్ మూర్తి తెలియజేశారు.శంకర నారాయణ ప్రపంచ వ్యాప్తంగా హాస్యావధా కళాజనార్దన మూర్తి, వండర్ బుక్ అఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ఇండియానాలుచేసి మరిన్ని అవార్డు లు, సాధించి మరిన్ని పేరు ప్రఖ్యాతులు సంపాదిం చుకోవాలని జనార్థన మూర్తి ఆకాంక్షించారు.

# ఘోష్ కమిషన్ నివేదికపై స్టేకి నిరాకరించిన హైకోర్టు




హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు జరిగాయనే అంశంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికను సస్పెండ్‌చేయాలని కోరుతూ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎస్కే జోషి వేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. కమిషన్ నివేదికపై స్టే ఇవ్వడానికి నిరాకరించింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో శైలేంద్రకుమార్ జోషి నీటిపారుదల శాఖలో ముఖ్యకార్యదర్శిగా పనిచేశారు. తన పిటిషన్‌పై అత్యవసరంగా విచారణ చేపట్టాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఏకే సింగ్, జస్టిస్ మొహియుద్దీన్‌తో కూడిన ధర్మాసనాన్ని కోరారు. ఈ పిటిషన్‌పై బుధవారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా.. ఘోష్ కమిషన్ రిపోర్టు మీకెలా వచ్చిందని హైకోర్టు న్యాయమూర్తి ప్రశ్నించారు. కాగా పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు.. కమిషన్ నివేదికపై స్టే ఇవ్వడానికి నిరాకరించింది. పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని ఎస్కే జోషిని ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే బుధవారానికి వాయిదా వేసింది.జోషి తన పిటిషన్‌లో ఏం పేర్కొన్నారంటే.జూలై 31న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఇచ్చిందని, ఈ నివేదికలోని ముఖ్యాంశాలను ప్రభుత్వం సంక్షిప్తం చేయించాక నేరుగా పాలకులు మీడియా సమావేశంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో బహిర్గతం చేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆగస్టు 4వ తేదీ నాటి పవర్ పాయింట్ ప్రజంటేషన్ సారాంశాన్ని, వెబ్‌సైట్స్ నుంచి దాని తొలగింపునకు ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.కమిషన్ నివేదిక ఆధారంగా ప్రభుత్వం పిటిషనర్‌పై తదుపరి చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. కమిషన్ నివేదిక అమలును నిలిపివేయాలని కూడా విజ్ఞప్తిచేశారు. కమిషన్ తనను సాక్షిగా మాత్రమే విచారణకు పిలిచిందని, ఈ మేరకు సమన్లు ఇచ్చిందని చెప్పారు. అభియోగాలు చేసే ముందు కమిషన్ ఎలాంటి నోటీసు ఇవ్వలేదని తెలిపారు. సాక్షిగా విచారణకు పిలిచి నివేదికలో ఆరోపణలు చేయడం హకులను హరించడమేనని చెప్పారు. కమిషన్ నిర్దిష్ట ఆరోపణలు చేసే ముందు క్రాస్ ఎగ్జామిన్ చేసేందుకు ఆసారం ఇవ్వలేదని తప్పుపట్టారు. ఐఏఎస్ అధికారిగా చేసిన తన వ్యక్తిగత జీవితానికి కళంకం కలిగించేలా కమిషన్ వ్యవహరించడానికి వీల్లేదని తెలిపారు. 1984 నుంచి 31-12-2019న పదవీ విరమణ చేసేవరకు తెలంగాణలో తాను ఎంతో నిజాయితీగా పనిచేసినట్టు వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో అత్యంత కీలకమైన ఉన్నత పదవులను సమర్థంగా నిర్వహించినట్టు వివరించారు. పదవీ విరమణ తర్వాత జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ పేరుతో తనకు అపకీర్తి వచ్చేలా నివేదిక ఇచ్చిందని పేర్కొన్నారు. తక్షణమే కమిషన్ నివేదిక అమలును నిలిపివేస్తూ ఆదేశించాలని కోరారు.

# నన్ను బయటకు పంపారు - మీ చుట్టూ ఏం జరుగుతుందో చూసుకోండి నాన్నా : కవిత



హైదరాబాద్ :ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి కూడా ఆమె రాజీనామా చేశారు. హైదరాబాద్?లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆమె, భారత రాష్ట్ర సమితిలోని కొందరు తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేశారని ఆరోపించారు. "పదవులు పోతే, సస్పెండ్ చేస్తే పోయే బంధం కాదు మాది. వ్యక్తిగత లబ్ధిపొందాలనే ఆలోచనతో పార్టీలో కొందరు ఉన్నారు. మేము ముగ్గురం కలిసి ఉండకూడదు, మా కుటుంబం బాగుండవద్దని కోరుకుంటున్నా రు. మా కుటుంబం విచ్చిన్నమైతేనే వారికి అధికారం వస్తుంది. ఇందులో భాగంగానే నన్ను పార్టీలో నుంచి బయటకు పంపారు. మీ చుట్టూ ఏం జరుగుతుందో చూసుకోవాలని కేసీఆర్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. ఏదైనా ముక్కుసూటిగా మాట్లాడతానని నన్ను బయటకు పంపారు. భవిష్యత్తులో ఇదే ప్రమాదం కేటీఆర్‌కు కూడా పొంచి ఉంది. బీఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునే కుట్రలో భాగంగానే నన్ను బయటకు పంపారు. అని కవిత పేర్కొన్నారు.హరీశ్‌రావు ఇంట్లో బంగారం ఉంటే బంగారు తెలంగాణ అవుతుందా : ఈ క్రమంలోనే మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోశ్‌ను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్?ఎస్? పార్టీలో ఉన్న కొందరు తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేశారని కవిత ఆరోపించారు. సామాజిక తెలంగాణ కోసం కట్టుబడి ఉన్నట్లు చెప్పడంలో తప్పేం ఉందని ప్రశ్నించారు. కేసీఆర్? స్ఫూర్తిగానే సామాజిక తెలంగాణ గురించి మాట్లాడానని తెలిపారు. సామాజిక తెలంగాణ పేరిట పార్టీ పెడుతున్నానని ప్రచారం చేశారన్నారు. హరీశ్?రావు, సంతోశ్?లు తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. సామాజిక తెలంగాణ బీఆర్?ఎస్? పార్టీకి వ్యతిరేకమా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీకి సామాజిక తెలంగాణ అవసరం లేదా బంగారు తెలంగాణ కావాలని నినాదం ఇచ్చింది కేసీఆర్ కాదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. హరీశ్‌రావు ఇంట్లో బంగారం ఉంటే బంగారు తెలంగాణ అవుతుందా అని ప్రశ్నించారు.అవి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు ఎలా అవుతాయి : నవంబరు 23 నుంచి 47 నియోజకవర్గాల్లో ప్రజా సమస్యలపై మాట్లాడానని కవిత తెలిపారు. బీఆర్?ఎస్? జెండా కప్పుకుని ప్రజా సమస్యలపై మాట్లాడానని అన్నారు. తాను చేసిన పనులన్నీ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలా అనేది తనకు తెలియదని చెప్పారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు ఎలా అవుతాయనేది పార్టీ పెద్దలు ఆలోచించుకోవాలన్నారు.నాపై కుట్రలు, విష ప్రచారం జరుగుతోంది : తనపై కుట్రలు, విష ప్రచారం జరుగుతోందని, తన పార్టీ ఆఫీసులో చెప్పానని కవిత గుర్తు చేశారు. తనపై కుట్రలు జరుగుతున్నట్లు చెబితే కేటీఆర్ తనకు ఫోన్ చేయరా అని ప్రశ్నించారు. పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్సీ తనపై కుట్రలు జరుగుతున్నట్లు చెబితే కేటీఆర్ ఒక్కమాట మాట్లాడారా అని అడిగారు. తాను మాట్లాడితేనే స్పందన రాకపోతే మహిళా కార్యకర్తలకు ఎలా స్పందన వస్తుందని నిలదీశారు.హరీశ్?రావు, సీఎం ఒకే విమానంలో వెళ్లినప్పుడు ఈ కుట్రలు జరిగాయా : రేవంత్?రెడ్డి, హరీశ్?రావు ఒకే విమానంలో ప్రయాణించినప్పుడు కుట్రలు మొదలయ్యాయని కవిత ఆరోపించారు. తమ కుటుంబాన్ని విడగొట్టాలనే కుట్రలు మొదలయ్యాయని, సీఎం రేవంత్ రెడ్డి, హరీశ్‌రావు ఒకే విమానంలో ఇద్దరూ కలిసి ప్రయాణించారా లేదా జవాబు ఇవ్వాలన్నారు. రేవంత్‌రెడ్డిపై పోరాడుతున్నందున తమ కుటుంబంపై కుట్రలు జరుగుతాయని అన్నారు. తనపై కుట్రలు ఎప్పటి నుంచి ప్రారంభమయ్యాయో హరీశ్?రావు, రేవంత్?రెడ్డి చెప్పాలని ఆమె సూటిగా ప్రశ్నించారు.

# హైదరాబాద్ నగరవాసులకు అలర్ట్




హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్ నగర వాసులకు అలర్ట్. నగర పరిధిలో మీటర్ లేని నల్లా కనెక్షన్లపై హైదరాబాద్ జల మండలి (వాటర్ బోర్డు) కఠిన చర్యలకు సిద్ధమైంది. ఉచిత తాగునీటి పథకం కారణంగా తగ్గిన ఆదాయాన్ని తిరిగి పెంచుకోవడానికి, ఇప్పుడు అన్ని నల్లా కనెక్షన్లకు మీటర్లను తప్పనిసరి చేయాలని బోర్డు నిర్ణయించింది. ఈ సంస్కరణల ద్వారా నీటి వినియోగాన్ని పారదర్శకంగా పర్యవేక్షించవచ్చని అధికారులు భావిస్తున్నారు.హైదరాబాద్‌లో ఉచిత తాగునీటి పథకం కింద అర్హత ఉన్న ప్రతి కనెక్షన్‌కు నెలకు 20,000 లీటర్ల నీటిని ఉచితంగా అందిస్తున్నారు. నగరంలో ఉన్న మొత్తం 9.73 లక్షల నల్లా కనెక్షన్లలో కేవలం 4.70 లక్షల కనెక్షన్లు (44%) మాత్రమే ఈ పథకంలో చేరాయి. మీటర్లు ఉన్న వినియోగదారులు 20 వేల లీటర్ల వరకు జీరో బిల్లు చెల్లిస్తుండగా.. అంతకు మించి వినియోగిస్తే అదనపు నీటికి బిల్లు చెల్లిస్తున్నారు.అయితే, గ్రేటర్ హైదరాబాద్‌లో 5 లక్షల కనెక్షన్లకుపైగా మీటర్లు లేవు. ఈ కనెక్షన్లలో నీటి వినియోగంపై సరైన లెక్కలు లేకపోవడంతో జల మండలికి భారీగా ఆదాయం నష్టం జరుగుతోంది. మురికివాడల్లోని పేద కుటుంబాలకు మీటర్లు లేకపోయినా ఉచిత పథకాన్ని వర్తింపజేస్తున్నప్పటికీ, ఇతర ప్రాంతాల్లోని భవనాల్లోనివారు మీటర్లు లేకుండానే ఇష్టానుసారం నీటిని వాడుకుంటున్నారు. వీరు నల్లా పైపు సైజు ఆధారంగానే బిల్లులు చెల్లిస్తుండడంతో, వాస్తవ వినియోగానికి, బిల్లులకు మధ్య పొంతన ఉండడం లేదు. దీని వల్ల బోర్డుకు రావాల్సిన ఆదాయం రావడం లేదు.ఉచిత తాగునీటి పథకం ప్రారంభం తర్వాత జల మండలికి నెలకు దాదాపు రూ. 30 కోట్ల ఆదాయం తగ్గింది. ప్రభుత్వం ఈ పథకానికి ప్రతీ ఏటా రూ. 300 కోట్లు కేటాయిస్తున్నప్పటికీ నిధులు మాత్రం రూ. 200 కోట్లకు మించి విడుదల చేయడం లేదు. ఈ నేపథ్యంలో జల మండలి తమ ఆదాయాన్ని పెంచుకోవడానికి పలు సంస్కరణలను చేపడుతోంది. ఇందులో భాగంగా, మీటర్లు లేని వినియోగ దారులు మీటర్లను ఏర్పాటు చేసుకోవడానికి కొంత గడువు ఇవ్వాలని బోర్డు నిర్ణయించింది.ఈ గడువులోగా ఏర్పాటు చేసుకోని వారికి సాధారణ ఛార్జీలకు అదనంగా జరిమానా విధించేందుకు అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ చర్యల ద్వారా అన్ని కనెక్షన్లకు మీటర్లను తప్పని సరి చేసి, నీటి వినియోగాన్ని నియంత్రించవచ్చని తద్వారా జల మండలి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచవచ్చని భావిస్తున్నారు. ఈ నిర్ణయం వల్ల నీటి వృథా కూడా తగ్గే అవకాశం ఉంది.

# అతడి ద్వారానే సెటిల్‌మెంట్లు చేసిన సంతోష్



హైదరాబాద్, సెప్టెంబర్ 03: బీఆర్ఎస్ పార్టీలో తాజాగా చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పందించారు. బుధవారం హైదరాబాద్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. దుబ్బాకకు మీ కుటుంబం చేసిన అన్యాయం గురించి తాను అనేక సార్లు చెప్పానన్నారు. అలాగే దుబ్బాకు హరీష్ రావు వల్లే అన్యాయం జరిగిందని కూడా తాను ఆనాడే చెప్పానని తెలిపారు. బీఆర్ఎస్‌లో తాను ఓడిపోవడానికి కారణం ఏమిటో కూడా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు గతంలోనే చెప్పానన్నారు. ఒకే విమానంలో సీఎం రేవంత్ రెడ్డి, హరీష్ రావులు ప్రయాణం చేశారని తాను గతంలోనే చెప్పానని పేర్కొన్నారు. అయితే కవిత చెప్పిన దాంట్లో కొత్తదనం ఏమీ కనిపించడం లేదన్నారు.మోకిల్లాలో జరుగుతున్న విల్లా ప్రాజెక్ట్‌పై విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అలాగే పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రావులపై వెంటనే ఏసీబీ డీజీతో విచారణ జరిపించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయన సూచించారు. గతంలో నార్సింగి టాస్క్‌ఫోర్స్ డీసీపీగా సందీప్ రావు చేసిన అరాచకాలు చెప్పాల్సి ఉండేదన్నారు. సంతోష్ రావు వియ్యంకుడి హోదాలో మాత్రమే సందీప్ రావు అనేక అరాచకాలు చేశారని వివరించారు. అతడి ద్వారానే సంతోష్ రావు సెటిల్‌మెంట్లు చేసేవారన్నారు.ఇక సందీప్ రావును కేసులో ఎందుకు చేర్చ లేదంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. పార్టీలోకి వెళ్ళాలా? వద్దా? అని కవిత ఊగిసలాడుతున్నారని అనిపిస్తుందంటూ అభిప్రాయపడ్డారు. ఆ ఎమ్మెల్సీలపై పార్టీలో ఉన్నప్పుడు ఎందుకు మాట్లాడలేదంటూ కవితపై ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు. అలాగే నగర శివార్లలోని ల్యాండ్ కన్వర్షన్ చేసిన భూములు విషయం సైతం చెప్పాల్సిందన్నారు. కాళేశ్వరం విచారణపై రెండేళ్ళ సమయం వృధా చేసిందంటూ రేవంత్ రెడ్డిప్రభుత్వంపై మండిపడ్డారు. సంతోష్ రావు ఈ స్థాయిలో ఆస్తులు ఎలా సంపాదించారో కూడా విచారణ జరిపించాలన్నారు. అయితే తాను ఎవరి దయా దాక్షిణ్యాల వల్ల మెదక్ ఎంపీగా గెలవలేదని స్పష్టం చేశారు. ఇది నూటికి నూరు శాతం కరెక్ట్ అని ఆయన పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌ది దండుపాళ్యం బ్యాచ్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది ఎత్తుకుపోయే బ్యాచ్ తప్ప ఇచ్చే బ్యాచ్ కాదని కేటీఆర్ విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేత ఊకంటి ప్రభాకర్ రావుతో పాటు 300 మంది కార్యకర్తలు కేటీఆర్ సమక్షంలో చేరారు.దమ్మున్న నాయకుడు ఉంటే దమ్మిడి లేకున్నా సంక్షేమ పథకాలు ఆగవు. చిత్తశుద్ధి గల్ల ప్రభుత్వం ఉంటే పనులు చేస్తది తప్ప సాకులు వెతకదు. ఈ సన్నాసులకు ప్రభుత్వం నడపడం చేతకాదు. ఎంతసేపు ఢిల్లీకి మూటలు పంపడం.. పదవులు కాపాడుకోవాలనే సోయి తప్ప ఇంకోటి లేదు. చివరకు కేసీఆర్‌ను తిట్టాలి అదే వారి పని అని కేటీఆర్ ధ్వజమెత్తారు.బీజేపీ ఎంపీ రఘునందన్ రావు పార్లమెంట్‌లో తెలంగాణలో అప్పులు ఎంత అని ప్రశ్న వేసిండు. పదేండ్లలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పు, వదిలిపెట్టిపోయిన అప్పు మూడున్నర లక్షల కోట్లు అని కేంద్రం చెప్పింది. అందులో కేసీఆర్ రాకంటే ముందు 72 వేల కోట్ల అప్పు ఉంది. ఆయన వచ్చిన తర్వాత 2 లక్షల 80 వేల కోట్ల అప్పు చేసిండు. ఇది మాత్రమే అప్పు అంటూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో స్పష్టంగా చెప్పింది. అయినా కాంగ్రెస్ నేతలకు సిగ్గులేదు. ఒకడు ఆరు లక్షలు అంటడు.. ఇంకొకడు ఏడు లక్షలు అంటడు. ఇంకోడు ఎనిమిది లక్షలు.. నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నాడు.. ఆధారం, ప్రామాణికం, పత్రం అడిగితే లేదంటరు. ఉపన్యాసాలు అదరగొట్టాలి.. మీడియా మేనేజ్‌మెంట్ చేసుకోవాలి.. ఇదే కాంగ్రెస్ నేతల పని. వారి మీదికి దృష్టికి రాకుండా.. డైవర్షన్ గేమ్ ఆడుతున్నారు. కాళేశ్వరం, ఫార్ములా రేస్, విద్యుత్ అంశాల మీద సొల్లు పురాణం తప్ప ప్రజలకు పనికొచ్చే పని చేయలేదు అని కేటీఆర్ నిప్పులు చెరిగారు.ఇది దండుపాళ్యం బ్యాచ్.. బంగారం ఇచ్చే బ్యాచ్ అసలే కాదు. ఒక్కొక్క వర్గాన్ని చైతన్యవంతం చేసి.. గెలుపు దిశగా పయనించాలి అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# ఏపీలో మాజీ మంత్రి సహా ముగ్గురికి కేబినెట్ హోదా



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముగ్గురు నామినేటెడ్ పదవులు ఉన్నవారికి కేబినెట్ హోదా కల్పించారు. ఈ మేరకు ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ, ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్.జవహర్, ప్రెస్ అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్‌లకు కేబినెట్ హోదా కల్పించారు. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే వివిధ కార్పొరేషన్లు, బోర్డుల ఛైర్మన్‌ల జీతాలను కూడా నిర్ణయించింది. ఏపీ ప్రభుత్వం 12 కార్పొరేషన్ల ఛైర్మన్‌లను కేటగిరీలో చేర్చింది. ఆరు సంస్థల ఛైర్మన్‌లను కేటగిరీలో చేర్చింది. కేటగిరీ ఛైర్మన్ లకు నెలకు రూ.1.25 లక్షల జీతం.. అలవెన్సులు కూడా కలిపి రూ.2,77,500 ఉంటాయి. కేటగిరీ ఛైర్మన్‌లకు నెలకు రూ.60వేల జీతంతో పాటుగా.. అలవెన్సులు కలిపి రూ.1,93 ,500 చెల్లిస్తారు.ఏపీ ప్రభుత్వం అప్డేట్స్ రాష్ట్ర ప్రభుత్వం 2.0 పట్టణ పథకానికి రూ.405 కోట్లు విడుదల చేసింది. ఈ డబ్బుతో పట్టణాల్లో పేదలకు ఇళ్లు కట్టిస్తారు. కేంద్రం ఇప్పటికే రాష్ట్రానికి 50 వేల ఇళ్లు ఇచ్చింది. లబ్ధిదారులను కూడా ఎంపిక చేశారు. ఈ నెల మూడో వారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభిస్తాయి. పేద ప్రజల సొంతింటి కలను నిజం చేసేందుకు ఈ పథకం ఉపయోగపడుతుంది. లబ్ధిదారుల ఎంపిక పూర్తయిందని అధికారులు తెలిపారు.. త్వరలోనే ఇళ్ల నిర్మాణం మొదలవుతుంది.కుప్పంలో మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించిన చంద్రబాబునేషనల్ అకడమిక్ డిపాజిటరీ- అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్ ప్లాట్‌ఫామ్‌లో విద్యా రికార్డులను అప్‌లోడ్ చేసే గడువును నవంబర్ 30 వరకు పొడిగించారు. ఉన్నత విద్యార్థులు తమ క్రెడిట్లు, సర్టిఫికెట్లను భద్రంగా ఉంచుకోవచ్చని.. అలాగే వాటిని బదిలీ కూడా చేసుకోవచ్చని విద్యామండలి ఛైర్మన్ మధుమూర్తి తెలిపారు. ఈ విషయంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని విద్యాసంస్థలకు సూచించారు. విద్యార్థుల క్రెడిట్లు, పత్రాలు భద్రంగా ఉండటానికి ఈ అవకాశం ఉపయోగపడుతుంది. వాటిని ఒక విద్యాసంస్థ నుండి మరొక విద్యాసంస్థకు బదిలీ చేసుకోవచ్చు. యూనివర్శిటీలు, కాలేజీల నోడల్ అధికారులకు ఇప్పటికే మూడు వర్క్‌షాప్‌లు నిర్వహించామన్నారు. అన్ని విద్యాసంస్థల నోడల్ అధికారులు, పరీక్షల అధికారులు దీన్ని వెంటనే పూర్తి చేయాలని సూచించారు.

# జనసేన డిమాండ్ ఉదయగిరిని జిల్లా చేయాలి



**ఉదయగిరి(నెల్లూరు):** అనాదిగా అభివృద్ధికి నోచుకోని మెట్ట ప్రాంతమైన ఉదయగిరిని జిల్లా చేయాలని మంగళ వారం డిప్యూటీ తహసీల్దారు షాజియాకు జనసేన పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నూతన జిల్లాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసినందున ఈప్రాంత స్థితిగతు లను పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఉదయగిరి అభివృద్ధి జిల్లా ఏర్పాటుతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అల్లూరి రవీంద్ర, కిరణ్‌కుమార్, రవి, మహేష్, కేశవ్, సురేష్, మాల్యాద్రి పాల్గొన్నారు.పోలేరమ్మకు పొంగళు మండలంలోని మాసాయిపేటలో మంగళవారం గ్రామదేవత పోలేరమ్మకు గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో పొంగళ్లు నిర్వహించారు. ముందు గా గ్రామవీధుల్లో ఊరేగింపు జరిపి ఆలయం వద్దకు చేరుకుని పొంగళ్లు పొంగించారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని పూజలు చేశారు.

# సిట్ దూకుడు లిక్కర్ కేసులో బయటపడుతున్న సంచలన విషయాలు



**అమరావతి:** ఏపీ లిక్కర్ కుంభకోణంలో సిట్ దూకుడు ప్రదర్శిస్తోంది. చిత్తూరు, తిరుపతి, హైదరాబాద్‌లలో సిట్ బృందాల సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. మాజీ మంత్రి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తన కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కంపెనీల్లో సిట్ సోదాలు నిర్వహిస్తుంది. చిత్తూరులోని చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి చెందిన ఇన్‌ఫ్రా కంపెనీలో సిట్ తనిఖీలు కొనసాగుతున్నట్లు సమాచారం. అలాగే.. బీవీరెడ్డి కాలనీ, నలందా నగర్, నిఖిలానంద అపార్ట్‌మెంట్‌లోని కార్యాలయాల్లో కూడా తనిఖీలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.ఆసక్తికర అంశాలు.. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ప్రశాంతి హిల్స్ ఫ్లాట్ నెంబర్ 35లోని మోహిత్ రెడ్డికి చెందిన కంపెనీలో కూడా తనిఖీలు జరుగుతున్నట్లు అధికారులు చెప్పారు. ఈ నేపథ్యంలో సిట్ తనిఖీల్లో ఆసక్తికర అంశాలు బయటపడుతున్నట్లు తెలుస్తోంది. వరుస తనిఖీల్లో డొల్ల కంపెనీలు వివరాలు వెలుగులోకి వస్తున్నాయని పేర్కొన్నారు. రికార్డుల్లో ఉన్న కంపెనీ పేరు.. భౌతికంగా ఉన్న కంపెనీ పేరు వేరుగా ఉన్నట్లు గుర్తించినట్లు చెప్పారు. లిక్కర్ స్కామ్‌లో నిందితుల లింకులను ఒక్కొక్కటిగా బయటపెడుతూ.. సిట్ నిందితుల బండారం బట్టబయలు చేస్తుంది.పేరు ఒకటి ఉన్నది మరొకటి.చిత్తూరు సీఎంఆర్ కంపెనీ వద్దకు తనిఖీలకు వెళ్లే అక్కడ వెల్ టాస్క్ ఫుడ్ అండ్ బెవరేజెస్ పేరుతో బోర్డు ఉందని అధికారులు తెలిపారు. వెల్ టాస్క్ ఫుడ్ అండ్ బెవరేజెస్ కంపెనీ వైసీపీ నేత విజయానంద్ రెడ్డి సంస్థగా గుర్తించినట్లు పేర్కొన్నారు. ఇదే కార్యాలయంలో జరిపిన తనిఖీల్లో మోహిత్ రెడ్డి , విజయానంద్ రెడ్డి కంపెనీ వివరాలు బయటపడ్డాయని చెప్పుకొచ్చారు. అలాగే.. హైదరాబాద్ ప్రశాంతి హిల్స్‌లోని భీమ్ స్పేస్ కార్యాలయానికి వెళితే అక్కడ ఇషా ఇన్‌ఫ్రా పేరుతో బోర్డు ఉందని వివరించారు. ఆ కంపెనీ డైరెక్టర్లుగా సజ్జల భార్గవ రెడ్డి, మాజీ సీఎం జగన్ ప్రధాన కార్యదర్శి ప్రద్యుమ్న ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో రూ.8 కోట్లు పెట్టుబడగా అవి నావే అని ప్రద్యుమ్న క్లెయిమ్ చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ మద్యం కుంభకోణం కేసులో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి విజయవాడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న విషయం తెలిసిందే.

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం సీబీఐకి సుగాలి ప్రీతి కేసు



**కర్నూలు:** ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కర్నూలు జిల్లాకు చెందిన మైనర్ బాలిక సుగాలి ప్రీతి అనుమానాస్పద మృతి కేసును సీబీఐకి అప్పగించాలని నిర్ణయించింది. ఈ కేసుపై మంగళవారం నాడు ఏపీ సీఎం చంద్రబాబు సమీక్షించారు. అనంతరం ఈ కేసు దర్యాప్తును మొదలుపెట్టేలా చర్యలు తీసుకోవాలని సీబీఐ అధికారులకు లేఖ రాయాలని సూచించారు .కర్నూలులోని పాఠశాల వసతీగృహంలో 2017 ఆగస్టు 18వ తేదీన సుగాలి ప్రీతి సీలింగ్ ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించడం అప్పట్లో సంచలనం సృష్టించింది. ఈ కేసును 2019లో వైసీపీ ప్రభుత్వం సీబీఐకి అప్పగించారు. 8 నెలలు గడిచిన తర్వాత కూడా దర్యాప్తు ప్రారంభం కాకపోవడంతో సుగాలి ప్రీతి తల్లిదండ్రులు 2020లో ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. సీబీఐని వివరణ అడిగింది. దానికి ఈ కేసు దర్యాప్తు చేసేందుకు తమ దగ్గర తగినన్ని వనరులు లేవని సీబీఐ సమాధానమిచ్చింది. ఈ క్రమంలో జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్, టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు సహా ఈ కేసుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత సార్వత్రిక ఎన్నికల ముందును తమ ప్రచారం కోసం చాలా వాడుకున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కేసును దర్యాప్తు చేయిస్తామని చెప్పారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఎలాంటి పురోగతి లేదని పవన్ కల్యాణ్, కూటమి ప్రభుత్వంపై సుగాలి ప్రీతి తల్లి తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం ఈ కేసును సీబీఐకి అప్పగించడం గమనార్హం.

# ఏపీలో యువతకు సూపర్ న్యూస్ ఏకంగా లక్ష ఉద్యోగాలు, కీలక ప్రకటన



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో యువతకు మంత్రి నారా లోకేష్ తీపికబురు చెప్పారు. ఏకంగా లక్ష ఉద్యోగాలు రాబోతున్నాయన్నారు. కడప జిల్లా కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్‌కు మంచి భవిష్యత్తు ఉందని.. ఇక్కడికి పరిశ్రమలను తీసుకొచ్చి లక్ష మందికి ఉపాధి, ఉద్యోగాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. 'మంత్రి నారా లోకేష్ కడప జిల్లాలో పర్యటించారు. కమలాపురం నియోజకవర్గం కొప్పర్తి ఎలక్ట్రానిక్స్ మానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ లో ఎగ్జిక్యూటివ్ సెంటర్ భవనాన్ని ప్రారంభించాను. రూ.31.50 కోట్ల వ్యయంతో 6.30 ఎకరాల్లో 46,700 చదరపు గజాల విస్తీర్ణంలో ఈ భవనాన్ని నిర్మించారు. ఈ సెంటర్ లో కో-వర్కింగ్ స్పేస్, ఏపీఐఐసీ కార్యాలయం, బిజినెస్ సెంటర్ తో పాటు కన్వెన్షన్ సెంటర్, టెన్నిస్, బ్యాడ్మింటన్ కోర్ట్, పార్కింగ్ వంటి ఆధునిక సదుపాయాలు ఉన్నాయి' అని మంత్రి ట్వీట్ చేశారు.'కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్ నార్త్ బ్లాక్ లో ప్రముఖ రెడీమేడ్ దుస్తుల తయారీ కంపెనీ టెక్సానా మాన్యుఫాక్చరింగ్ నూతన యూనిట్‌ని కూడా మంత్రి లోకేష్ ప్రారంభించారు. అక్కడ మహిళా సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నాను. దేశంలో ప్రముఖ దుస్తుల తయారీ కంపెనీ అయిన టెక్స్ పోర్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ముంబై ప్రధాన కేంద్రంగా పనిచేస్తోంది. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడులో తన కార్యకలాపాలను కొనసాగిస్తోంది. ఏటా 1.7 కోట్లకు పైగా దుస్తులను ఉత్పత్తి చేస్తోంది. కొప్పర్తిలో తమ అనుబంధ సంస్థ టెక్సానా వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ద్వారా రూ.50 కోట్ల పెట్టుబడి పెట్టడంతో పాటు ప్రత్యక్షంగా 2,100 మందికి ఉద్యోగాలు కల్పించనుంది. కొప్పర్తికి పరిశ్రమలు తీసుకువచ్చే బాధ్యత తీసుకుంటాననన్నారు'.'కొప్పర్తి ఇండస్ట్రియల్ పార్క్ లో ప్రపంచ ప్రఖ్యాత ఎలక్ట్రానిక్స్, ఐటీ ఉత్పత్తుల తయారీ సంస్థ టెక్నోడోమ్ ఎల్ఈడీ టీవీ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ ను ప్రారంభించారు. ప్లాంట్ లోని లిక్విడ్ క్రిస్టల్ మాడ్యూల్(ఎల్ సీఎమ్) తయారీ విభాగాన్ని, ఫైనల్ అసెంబ్లింగ్ యూనిట్, క్వాలిటీ డిపార్ట్ మెంట్‌ను మంత్రి వీక్షించారు. టెక్నోడోమ్ సంస్థ రూ.121 కోట్ల పెట్టుబడి పెట్టడంతో పాటు 300 మందికి ఉద్యోగాలు కల్పించనుంది. టెక్నోడోమ్ సంస్థ తమ విస్తృత ప్రణాళికలో భాగంగా ఏటా 10 లక్షల టీవీలు, 10 లక్షల ఎల్ఈడి మానిటర్లు తయారు చేయడమే కాకుండా.. భవిష్యత్తులో ఫ్రిజ్‌లు, ఏసీలు, ఇతర గృహోపకరణాలను ఉత్పత్తి చేసేందుకు రూ.55 కోట్ల పెట్టుబడి పెట్టనుంది' అని తెలిపారు.ధోబీ ఘాట్‌లో చంద్రబాబు.. వారి సమస్యల్ని తెలుసుకున్న సీఎంఅంతేకాదు మంత్రి లోకేష్ కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం సీకె దిన్నె ఎంపీపీ స్కూల్ ఆవరణలో రూ.2కోట్లతో ఏర్పాటుచేసిన సెంట్రలైజ్డ్ అడ్వాన్స్ డ్ స్మార్ట్ కిచెన్ ను ప్రారంభించారు. కమలాపురం 2, జమ్మలమడుగు 2, కడపలో 1 స్మార్ట్ కిచెన్ ను వర్చువల్‌గా ప్రారంభించారు. అంటు కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రులో రూ.12కోట్ల రూసా నిధులతో నిర్మించిన ఆధునాతన ఆదర్శ డిగ్రీ కళాశాల భవనాలను ప్రారంభించారు. పిఎం ఉష పథకంలో భాగంగా నిర్మించిన అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ను కూడా ప్రారంభించారు.

# టీటీడీకి విద్యుత్ బస్సు విరాళం



**తిరుమల :** టీటీడీ కి బుధవారం విద్యుత్ బస్సు విరాళంగా అందింది. చెన్నైకు చెందిన స్విచ్ మొబిలిటీ ఆటోమోటివ్ లిమిటెడ్ సీఈవో గణేష్ మణి, చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ వెంకటరమణ్ రూ.1.33 కోట్ల విలువైన విద్యుత్ బస్సును అందజేశారు. ఈ మేరకు శ్రీవారి ఆలయం ఎదుట వాహనం తాళాలను అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ పేష్కార్ రామక్రిష్ణ, తిరుమల డీఐ వెంకటాద్రి నాయుడు తదితరులు పాల్గొన్నారు.శ్రీవారి దర్శనానికి 8 గంటల సమయంతిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు 11 కంపార్టుమెంట్లలో వేచి ఉండగా టోకెన్లు ఉన్న భక్తులకు 8 గంటల్లో సర్వదర్శణం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 64,925 మంది భక్తులు దర్శిం చుకోగా 21,338 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు మొక్కుల ద్వారా కానుకల వల్ల శ్రీవారి హుండీకి రూ. 3.90 కోట్లు ఆదాయం వచ్చిందని తెలిపారు.

# పౌరుషానికి ప్రతీక నందమూరి హరికృష్ణ.

**- సంచలనాలకు మారుపేరు పవన్ కల్యాణ్**

**- ఎమ్మెల్యే దగ్గుపాటి**

**- కేక్ కట్ చేసి సంబరాలు**



**అనంతపురం:** రాజకీయాలు, నిజ జీవితంలో పౌరుషానికి మారుపేరుగా బతికిన నాయకుడు నందమూరి హరికృష్ణ అని, సినిమాలు, రాజకీయాల్లో సంచలనాలకు మారుపేరుగా పవన్ కల్యాణ్ నిలిచారని ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ అన్నారు. మంగళవారం ఆర్అండ్‌బీ అతిథి గృహంలో మాజీ మంత్రి, నందమూరి హరికృష్ణ జయంతి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.కార్యక్రమానికి టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, ముఖ్యమంత్రి కార్యక్రమాల కో-ఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ, ఉమ్మడి అనంతపురం జిల్లా టీడీపీ పరిశీలకుడు కోవెలమూడి నాని, టీడీపీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బీవీ వెంకటరాముడుతో కలసి హరికృష్ణకు ఘనంగా నివాళి అర్పిం చారు. తర్వాత కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ... నందమూరి హరికృష్ణ ఎన్టీఆర్‌కు చైతన్య రథసారధిగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా, సినీ నటుడిగా, నిర్మాతగా రాణించారన్నారు.డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సినిమాల్లోకి వచ్చి ఉన్నత స్థానానికి ఎదిగారన్నారు. కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు పీఎల్ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీన రసింహులు, పరమేశ్వర్, కొండన్న, నాయకులు సుధాకర్ యా దవ్, ఫిరోజ్ అహ్మద్, సంగా తేజస్విని, ఈటె స్వామిదాస్, చేపల హరి, దళవాయి వెంకట నారాయణ, నెట్టెం బాలకృష్ణ, ఓంకా ర్‌రెడ్డి, మల్లికార్జున,ముస్తాక్,నాగభూషణ, నాగరాజు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్స్ దుకాణాల్లో పోలీసుల తనిఖీలు



**కర్నూలు :** ఎరువులు, పురుగుమందుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు చేసిన కర్నూలు పోలీసులు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే రైతులకు ఎరువులు విక్రయించాలని, ఎరువుల కృత్రిమ కొరత సృష్టించే వారిని ఉపేక్షించబోమని, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హెచ్చరించారు.జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎరువులు, పురుగు మందుల దుకాణాలు వాటికి అనుబంధంగా ఉన్న గోదాములను జిల్లా పోలీసు అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. కోడుమూరు మండలం, బైన్ దొడ్డి గ్రామానికి చెందిన బోయ చిన్న వీరన్నఇచ్చిన ఫిర్యాదు మేరకు కోడుమూరు పోలీసులు స్థానిక శ్రీ లక్ష్మీ ఫర్టి లైజర్ షాపును తనిఖీ చేసి ఎరువుల సంచులను, బిల్లు బుక్ లను పరిశీలించారు.ఎరువుల ధరలు ఎమ్మార్పీ ధర కంటే అధిక రేట్లకు విక్రయిస్తున్నారని కోడుమూరుకు చెందిన శ్రీ లక్ష్మీ ఫర్టి లైజర్ షాపు యజమాని పట్నం క్రిష్ణమూరి పై కోడుమూరు ఎస్సై ఎర్రిస్వామి చీటింగ్ కేసు నమోదు చేశారు.ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ .. ఇటీవల ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో జిల్లాలో ఎరువుల డిమాండ్ గణనీయంగా పెరగడంతో కొంతమంది వ్యాపారులు తమ స్వలాభం కోసం కృత్రిమ ఎరువుల కొరతను సృష్టించి రైతులను ఇబ్బందులకు గురిచేయవచ్చన్న అనుమానంతో, ముందస్తు చర్యలలో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించామన్నారు.

# నిరుద్యోగ యువతకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఉచిత శిక్షణ



**గుంటూరు:** ఉమ్మడి గుంటూరు జిల్లాలోని నిరుద్యోగ యువతకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలను అందించాలనే లక్ష్యంతో ప్రత్యేక నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ శిక్షణ కేంద్రం వివరాలను ప్రకటిస్తూ గుంటూరు లక్ష్మీపురంలోని ఎన్ఆర్ఐ కాలేజీ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజా, ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు, మాజీ ఎమ్మెల్సీలు అశోక్ బాబు, ఏ.ఎస్. రామకృష్ణ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఆలపాటి రాజా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం సుమారు 2.5 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తోందని, కానీ సరైన శిక్షణ లేకపోవడంతో మన యువత ఆ ఉద్యోగ అవకాశాలను వినియోగించుకోలేకపోతున్నారని పేర్కొన్నారు.యువతకు కేంద్ర ప్రభుత్వ పరీక్షల సరళి, సిలబస్‌పై అవగాహన కల్పించేందుకు ఈ శిక్షణ చేపట్టినట్లు ఆయన వివరించారు. మన యువత ప్రధానంగా డీఎస్సీ, పోలీస్ ఉద్యోగాల మీదే దృష్టిపెడుతున్నారని, కానీ కేంద్రంలో డిఫెన్స్, బ్యాంకింగ్, రెవెన్యూ, సాంకేతిక రంగాల్లో అనేక ఉద్యోగాలు ఉన్నాయని మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు పేర్కొన్నారు.కేవలం గుంటూరు వాసులకే..ఈ శిక్షణకు ఇంటర్మీడియట్ లేదా డిగ్రీ అర్హత ఉన్నవారికి వేర్వేరుగా శిక్షణ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అర్హత పరీక్ష ద్వారా విద్యార్థుల ఎంపిక జరిపి, ఆరు నెలల పాటు పూర్తిగా ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఈ అవకాశం ఉమ్మడి గుంటూరు జిల్లాలో నివసించే నిరుద్యోగులకు మాత్రమే ఉంటుందని తెలిపారు. సద్వినియోగం చేసుకోండిఎంపికైన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు అవసరమైన సబ్జెక్టులపై, ప్రాక్టీస్ టెస్టులు, మోడల్ పేపర్లు, మెంటార్ గైడెన్స్ వంటి అంశాల్లో శిక్షణ ఇస్తారు. ఈ శిక్షణను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి అని హితవు పలికారు. అలాగే విజయవాడలో కూడా త్వరలో శిక్షణ కేంద్రం ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని వెల్లడించారు.

# లేడీ డాన్‌పై మరో కేసు



**నెల్లూరు:** ఇటీవలే వార్తల్లో నిలుస్తున్న నెల్లూరు లేడీ డాన్ నిడిగుంట అరుణ మెడకు ఉచ్చు మరింత బిగుస్తోంది.. ఆమెపై వరస కేసులు నమోదవుతున్నాయి.. తాజాగా.. ఆమెపై మరో కేసు నమోదైంది. అన్నదమ్ముల ఆస్తివివాదంలో తలదూర్చి గన్‌తో తనను బెదిరించారని బాధితుడు శశికుమార్ఫిర్యాదు మేరకు నవాబుపేట పోలీసులు ఆమెపై కేసునమోదు చేశారు.అరుణ దందాలపై ఆమె అనుచరులు పల్లం వేణు, అంకిం రాజా, షేక్ అప్సర్, షేక్ మునీర్, మచ్చుకర్ల గణేష్, ఎలిషాలను కోవూరు సుధాకర్ రెడ్డి విచారించారు. అరుణతో కలిసి చేసిన నేరాలు బెదిరింపులు దందాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే సాయి అపార్ట్‌మెంట్‌లో ఓ ఫ్లాట్‌ను ఆక్రమించిన కేసులో అరుణతో పాటు మరో ఆరుగురిని అరెస్ట్ చేసి పోలీసులు రిమాండ్‌కి పంపించారు. కోర్టు14 రోజుల రిమాండ్విధించగా.. రేపటితో ముగి యనుంది.. దీంతో పోలీసులు మళ్లీ ఆమెను అదుపులోకి తీసుకుని విచారించే అవకాశం ఉంది.

# యాంటీ నక్సల్స్ ఆపరేషన్లలో జవాన్ల సాహసాలను సువర్ణాక్షరాలతో లిఖించాలి

**న్యూఢిల్లీ:** ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ లో భద్రతా బలగాల సాహసాలను కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా ప్రశంసించారు. నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్లలో భద్రతా బలగాల సాహసాలను చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించాలని ప్రశంసించారు. హెూం మంత్రి బుధవారంనాడు తన నివాసంలో సీఆర్‌పీఎఫ్, ఛత్తీస్‌గఢ్ పోలీసులు, డీఆర్‌జీ, కోబ్రా బెటాలియన్లను, వారి కుటుంబ సభ్యులను సన్మానించారు.అనంతరం అమిత్‌షా ఈ విషయాన్ని సోషల్ మీడియా 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్‌లో నక్సల్స్‌తో పోరాడిన సీఆర్‌పీఎఫ్, ఛత్తీస్‌గఢ్ పోలీసులు, డీఆర్‌జీ, కోబ్రా జవాన్లను వారి కుటుంబ సభ్యులతో సహా కలుసుకుని సన్మానించినట్టు ఆ పోస్ట్‌లో అమిత్‌షా తెలిపారు.యాంటి-నక్సల్ ఆపరేషన్లలో అతిపెద్దదైన కర్రెగుట్ట ఆపరేషన్ 19 రోజుల పాటు ఆగకుండా సాగిందని, సాహస జవాన్లు ఒక్కరుకూడా గాయకుండా 30 మందికి పైగా నక్సల్స్‌ను మట్టుబెట్టారని, నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్లలో బలగాల సాహసాలను చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించాలని అన్నారు.



ఫారెస్ట్‌లో నక్సల్స్‌తో పోరాడిన సీఆర్‌పీఎఫ్, ఛత్తీస్‌గఢ్ పోలీసులు, నక్సలైట్లు లొంగిపోవడం కానీ, పట్టుబడటం కానీ, తుదముట్టించేంత వరకూ కానీ మోదీ ప్రభుత్వం విశ్రాంతి తీసుకోరని, మోదీ నాయకత్వంలో నక్సల్స్ నుంచి దేశానికి విముక్తి కల్పిస్తామని చెప్పారు. యాంటీ నక్సల్స్ ఆపరేషన్ కారణంగా పశుపతినాథ్ నుంచి తిరుపతి ప్రాంతం వరకూ 6.5 కోట్ల మంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపామన్నారు. ఈ ఆపరేషన్లలో గాయపడిన భద్రతా బలగాల జీవితాలు సాఫీగా సాగేందుకు మోదీ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని చెప్పారు. 2026 మార్చి 31వ తేదీ నాటికి దేశానికి నక్సలిజం నుంచి విముక్తి కల్గిస్తామని అమిత్‌షా పేర్కొన్నారు. భద్రతా బలగాల సన్మానానికి ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి, ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ కూడా హాజరయ్యారు.

# మాకు 20 అసెంబ్లీ సీట్లు ఇవ్వాలి - బిహార్ ఎన్నికల వేళ మాంఝీ ప్రకటన



**బిహార్:** బిహార్‌లో రెండు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే అధికార, ప్రతిపక్షాలు ప్రచారాలను మొదలుపెట్టేశాయి. అయితే రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ లేదా మహాఘట్?బంధన్ ఇంకా సీట్ల పంపకాన్ని ప్రకటించలేదు. సెప్టెంబర్?లో ఎన్డీఏ ముఖ్యమైన సమావేశం జరగనుండగా, అది అయ్యాక ఆ కూటమిలో సీట్ల పంపకంపై ఒప్పందం ఖరారు అవుతుందని సమచారం.అయితే ఇప్పుడు కేంద్రమంత్రి, హిందుస్థానీ అవామ్ మోర్చా (హెచ్ఏఎం) అధ్యక్షుడు జితన్ రామ్ మాంఝీ సీట్ల పంపకంపై చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. తమ పార్టీకి 20 సీట్లు ఇవ్వాలని తాజాగా డిమాండ్ చేశారు. కూటమిలో పార్టీలకు సానుభూతి ఉంటే తమ డిమాండ్ కచ్చితంగా నెరువేరుతుందని తెలిపారు. తాము గుర్తింపు పొందిన పార్టీ హెూదాను పొందాలని కోరుకుంటున్నామని తెలిపారు. 20 సీట్లు ఎలా అయినా అవసరం!అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో 20 సీట్లు ఎలా అయినా అవసరమని చెప్పారు. మిత్రపక్షాలకు తమ పార్టీ గుర్తింపు పొందడానికి సానుభూతి ఉంటే, కచ్చితంగా 20 సీట్లు ఇస్తారని వ్యాఖ్యానించారు. ఇది సామాన్య ప్రజల డిమాండ్ అని కూడా చెప్పారు. అయితే దిల్లీలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా సమక్షంలో జరిగిన బిహార్?కు సంబంధించి ఓ ముఖ్యమైన సమావేశానికి ముందు మాంఝీ ఆ ప్రకటన చేయడం గమనార్హం.సమావేశానికి ముందే!బుధవారం మధ్యాహ్నం జరిగిన ఆ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు దిలీప్ జైస్వాల్, ఇద్దరు డిప్యూటీ సీఎంలు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా పాల్గొన్నారు. ప్రధాన కార్యదర్శి భిఖుభాయ్ దల్సానియా, నాగేంద్ర నాథ్ కూడా హాజరయ్యారు. అయితే సెప్టెంబర్?లోనే సీట్ల పంపకంపై ఎన్డీఏ సమావేశం నిర్వహించనుంది. కాబట్టి నేటి సమావేశం చాలా ముఖ్యమైనదిగా పరిగణిస్తుండగా, మాంఝీ ప్రకటన చేశారు.ప్రస్తుతం ఎన్డీఏలో సీట్ల పంపకంపై ఏ ఫార్ములాపై కూడా ఏకాభిప్రాయం లేదు. ఎందుకంటే వివిధ పార్టీలు వేర్వేరు వాదనలు వినిపిస్తున్నాయి. సీఎం నీతీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీయూ ఎట్టి పరిస్థితుల్లోనూ 100 కంటే ఎక్కువ సీట్లపై పోటీ చేయడానికి సిద్ధంగా ఉందని తెలుస్తోంది. చిరాగ్ పాస్?వాన్ 43 సీట్లను కోరుకుంటున్నారని సమాచారం. ఉపేంద్ర కుష్వాహా కూడా 15-20 సీట్లు జితన్ రామ్ మాంఝీ ఇప్పుడు 20 సీట్లు డిమాండ్ చేస్తున్నార్ను.

# కర్ణాటక కాంగ్రెస్‌లో మరోసారి ముసలం సిద్ధరామయ్య, డీకే వర్గీయుల మాటల యుద్ధం

**కర్ణాటక :** కాంగ్రెస్ లో మరోసారి ముసలం మొదలైంది. పదవుల పంచాయితీ మళ్లీ మొదటికొచ్చింది. అధికారంలోకి రాగానే సీఎం పదవి కోసం డీకే శివకుమార్ సిద్ధరామయ్య తలపడగా మరోసారి అత్యున్నత పదవి కోసం కాంగ్రెస్‌లో కుమ్ములాటలు జోరందుకున్నాయి. సీఎం పదవి నుంచి సిద్ధరామయ్యని తప్పించి ఆ స్థానంలో డిప్యూటీ సీఎంగా ఉన్న డీకే శివకుమార్‌ను కూర్చోబెట్టాలంటూ మెజారిటీ ఎమ్మెల్యేలు గత కొంతకాలంగా డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ వివాదం వేళ డీకే శివకుమార్ బీజేపీలో చేరబోతున్నారన్న ప్రచారం జోరందుకుంది. ఇప్పుడు తాజాగా మరో ట్విస్ట్ చోటు చేసుకుంది.డీకే, సిద్ధరామయ్య వర్గీయులు పరస్పరం విమర్శలు చేసుకుంటున్నారు. ఒకరిపై ఒకరు మాటల యుద్ధానికి దిగుతున్నారు. ఈ క్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు బీజేపీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు అని బహిరంగంగానే వ్యాఖ్యలు చేస్తున్నారు. మాజీ మంత్రి కేఎన్ రాజన్న బీజేపీలో చేరబోతున్నారంటూ ఎమ్మెల్యే హెచ్‌సీ బాలకృష్ణ ఇటీవలే కీలక



వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. రాజన్న రాష్ట్ర సహకార మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. రాహుల్ గాంధీ ఓట్ల చోరీ ఆరోపణలపై వ్యతిరేక గళం వినిపించడంతోనే ఆయనను గత నెల పదవి నుంచి తప్పించారు.ఈ నేపథ్యంలో తన తండ్రి రాజన్న పార్టీ మారుతున్నారని ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్సీ, మాజీ మంత్రి తనయుడు రాజేంద్ర రాజన్న తీవ్రంగా స్పందించారు. బీజేపీలో చేరే బృందంలో బాలకృష్ణ ఉన్నారంటూ ఆరోపించారు. సీఎం పదవి కోసం పాకులాడుతున్న నేత (డీకే శివకుమార్‌ను ఉద్దేశించి) వెంట వెళ్లబోతున్నారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తన తండ్రికి వ్యతిరేకంగా కుట్రలు పన్నుతు న్నారంటూ డీకే పేరును ప్రస్తావించకుండా విమర్శలు చేశారు. తాము సీఎం సిద్ధరామయ్యకు సన్నిహితులం కాబట్టే ఇలా చేస్తున్నారని మండిపడ్డారు. తన తండ్రి పదవి పోవడం వెనుక రహస్య హస్తం ఉందంటూ ఆరోపణలు గుప్పించారు. ఇలా సిద్ధరామయ్య, డీకే వర్గీయులు ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకోవడం కాంగ్రెస్‌లో మరోసారి అలజడి మొదలైంది.

# పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన టీఆర్ఎఫ్‌కు నిధులు అందించినది వీరే



**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది టూరిస్టుల ప్రాణాలు తీసిన లష్కరే ముసుగు సంస్థ 'ది రెసిస్టెంట్ ఫ్రంట్'కు ఏయే దేశాల నుంచి నిధులు అందుతున్నాయనే కీలక వివరాలను ఎన్ఐఏ తాజాగా వెలికితీసింది. పాకిస్థాన్, గల్ఫ్, మలేసియా నుంచి టీఆర్ఎఫ్‌కు నిధులు అందినట్టు ఎన్ఐఏ గుర్తించింది.లష్కరే తొయిబా ముసుగు సంస్థగా టీఆర్ఎఫ్ ఉగ్రసంస్థను పాకిస్థాన్ ఏర్పాటు చేసింది. దీనిని జమ్మూకశ్మీర్‌లో వేళ్లూనుకునేలా చేసి స్థానిక సంస్థగా ప్రాజెక్ట్ చేసింది. తద్వారా జమ్మూకశ్మీర్‌లో ఉగ్రదాడులు కొనసాగించడం, ఫైనాన్సియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్) స్క్రూటినీలోకి రాకుండా చూసుకోవడం పాక్ వ్యూహంగా ఉన్నట్టు ఎన్ఐఏ పేర్కొంది.పహల్గాం ఉగ్రదాడి అనంతరం టీఆర్ఎఫ్ ఆపరేషన్‌పై ఎన్ఐఏ దర్యాప్తును వేగవంతం చేసింది. ఈ క్రమంలో ముఖ్యంగా మలేసియా, గల్ఫ్ దేశాల నుంచి టీఆర్ఎఫ్‌కు నిధులు అందినట్టు గుర్తించింది. ఇందుకోసం 463 ఫోన్ కాల్స్‌ను విశ్లేషించింది.

# కేంద్ర సంచలన నిర్ణయం ఆ దేశాల నుండి వచ్చినవారికి వీసా లేకుండా భారత్‌లోకి అనుమతి

**న్యూ ఢిల్లీ :** కేంద్ర ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. మతపరమైన హింస నుండి తప్పించుకోవడానికి డిసెంబర్ 31, 2024 వరకు పొరుగు దేశాల నుంచి వచ్చిన వారికి ఊరట. ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, పాకిస్తాన్ నుండి భారతదేశానికి వచ్చిన హిందూ, సిక్కు, బౌద్ధ, జైన, పార్సీ మరియు క్రైస్తవ వర్గాల సభ్యులకు పాస్‌పోర్ట్ లేదా ఇతర ప్రయాణ పత్రాలు లేకుండా దేశంలో ఉండటానికి అనుమతి ఉంటుందని కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ తెలిపింది.గత సంవత్సరం అమలు చేసిన పౌరసత్వ (సవరణ) చట్టం ప్రకారం , 2014 డిసెంబర్ 31న లేదా అంతకు ముందు భారతదేశానికి వచ్చినవారికి అవకాశం కల్పిస్తున్నట్లు హెూంశాఖ తెలిపింది. హింసించబడిన మైనారిటీలకు భారత పౌరసత్వం మంజూరు చేయడం జరుగుతుందని వార్తా సంస్థ %ఆ×% తెలిపింది. ఇటీవల అమలు చేసిన ఇమ్మిగ్రేషన్, విదేశీయుల (పౌరసత్వం) చట్టం, 2025 కింద జారీ చేసిన ఈ ముఖ్యమైన ఉత్తర్వు, 2014 తర్వాత భారతదేశానికి వచ్చి తమ భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతున్న పెద్ద సంఖ్యలో ప్రజలకు, ముఖ్యంగా పాకిస్తాన్ నుండి హిందువులకు ఉపశమనం కలిగిస్తుంది.హెూం మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, "ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, పాకిస్తాన్ నుండి వచ్చిన మైనారిటీ వర్గాలు హిందువులు,



సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు, క్రైస్తవులు %-% మతపరమైన హింస లేదా దాని భయం కారణంగా భారతదేశంలో ఆశ్రయం పొందవలసి వచ్చింది. డిసెంబర్ 31, 2024న లేదా అంతకు ముందు చెల్లుబాటు అయ్యే పత్రాలు లేకుండా దేశంలోకి ప్రవేశించారు. వారికి చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్, వీసా కలిగి ఉండాలనే నియమం నుండి మినహాయింపు ఉంటుంది." అని కేంద్ర హెూంమంత్రిత్వ శాఖ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది.నేపాల్, భూటాన్ పౌరులు భారతదేశానికి ప్రయాణించడానికి లేదా అక్కడ ఉండటానికి పాస్‌పోర్ట్, వీసా అవసరం లేదని, వారు సరిహద్దు గుండా భారతదేశంలోకి ప్రవేశించవచ్చని ఈ ఉత్తర్వు స్పష్టం చేస్తుంది. ఈ వ్యవస్థ మునుపటిలాగే కొనసాగుతుంది. అయితే, నేపాలీ లేదా భూటాన్ పౌరుడు చైనా, మకావు, హాంకాంగ్ లేదా పాకిస్తాన్ నుండి భారతదేశానికి వస్తే, అతనికి చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్ ఉండటం తప్పనిసరిగా పేర్కొంది.అదేవిధంగా, భారత పౌరులకు నేపాల్ లేదా భూటాన్ సరిహద్దు గుండా భారతదేశానికి ప్రయాణించడానికి, తిరిగి రావడానికి పాస్‌పోర్ట్ లేదా వీసా అవసరం లేదు. కానీ వారు నేపాల్ లేదా భూటాన్ కాకుండా చైనా, మకావు, హాంకాంగ్, పాకిస్తాన్ సహా ఇతర దేశాల నుండి భారతదేశానికి తిరిగి వస్తే, వారు చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్‌ను చూపించాల్సి ఉంటుంది. అదే సమయంలో, భారతదేశంలోకి విధుల్లోకి ప్రవేశించే లేదా బయలుదేరే భారత సైన్యం, నేవీ, వైమానిక దళ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వ రవాణాతో ప్రయాణిస్తుంటే పాస్‌పోర్ట్ లేదా వీసా అవసరం లేదు.

# పౌరసత్వ నిబంధనల సడలింపు పాక్, బంగ్లా, అఫ్ఘాన్ శరణార్థులకు ఊరట





**న్యూఢిల్లీ:** పౌరసత్వ నిబంధనలను సడలిస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్ఘనిస్థాన్ నుంచి వచ్చి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న మైనారిటీలకు ఊరట కల్పించింది. 2024 డిసెంబర్ 31 లోపు వివిధ కారణాలతో భారత్‌కు వచ్చిన హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీ శరణార్థుల వద్ద పాస్‌పోర్ట్, ఇతర పత్రాలు లేకున్నా భారత్‌లో ఉండేదుకు అనుమతిస్తున్నట్టు కేంద్ర హెూం శాఖ తెలిపింది. అయితే గత ఏడాది అమల్లోకి వచ్చిన పౌరసత్వ సవరణ చట్టం ప్రకారం 2014, డిసెంబర్ 31 కంటే ముందు పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్ఘాన్ నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థులకు మాత్రమే భారత పౌరసత్వం కల్పించనున్నట్టు వెల్లడించింది.ఇమిగ్రేషన్ అండ్ ఫారెనర్స్ యాక్ట్-2025 కింద ఈ తాజా చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర హెూం శాఖ తాజా ఉత్తర్వుల్లో పేర్కొంది. దీంతో పాకిస్థాన్‌లో మతపరమైన హింస కారణంగా భయంతో 2024 డిసెంబర్ 31వ తేదీలోపు భారత్‌ను ఆశ్రయించిన ముస్లిమేతర శరణార్థులకు ఎంతో ఊరట కలుగుతుంది. వీరు చెల్లుబాటయ్యే పత్రాలు లేకపోయినా భారత్‌లో నివసించవచ్చు.

# అపార్థం చేసుకున్నానన్న మహిళ. అత్యాచార కేసులో నిర్దోషిగా వ్యక్తి విడుదల



**కోల్‌కతా:** అపార్థం కారణంగా అత్యాచారం జరిగినట్లుగా ఫిర్యాదు చేసినట్లు కోర్టుకు మహిళ తెలిపింది. అతడితో తనకు శారీరక సంబంధం ఉన్నట్లు చెప్పింది. దీంతో ఈ కేసులో అరెస్టై 51 రోజులు జైలులో ఉన్న వ్యక్తి నిర్దోషిగా విడుదలయ్యాడు. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఈ సంఘటన జరిగింది. 2017 నుంచి మహిళకు ఒక వ్యక్తితో పరిచయం ఏర్పడింది. పెళ్లి చేసుకుంటానని అతడు హామీ ఇచ్చాడు. ఈ నేపథ్యంలో కోల్‌కతాలోని సాల్ట్ లేక్ ప్రాంతంలోని హెూటల్‌లో వారిద్దరూ ఒకరాత్రి గడిపారు. ఈ సందర్భంగా శారీరకంగా కలిశారు.కాగా, ఆ పెళ్లి ఆ వ్యక్తి అన్నట్లు మహిళ ఆరోపించింది. అనంతరం అక్కడి నుంచి అతడు పారిపోయాడని తెలిఎ ంది. తనపై అత్యాచారం చేశాడని ఆ వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో 2020 నవం బర్ 25న ఆ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. 2021 జనవరి 14న కోర్టు బెయిల్ మంజూరు చేసే వరకు 51 రోజుల పాటు జైలులో ఉన్నాడు. తాను నిర్దోషినని కోర్టులో వాదించాడు.మరోవైపు కోల్‌కతాలోని ఫాస్ట్ ట్రాక్ 2వ కోర్టు ఈ కేసుపై విచారణ జరిపింది. అయితే ఆ వ్యక్తితో శారీరక సంబంధం ఉన్నట్లు ఆ మహిళ కోర్టుకు తెలిపింది. కొంత అపార్థం కారణంగా అతడిపై ఫిర్యాదు చేసినట్లు చెప్పింది. ఫిర్యాదు లేఖను తన స్నేహితురాలు రాసిందని, అందులోని విషయాలు తెలియకు ఇద్దరి ఏకాభిప్రాయంతో వారి మధ్య లైంగిక సంబంధం ఏర్పడినట్లు కోర్టు భావించింది. అత్యాచారం, మోసం సెక్షన్ల కింద ఆ వ్యక్తిపై మోపిన అభియోగాలను నిరూపించడంలో ప్రాసిక్యూషన్ విఫలమైనట్లు కోర్టు పేర్కొంది. దీంతో ఆ వ్యక్తిని నిర్దోషిగా విడుదల చేసింది. ఆగస్ట్ 28న ఈ మేరకు తీర్పు ఇచ్చింది.ండానే తాను సంతకం చేసినట్లు పేర్కొంది. తనకు మరేమీ గుర్తులేదని కోర్టుకు వెల్లడించింది.

# ఉత్తరాదిన వర్ష బీభత్సం- డ్యాం కూలి ముగ్గురు, కొండచరియలు విరిగి ఆరుగురు మృతి

**హిమాచల్ ప్రదేశ్ :** ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఆకస్మిక వరదలు కారణంగా పలు ప్రాంతాలు జలమయమ య్యాయి. హిమాచల్ ప్రదేశ్‌లో అకస్మాత్తుగా కొండయచరియలు విరిగిపడి ఆరుగురు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్‌లోనూ ఆకస్మిక వరదలు కారణంగా నలుగురు మరణించగా, ముగ్గురు గల్లంతయ్యారు. ఇక జమ్ముకశ్మీర్?లోనూ భారీ వర్షాలు కారణంగా నదులు పొంగిపొర్లుతున్నాయి. నీటి మట్టాలు పెరగడం వల్ల అనేక ఇళ్లు నీట మునిగాయి. దిల్లీలోని యమునా నది ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తుండటంతో సమీపంలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మరోవైపు వరద బాధిత రాష్ట్రాలకు ప్రత్యేక సహాయ ప్యాకేజీని ప్రకటించాలని లోక్‌సభ విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.హిమాచల్‌లో విరిగిపడిన కొండచరియలు కుండపోత వర్షాలు కారణంగా మండి జిల్లా సుందర్?నగర్ పట్టణంలో మంగళవారం సాయంత్రం కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో రెండు ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయి. ఈ ఘటనలో ఇప్పటివరకు ఆరుగురు మృతి చెందారు. ఈ విషయం గురించి సమాచారం అందుకున్న భారత్? సైన్యం, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న ఒక మహిళ, ఓ బాలికను రక్షించి ఆస్పత్రికి తరలించారు. కానీ చికిత్స పొందుతూ మరణించారు. శిథిలాల



కిందే ఇంకా కొంతమంది ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. సమీపంలోని 15 ఏళ్లను ఖాళీ చేయించినట్లు పోలీసులు తెలిపారు.ఛత్తీస్‌గఢ్‌లో నలుగురు మృతి మరోవైపు ఛత్తీస్?గఢ్ రాష్ట్రంలోని బలరాంపుర్?లో ఆనకట్ట కూలిపోవడంతో ఆకస్మిక వరదలు సంభవించాయి. దీంతో నలుగురు ప్రాణాలు కోల్పోగా, ముగ్గురు గల్లంతయ్యారు. 1980లో నిర్మించిన ఈ ఆనకట్ట మంగళవారం రాత్రి కూలిపోవడం వల్ల వరద నీరు సమీపంలోని ఇళ్లు, పంటల పొలాల్లోకి ప్రవేశించాయి. మిగిలిన వారి కోసం రెస్క్యూ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టింది.ఉప్పొంగుతున్న నదులు జమ్ముకశ్మీర్‌లోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. నదుల నీటి మట్టం కూడా గణనీయంగా పెరిగింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు పలు జిల్లాలకు వరదలు ముంచెత్తాయి. ఈ వర్షాలు కారణంగా కొండ ఉందని అధికారులు హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంటిలో నుంచి ఎవరు బయటకు రావొద్దని సూచించారు. ప్రభావిత ప్రాంతాల్లో పాఠశాలకు సెలవు ప్రకటించారు. ప్రస్తుతం పరిస్థితులపై సమీక్షించేందుకు సీఎం ఒమర్ అబ్దుల్లా ఓ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేరారు. తక్షణ సహాయం అందించాలని అధికారులకు ఆదేశించారు. అధికారుల సలహాలను పాటిస్తూ సురక్షితంగా ఉండాలని ప్రజలకు సూచిం చారు.దిల్లీలోని యమునా నది ప్రమాదసురక్షిత ప్రాంతాలకు ప్రజలుదిల్లీలో కురుస్తున్న భారీ వర్షాలకు బుధవారం కూడా యమునా నది ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తుంది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నీట మట్టం పెరుగుతోంది. సమీపంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. సెప్టెంబర్ 7వ తేదీ వరకు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

# అవినీతి కారణంగా బిఆర్ఎస్ అంతర్ధానం!

బిఆర్ఎస్‌లో అవినీతి ఉందని, పాలనను అడ్డంపెట్టుకుని అందరూ బాగా సంపాదించారని కవిత వ్యాఖ్యల వల్ల మరింత స్పష్టం అయ్యింది. హరీష్ రావు, సంతోష్ రావులు బాగా సంపాదించారని కవితే స్వయంగా ఆరోపిస్తున్నారు. వారే మీడియాను ఆడిస్తున్నారని కూడా చెప్పారు. కెసిఆర్ కుటుంబాన్ని విచ్ఛిన్నం చేయడమే వారి లక్ష్యం అని కూడా ఆమె చెప్పారు. మొత్తంగా ఇదంతా బిఆర్ఎస్‌లో అంతర్గత సమస్యలకు కారణంగా చూడాలి. అన్నింటికీ మించి కెసిఆర్ కేవలం ఫామ్‌హౌజ్‌కే పరిమితంకావడం, అధికారం పోగానే ప్రజల్లోకి రాకపోవడం వల్ల పార్టీ పతనానికి చేరిందని చెప్పాలి. అధికారం ఉండగా అవినీతిలో మునిగారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను కాలరాశారు. అధికారం, డబ్బుతో విర్రవీగారు. తాను అచేతనంగా మారడంతో సమస్యలు వస్తున్నాయని ఇప్పుడు కెసిఆర్ గుర్తించడం లేదు. తాను కట్టిన కాళేశ్వరం సకల సమస్యలకు సమాధానమని చెప్పిన నేత, దానిని ఎదుర్కొనేందుకు ముందుకు రాలేదు. అసెంబ్లీకి ముఖం చాటేశారు. ఇదంతా కేవంల ఏడాదిన్నరలో పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయే దశకు చేరుకోవడానికి కేవలం కెసిఆర్ స్వయంకృతం తప్ప మరోటి కాదు. నాయకుడు అన్న వాడు ఎప్పుడూ ఉత్సాహంగా ముందుకు సాగాలి. అవినీతిని ఎదుర్కోవాలి. అధికారం ఉంటే అనుభవించవమే కాదు...అవమానాలు వచ్చినా ధైర్యంగా నిలబడాలి. అప్పుడే నేతగా ప్రజలు గుర్తిస్తారు. కవిత వ్యవహారంతోఇప్పుడు బిఆర్ఎస్ అవినీతి పతాక స్థాయిలో కనిపిస్తోంది. అనేక పథకాల ద్వారా పార్టీలో ఉన్నవారు ఎంతగా సంపాదించారో ప్రజలకు అర్థం అయ్యింది. ప్రాంతీయ పార్టీలు అన్నీ తట్టుకుని నిలబడగలగాలంటే నేత అన్నవాడు గట్టిగా ఉండాలి. కానీ కెసిఆర్ తనకు నచ్చిన విధంగా ఉంటూ వచ్చాడు. అధికారం ఉన్నప్పుడు నడిచింది. కానీ ఇప్పుడు నడవదు. అందుకే బిఆర్ఎస్ మనుగడ అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా మూడు దశాబ్దాల క్రితం ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబునాయుడు ఇంకా అదే ఉత్సాహంతో ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తనను జైలులో వేసినా గట్టిగా నిలబడి కొట్లాడాడు. పార్టీలో కార్యకర్తలకు, నేతలకు ధైర్యం ఇచ్చాడు. తరిగి పార్టీని అధికారంలోకి తీసుకుని వచ్చే వరకు విశ్రమించలేదు. ఇది చంద్రబాబు పట్టుదలకు తార్కాణంగా చూడాలి. చంద్రబాబుతో పోలిస్తే వయసులో చిన్నవాడైనా కెసిఆర్ అంతగా ఏనాడూ నిలబడలేకపోయారు. ఇకపోతే ప్రాంతీయ పార్టీలు కేంద్రంలో ఏ పార్టీతో సంబంధాలు పెట్టుకున్నాయన్నది ప్రధానం కాదు. అవసరార్థం అది కామన్‌గా జరుగుతూనే ఉంటుంది. కాదనుకుంటే వదిలేస్తుంటారు. చంద్రబాబులాగా కరుణానిధి, మమతా బెనర్జీ, జయలలిత కూడా బీజేపీతో నూ కాంగ్రెస్ తోనూ సంబంధాలు ఏర్పర్చుకున్నవారే. అయినా వారు తమ అస్తిత్వాన్ని పణంగా పెట్టి రాజకీయం నెరప లేదు. వారు ప్రజల్లో ఉంటూనే రాజకీయం చేశారు. ఏది జరిగినా ఓటమిని అంత సులభంగా అంగీకరించే వారు కారు. పట్టుబట్టి మళ్లీ గెలవడానికి సర్వశక్తులు ఒడ్డేవారు. ఆ తెగువ కేసీఆర్‌లో కనిపించడం లేదు. ప్రజలకు అసవరమైతే వారే ఓటేస్తారని భావించే రకంగా కెసిఆర్ ఉంటున్నారు. అందుకే ఆయన పార్టీ




అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడ్డ లక్ష్యాలకు, ఆశయాలకూ దూరం కావడంతో పాటు, కెసిఆర్ నేల విడిచి సాము చేయడం వల్ల పార్టీ ఈ దుస్థితిని ఎదుర్కొంటుందన్నది ముమ్మాటికి నిజం. కవితను బయటకు పంపడం ద్వారా ఓ రకంగా పార్టీకి మరిన్ని సంక్షోభాలు తెచ్చుకున్న ట్లుగానే గుర్తించాలి. అలాగే పార్టీ అవినీతి పాలన చేసిందన్న వాదనకు కవిత వ్యాఖ్యలు బలం చేకూర్చాయి. హరీష్ రావు, సంతోష్‌లపై అవినీతి మరకలు వేసినా అవి నేరుగా కెసిఆర్‌కే తాకాయని గుర్తించాలి. ప్రాంతీయ నాయకులకున్న స్థిరత్వం, లక్ష్యశుద్ధి, ప్రజాస్వామ్య స్ఫూర్తి కేసీఆర్ దగ్గర లేకపోవడం కూడా ఇందుకు కారణంగా చూడాలి. అధికారం వస్తే అనుభవించండ లేకుంటే వదిలేయడం అన్న తార్కిక ధోరణిలో కెసిఆర్ ఉండడం కూడా పార్టీ పతనానికి కారణంగా చూడాలి. తెలంగాణ ప్రజల్లో, ముఖ్యంగా సామాజికంగా బలహీనవర్గాల్లో ఆకాంక్షలు పెరిగిపోయిన క్రమంలో జయశంకర్, కోదండరాం వంటి అనేక మంది నేతలు నిర్మించిన ఉద్యమం ఆయన రాజకీయంగా బలపడేం దుకు తోడ్పడింది. కానీ దానిని ఆయన గుర్తించలేదు. జయశంకర్ సార్ ఎన్ని అవమానాలు ఎదురైనా ఓర్మితో భరించారు. ఇక కోదండరామ్‌తో పాటు అనేకమంది ఉద్యమకారులను కెసిఆర్ మెడపట్టి గెంటేశారు. అసోంలో అస్సాం గణపరిషత్ కూడా ఇలాగే పతనం అయ్యింది. ప్రాంతీయ పార్టీల్లో వారసులు ఉండడం, తండ్రి తరవాత వారు పెత్తనం చేయడం సహజం. మమతా బెనర్జీకి కూడా మేనల్లుడు వారసుడిలా వెన్నంటి ఉన్నారు. కాని ఆ పార్టీలేవీ వారసుల మూలంగా అంతర్గత సంక్షోభంలో చిక్కుకోలేదు. ములాయం, లాలూప్రసాద్, కరుణానిధి, శిబూ సోరెన్‌ల వారసులే ఆ తర్వాత ముఖ్యమంత్రులయ్యారు. పైగా వారి బంధువులు కూడా పార్టీల్లో, పదవుల్లో కీలక స్థానాలు పోషించారు. జయలలిత ఉన్నప్పుడు నెచ్చెలి శశికళ పెత్తనం చేశారు. కానీ పార్టీని దెబ్బతీయలేదు. కాంగ్రెస్‌లో కూడా రాహుల్, ప్రియాంక ఎంత సన్నిహితంగా, ఎవరి బాధ్యతలు వారు నెరవేరుస్తూ, అధికారం కోసం చెమటోడుస్తున్నారు. కానీ బీఆర్ఎస్ కుటుంబసభ్యుల వల్ల దెబ్బతింటున్నదని గట్టిగా చెప్పానికి కవిత సస్పెన్షన్ కారణంగా చూడాలి. కేసీఆర్ పార్టీని గాలికి వదిలేయడం, ప్రజల్లోకి రాకపోవడం, చుట్కోటరీల ప్రభావానికి లోను కావడం వల్ల కవితను దూరం చేసుకోవడంతో పాటు, ఇంటిగుట్టును రోడ్డున పడేసుకున్నారు. కెసిఆర్ అప్రమత్తంగా, జాగ్రత్తగా లేకపోవడం వల్ల, సరైన మార్గదర్శకత్వం అందించపోవడం వల్ల, ఎవరి పాత్ర ఏంటన్నది నిర్దేశించకపోవడం వల్ల ఇప్పుడు కోలుకోలేని దెబ్బతిన్నారనే చెప్పాలి. కెసిఆర్ విషయాన్ని గ్రహించరు...ఎవరైనా ఏమైనా చెబితే అర్థం చేసుకోరు. దేశ రాజకీయాల్లో చక్రం తిప్పగలనని ఆశించిన కెసిఆర్ అలా ప్రచారం చేసుకున్న తీరు కూడా ఆయనలోని నాయకత్వ లోపాన్ని ఎత్తి చూపింది. ఫాంహౌజ్‌లో ఉంటూ పూర్తిగా జాతీయ రాజకీయాలపై దృష్టి సారించడం సాధ్యం కాదని తెలుసుకోలేదు. ఇంటిని చక్కదిద్దుకోలేక ఇప్పుడు ప్రజల్లో అభాసు పాలయ్యారు. ఇంటిగుట్టును బయటపెట్టుకున్నారు. కాళేశ్వరం తదితర ప్రాజెక్టుల్లో అవినీతిపై విచారణ జరుగుతున్న వేళ దానిని ఎదుర్కోవడంలో పూర్తిగా విఫలం కావడం కూడా కెసిఆర్ నాయకత్వ లోపానికి నిదర్శనంగా చూడాలి. అలాగే తనచుట్టూ రాజకీయంగా ఆలోచనలు చేసి చెప్పే అనుభవజ్ఞులను దూరం చేసుకున్నారు. కేవలం అధికారం, డబ్బు సంపాదన మత్తులో తెలంగాణను ఆగం చేసిన పార్టీగా బిఆర్ఎస్ మిగిలిపోయింది. త్వరలో అంతర్ధానం అయినా ఆశ్చర్యం లేదు.

# నా ఆరోగ్యం బాగానే ఉంది..

**పుకార్లను నమ్మకండి..**

**మీడియా ముందు ప్రత్యక్షమైన ట్రంప్**



**న్యూయార్క్,సెప్టెంబర్3:** ట్రంప్ ఆరోగ్యంగా లేరంటూ అమెరికా అధ్యక్షుడు అనారోగ్యంగా ఉన్నారని సోషల్‌మీడియాలో ఇటీవల రకరకాల ప్రచారాలు జరిగాయి. కొద్దిరోజులుగా ట్రంప్ బహిరంగంగా కనిపించకుండా ఉండటంతో తీవ్ర సందేహాలు, అనుమానాలు వ్యక్తమయ్యాయయి. పైగా ఆయన కుడిచేతిపై గాయాలతో కనిపించడం ఈ అనుమానాలను మరింత పెంచింది. వీటన్నింటిపై తాజాగా ట్రంప్ స్పందించారు. తాజాగా ఓవల్ ఆఫీసులో మీడియా ముందుకొచ్చిన ఆయన.. వాటన్నింటినీ ఫేక్ న్యూస్ అని ఆయన కొట్టిపారేశారు. చాలా రోజుల తర్వాత మంగళవారం నాడు మీడియా ముందుకు వచ్చిన ట్రంప్‌ను కొంతమంది రిపోర్టర్లు ఆయన ఆరోగ్యంపై ప్రశ్నించారు. ' మీరు చనిపోయారని సోషల్‌మీడియాలో వార్తలు వచ్చాయి.' వాటి గురించి తెలుసా అని అడిగారు. దీనికి ట్రంప్ స్పందిస్తూ.. అవునా, నేను చనిపోయానని వార్తలు వస్తున్నాయా నాకు తెలియదు అంటూ వ్యంగ్యంగా బదులిచ్చారు. అవన్నీ వట్టి పుకార్లే అని అని గుర్తించారుగా అని సమాధానం ఇచ్చారు. ఈ వీకెండ్‌లో చాలా ఆరోగ్యంగా ఉన్నానని, వర్జీనియా గోల్ఫ్ క్లబ్‌లో గోల్ఫ్ ఆడానని చెప్పారు. అంతేకాదు 'ట్రూత్' సోషల్‌లో శనివారం నుంచి సోమవారం వరకు 90కి పైగా పోస్టులు కూడా చేశానని వివరించారు. రెండు రోజుల పాటు– తాను ఎలాంటి మీటింగ్‌లు పెట్టలేదని.. అందుకే ఇలాంటి వదంతులు వచ్చాయని పేర్కొన్నారు. గత వారంలో చాలా ప్రెస్‌మీట్‌లు పెట్టాను.. అవన్నీ సక్సెస్ అయ్యాయి. ఆ తర్వాత రెండు రోజుల పాటు– మీటింగ్‌లు పెట్టకపోవడంతో.. ఏదో జరిగిందని అనుకున్నారని వివరించారు. ఇక గత అధ్యక్షుడు జో బైడెన్‌ను కూడా ఈ సందర్భంగా ట్రంప్ ప్రస్తావించారు. బైడెన్ అయితే నెలల తరబడి పబ్లిక్ మీటింగ్‌లు పెట్టకుండా ఉండేవాడని.. అయినా ఎవరూ ఆయన ఆరోగ్యం గురించి ఏమీ అనలేదని అన్నారు. కానీ ఆయన ఆరోగ్య పరిస్థితి అంత గొప్పగా ఏమీ లేదని చెప్పారు. డోనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై వైట్‌హౌస్ వైద్యులు ఇప్పటికే వివరణ ఇచ్చారు. ట్రంప్ చేతిపై కనిపిస్తున్న మచ్చకు ఆయన తీసుకుంటు–న్న ఆస్పిరిన్ మందే కారణమని తెలిపారు. హ్యాండ్‌షేక్ ఎక్కువగా ఇవ్వడం వల్ల ఆయనకు ఆ మచ్చలు వస్తాయని.. అవి మళ్లీ మాయమవుతాయని పేర్కొన్నారు. ఇక క్రానిక్ వీనస్ ఇన్‌సఫీషియన్సీ కారణంగా ఆయనకు కాళ్ల వాపులు వచ్చాయని చెప్పారు. అవన్నీ సర్దుకున్నాయని చెప్పారు.



# హద్దులు దాటుతున్న విదేశాంగ విధానం

ఏడేళ్ల తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ చైనా పర్యటనకు వెళ్లడం, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో సమావేశం కావడం పట్ల మొత్తం ప్రపంచం ఆసక్తిగా గమనించింది. దీనిని భారత్ దౌత్య విజయంగా చెప్పుకున్నప్పటికీ, ఈ శిఖరాగ్ర సమావేశం మోడీ విదేశాంగ విధానంలో ఒక ఇబ్బందికరమైన నమూనాను వెల్లడిస్తుంది. ఇది భారతదేశ వ్యూహాత్మక ప్రయోజనాల కంటే అంతర్జాతీయంగా వ్యక్తిగత ప్రతిష్ఠను పెంచుకొనే ప్రయత్నంగా పలువురు చూస్తున్నారు. మొదటి నుండి అంతర్జాతీయ ప్రాముఖ్యత కోసం మోడీ పడుతున్న తపన అందరికీ తెలిసిందే. విదేశీ పర్యటనల ద్వారా ఆయన భారత్‌కు ఎటువంటి ప్రయోజనం చేకూరుస్తున్నారో గాని, అందుకోసం వెచ్చిస్తున్న వనరులు అన్ని రికార్డులనూ అధిగమిస్తున్నాయి.'విశ్వగురు' వాక్చాతుర్యంతో భారతదేశ సార్వభౌమత్వాన్ని ప్రాంతీయ పరిస్థితుల విషయంలో రాజీపడే విధంగా వ్యవహరిస్తున్నారా అనే అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. విదేశాంగ విధాదాన్ని ఓ ప్రజాసంబంధాల ప్రక్రియ స్థాయికి కుదించి, వ్యూహాత్మక ఎత్తుగడలకు ఆస్కారం లేకుండా చేస్తున్న ధోరణులు కనిపిస్తున్నాయి. చైనా పర్యటనకు కొద్దీ రోజులముందు చైనా 'వన్ నేషన్ పాలసీ'కు ఆమోదం తెలపడం ద్వారా తైవాన్‌ను ఆ దేశం ఆక్రమించుకొనేందుకు భారత్ ఆమోద ముద్ర వేసినట్లయింది. 1950లలో టిబెట్ ను చైనా ఆక్రమించుకోవడాన్నీ గుర్తించడం ద్వారా నెహ్రూ ప్రభుత్వం ఎటువంటి ఘోరమైన వ్యూహాత్మక తప్పిదం చేసిందో ఇప్పుడు కూడా అటువంటి పొరపాటు వైపు పయనిస్తున్నట్లు ఆందోళన వ్యక్తం అవుతున్నది.

# బీహార్ ఇసికి ఇదో అగ్నిపరీక్ష

బీహార్‌లో చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ జాబితాపై అభ్యంతరాలు, మార్పులు, చేర్పుల దరఖాస్తులను గడువు ముగిసిన తరువాత కూడా పరిగణనలోకి తీసుకోవాలని సుప్రీం కోర్టు సెప్టెంబర్ 1న ఇచ్చిన తీర్పు జాబితా నుంచి మినహాయించిన ఓటర్లకు ఒక అవకాశంగా పేర్కొనవచ్చు. దీనికి స్పందనగా ఎన్నికల కమిషన్ కూడా గడువు తరువాత వచ్చిన అభ్యంతరాలను, మార్పులు, చేర్పులను పరిగణనలోకి తీసుకుంటామని స్పష్టం చేసింది. అయితే వాటిని ఓటర్ జాబితా ఖరారైన తరువాతనే పరిగణనలోకి తీసుకుంటామని పేర్కొంది. నామినేషన్ల దాఖలు చివరి తేదీ వరకు సవరణలు కొనసాగుతాయని సుప్రీం కోర్టుకు ఎన్నికల కమిషన్ తెలియజేసింది.ఇది స్వాగతించదగిన చర్య. దీనివల్ల జాబితా నుంచి మినహాయింపు పొందిన ఓటర్లు తమ ఆధార్ కార్డు ద్వారా జాబితాలో తిరిగి చోటు పొందవచ్చు. అయితే ఎన్నికల కమిషన్ వెల్లడించిన సంఖ్యలు అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ఫారమ్ 6 ఉపయోగించి కొత్తగా 15 లక్షల మంది ఓటర్లు నమోదు కాగా, తొలగించబడిన 65 లక్షల ఓటర్లలో కేవలం 33,000 ఓటర్లే తమను తిరిగి చేర్చుకోవాలని దరఖాస్తులు చేయడం గమనార్హం. ఈ భారీ వ్యత్యాసం ఈ రెండు కేటగిరీ ఓటర్లు ఫారం 6 నే ఉపయోగించడంతో కోర్టుకు సమర్పించిన డేటాలో గందరగోళానికి దారితీసింది. దీంతో ఎన్నికల కమిషన్‌కు, రాజకీయ పార్టీలకు మధ్య పెద్ద వివాదం చోటుచేసుకుంది. జాబితా నుంచి మినహాయించిన ఓటర్లకు సహకరించడంలో పార్టీలు విఫలమయ్యాయని ఎన్నికల కమిషన్ వాదిస్తోంది. తాము అభ్యంతరాలను సమర్పించినా బ్లాక్ స్థాయి అధికారులు సరిగ్గా పరిశీలించడం లేదని పార్టీలు ఆరోపిస్తున్నాయి. అవకతవకలపై తమ పార్టీకి చెందిన బూత్‌స్థాయి ఏజెంట్లు ఎన్నికల సంఘానికి 89 లక్షల ఫిర్యాదులు సమర్పించారని, కానీ వాటన్నిటినీ ఎన్నికల కమిషన్ తిరస్కరించిందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పవన్ ఖేడా ఆరోపించారు.ఈ సవాళ్లను గమనించిన సుప్రీంకోర్టు బీహార్‌లోని ఓటర్లుకు, పార్టీలకు సహకరించడానికి పారా లీగల్ వాలంటీర్లను వినియోగించుకోవాలని బీహార్ రాష్ట్ర లీగల్ సర్వీస్‌కు మార్గదర్శకాలు జారీ చేసింది. దీనిపై రహస్య నివేదికను జిల్లా జడ్జిలకు సమర్పించాలని ఆ వాలంటీర్లకు ఆదేశించింది. ఈ విధంగా కోర్టు జోక్యం చేసుకోవడం డేటా ఆధారిత పరిశోధనలను ప్రతిబింబిస్తుంది. అలాగే జాబితాలోంచి ఓటర్ల మినహాయింపులో అసాధారణ పద్ధతులను అవలంబించారని ఆంగ్లపత్రిక కథనం వెలువడడం



కూడా సుప్రీం కోర్టు గమనించింది. తొలగించిన ఓటర్ల వివరాలను ఎన్నికల కమిషన్ సమర్పించగా వాటిని పరిశీలిస్తే ఎన్నో లోపాలు కనిపించాయని ఆ పత్రిక తన అధ్యయనంలో పేర్కొంది. పోలింగ్ స్టేషన్లవారీగా ఈ వివరాలు వెల్లడయ్యాయి. 80 పోలింగ్ స్టేషన్ల పరిధిలో యువత మరణాలే అత్యధికంగా ఉన్నాయని ఎన్నికల కమిషన్ పేర్కొం ది. 127 పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఓటర్ల తొలగింపులో లింగ వ్యత్యాసం భారీగా కనిపించింది.7216 పోలింగ్ స్టేషన్ల పరిధిలో అత్యధిక మరణాలు చోటు చేసుకున్నాయని పేర్కొంది. 973 పోలింగ్ కేంద్రాల పరిధిలో నూటికి నూరు పాళ్లు మృతులైన ఓటర్లే జాబితానుంచి తొలగించబడ్డారని ఎన్నికల కమిషన్ పేర్కొంది. 5084 పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఓటర్ల గైరుహాజరు అత్యధికంగా నమోదైంది. 663 పోలింగ్ కేంద్రాల పరిధిలో మహిళా ఓటర్లు శాశ్వతంగా మరో ప్రాంతానికి తరలిపోయినట్టు గుర్తించడమైంది. క్షేత్రస్థాయి అధ్యయనాలే ఈ పొరపాట్లను ఎత్తి చూపాయి. భారీ ఎత్తున పొరపాట్లను సవరించడం తప్పనిసరి. సంకుచిత రాజకీయాలకు అతీతంగా, వాస్తవంగా తొలగింపబడిన అసలు సిసలైన ఓటర్లకు సహాయంగా రాజకీయ పార్టీలు క్రియాశీలకంగా వ్యవహరించవలసిన బాధ్యత ఉంది. భాగస్వాములందరి నుంచి అటువంటి పౌర బాధ్యత ప్రజాస్వామ్య ప్రక్రియలో అవసరం. ఇక ఎన్నికల కమిషన్ కూడా తన బాధ్యతలను పకడ్బందీగా నెరవేర్చక తప్పదు. ముసాయిదా జాబితాలోంచి తొలగించబడ్డ ఓటర్లలో 99.5% మందిని ఆధార్ ప్రామాణిక ధ్రువపత్రంగా పరిగణించాలి. మినహాయింపు పొందిన ఓటర్లు తమ ఆధార్ కార్డు తగిన ప్రూఫ్‌గా తమ అభ్యంతరాలను సమర్పించవచ్చు. ఇప్పటికే ముసాయిదా జాబితాలో ఉన్న ఓటర్లకు అధికారికంగా ఇది సరిపోతుంది. బీహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ అనుభవం భవిష్యత్ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు పాఠంగా ఉపయోగపడుతుంది. దీర్ఘకాలం పాటు విస్తరించిన ఓటర్ల జాబితాల సమగ్ర సవరణకు అనుకూలంగా ఎన్నికల కమిషన్ తన సాంకేతిక పరిజ్ఞానాన్ని, అతి స్వల్ప గడువు విధానాన్ని, ఎన్నికల కమిషన్ నిషేధించవలసిన అవసరం ఉంది.

## అధికారం లోకి వచ్చిన 15నెలల్లోనే ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తున్న ప్రభుత్వం ఇది.ఎమ్మెల్యే దగ్గుపాటి




**అనంతపురం :** అధికారంలోకి వచ్చిన 15 నెలలోనే ఇచ్చిన ప్రతి హామీ నెరవేస్తున్నామని అందుకే సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అని ప్రజలంటున్నారని అనంతలో సూపర్ సిక్స్-సూపర్ హిట్ బహిరంగసభకు భూమి పూజచేశారు ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు కాలువ శ్రీనివాసులు, బండారు శ్రావణిశ్రీ, ఎంపీ అంబికా, పరిటాల శ్రీరామ్, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, అహుడా చైర్మన్ టీసీ వరుణ్, బీజేపీ నేతలు సందిరెడ్డి, కాపు రామచంద్రారెడ్డి ఈనెల 10వ తేదిన 3.50లక్షల మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నాం. అని ఎమ్మెల్యేదగ్గుపాటితెలిపారుముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు 164మంది ఎమ్మెల్యేలు పాల్గొంటారని ఏవైతే హామీలు ఇచ్చారో అన్ని హామీలు నెరవేరుస్తున్నామని ఎన్డీఏ విజయోత్సవ సభగాదీనినిభావిస్తున్నామని.దగ్గుపాటిఅన్నారు అనంతపురంలో ఒక చారిత్రాత్మిక సభ. జరగబోతోంది.కాలువశ్రీనివాసులు164స్థానాలు గెలవడం ఒక చరిత్ర అయితే. 15నెలల్లో హామీలు నెరవేర్చడం ఇంకో చరిత్రప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ పాలన సాగుతోంది.కూటమి నేతలు మా ప్రాంతంలో సూపర్ సిక్స్-సూపర్ హిట్ సక్సెస్ మీట్ నిర్వహించడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్తెలిపారు.

## అంగళ్లు లో అంబరాన్ని అంటిన డిప్యూటీ సీఎం పవన్కళ్యాణ్ గారి జన్మదిన సంబరాలు...




**మదనపల్లి :** సెప్టెంబరు 2 వ తేదీన కురబలకోట మండలం అంగళ్లు లో పవన్కళ్యాణ్ గారి జన్మదినం పురస్క రించుకొని అంగళ్లు, కురబలలోట, తంబళ్లపల్లె నాయకులు, జనసైనుకులు, వీరమహిళలు అందరూ కలుసుకొని టపాకాయలు కాల్చి, పవన్కళ్యాణ్ గారికి బర్త్డే కేక్ కట్ చేసి, ఆయన పేరు మీద అన్నదాన వితరణ చేసి అందరినీ ఆనందపరిచారు...ఇందులో జనసేన శెట్టి రాజేష్ మరియు టీం సభ్యులు..కాకర్ల సుధీర్, పూల రామచంద్ర, పతే హరిబాబు, రాజోళ్ళ రామచంద్ర, శెట్టి రంగనాథ్,బండి వినోద్, జన్నె అంజి, కోసూరి రెడ్డి శేఖర్, రుక్మంగాధ, ఇమ్రాన్, బిజినెముల జబీబుల్ల,శెట్టి చంద్రశేఖర్,అదేవిధం గా తెట్టు రాము, భరత్, అంజి నాయక్, ఆర్.రత్నమ్మ,రాధమ్మ మొదలగు వారు పాల్గొని తంబళ్లపల్లె నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి అయిన పోతుల సాయినాథ్ మరియు టీం సభ్యులు...షోరూం సూరి, సుదర్శన్, చందు రాయల్ మొదలగు వారిని ఆహ్వానించి ఇంచార్జి పోతుల సాయినాథ్ ఆధ్వర్యంలో ప్రోగ్రాం నిర్వహించారు...పోతుల సాయినాథ్ గారు, శెట్టి రాజేష్ గారు మాట్లాడుతూ...మా అధ్యక్షుడు డిప్యూటీ CM అయిన పవన్కళ్యాణ్ గారి బర్త్ డే సెలబ్రేషన్స్ చేయడం చాలా సంతోషం గా ఉంది అన్నారు...అదేవిదం గా పవన్కళ్యాణ్ లాంటి పొలిటిసియన్ ఇంతవరకు ఎక్కడ లేడు అని, మేము జనసేన పార్టీ లో పనిచేయడం మాకు ఎంతో గర్వం గా ఉంది అని కొనియాడారు...చివరిగా సాయినాథ్ గారు కేక్ కట్ చేసి, అన్నదాన వితరణ చేసి అందరి జన సైనికులను వీరమహిళలను ప్రజలను అభినందించారు...

## విద్యార్థిని ని అభినందించిన ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి



**తాడిపత్రి :** ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి హెచ్.ఐ.వి./ ఎయిడ్స్ పట్ల విద్యార్థులలో అవగాహన కల్పించేందుకు ఆగస్టు నెల 26న విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలలో మొదటి బహుమతి సాధించిన తాడిపత్రి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని డి. గౌసియా ను తాడిపత్రి శాసనసభ్యులు జెసి అష్మిత్ రెడ్డి తమ కార్యాలయం నందు అభినందించారు. అలాగే ముంబయిలో జరగనున్న జాతీయ స్థాయి క్విజ్ పోటీలలో కూడా విజయం సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో తాడిపత్రి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట నారాయణ, నోడల్ అధికారి రాజేష్ చౌదరి, సూపర్ వైజర్ రమణ, సిబ్బంది మురళి, రెడ్స్ సిబ్బంది నరేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్.సూపర్ హిట్ కూటమి ప్రభుత్వంలో మరింత ఉత్సాహాన్ని నింపుతున్న ప్రజాదరణ.




**అనంతపురం :** ఈనెల 10న అత్యద్భుతం ఆవిష్కృతం కాబోతోందని అనంత లో తొలిసారిగా ఒకే వేదికపై ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్కళ్యాణ్ కనిపించబోతు న్నారని రాయల సీమ వ్యాప్తంగా తరలిరానున్న జనసైనికులు, వీరమహిళలు.ఈ మహాసభను కూటమి పార్టీలు పండగోత్సవం గా నిర్వహిస్తున్నా యని అనంత పురం జిఎంఆర్ వద్ద భారీ బహిర ంగ సభ ఏర్పాట్ల కుభూమి పూజచేసిన జనసేన జిల్లా అధ్యక్షు లు అహుడా చైర్మన్ టి.సి.వరుణ్ పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు.కూటమి ఐక్యతను చాటుదాం.10న మహాసభను జయప్రదం చేద్దాం అని అహుడా చైర్మన్ టీ.సీ.వరుణ్ పిలుపునిచ్చారు కార్యక్రమంలో జనసేన రాష్ట్ర నాయకులు, నగర, జిల్లా కమిటీ సభ్యులు, తెలుగుదేశం నేతలు, బిజెపి నేతలు, ప్రజా ప్రతినిధులు, వీరమహిళలు, అధికారులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## శెట్టి వారి గూడెంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**ఏలూరు జిల్లా :** చింతల పూడి మండలంలోని శెట్టి వారి గూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ జనసేన నా యకులు ఆది సత్య నారా యణ ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మహమ్మద్ ప్రవక్త జన్మదినం : మిలాద్-ఉన్-నబి పర్వదినం

**(04/05 సెప్టెంబర్ "మిలాద్?-అన్-నబి" పర్వదినం సందర్భంగా)**



ప్రపంచవ్యాప్తంగా ముస్లిమ్ సమాజం దాదాపు 8వ శతాబ్దం నుంచి నిర్వహించుకునే అతి ముఖ్యమైన పర్వదినాల్లో ఒకటైన "మిలాద్?-అన్-నబీ"కి ప్రత్యేకమైన స్థానం, ప్రాముఖ్యత ఉన్నది. 'మౌలిద్?' లేదా 'మీలాద్? 'అను పదాలు మహమ్మద్? ప్రవక్త జన్మదినోత్సవంగా అత్యంత భక్తిశ్రద్ధలు, ఉత్సాహాల నడుమ జరుగుపుకోవడం అనాది నుంచి కొనసాగుతోంది. ఇస్లామిక్ చాంద్రమాన క్యాలెండర్ ఆధారంగా మూడవ నెల 'రబీ ఉల్ అవ్వల్' 12వ తేదీన వస్తుంది. ఈ పర్వదినానికి మౌలిద్?-అన్-నబీ, మన్ లిద్? షరీఫ్, మౌలుద్? షరీఫ్, ఈద్?-ఎ-మిలాద్?-ఉన్-నబవి లాంటి పలు పేర్లతో కూడా సూచిస్తారు. గ్రెగోరియన్ క్యాలండర్ ప్రకారం నెల వంక దర్శనం ఆధారంగా రోజున, అనగా 4 లేదా 5 సెప్టెంబర్ 2025 రోజున ఈ పండుగ వస్తున్నది. ముస్లిమ్ పౌర సమాజం ఈ పవిత్రమైన పండుగను మహమ్మద్? ప్రవక్త జన్మదినంగా నిర్వహించుకుంటూ, ఆయన బోధనలను స్మరించుకుంటూ, ఆయన సూచించినా మార్గంలో నడుస్తూ, ఆయనకు నివాళులు అర్పిస్తూ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది.

**మహమ్మద్? ప్రవక్త పుట్టిన రోజు వేడుకలు:** ఇస్లామ్ మతాన్ని స్థాపించిన చివరి దూతగా పరిగణించబడే ప్రవక్త మహమ్మద్? పుట్టిన రోజును అతి గౌరవంగా, పరమ భక్తితో జరుపుకుంటారు. మహమ్మద్? ప్రవక్త దేవిని నుంచి వచ్చిన చివరి దూతగా ముస్లింలు ప్రగాఢంగా విశ్వసిస్తారు. దయ, కరుణ, దాతృత్వం, ధర్మబద్ధమైన జీవన విధానాలను పాటించడానికి ప్రవక్త మహమ్మద్? బోధనలు, ఆయన పవిత్ర జీవనం కూడా ఉపయోగపడ్డాయి. ఖురాన్ పఠనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నివాసాల జిలుగులు వెలుగుల అలంకరణలు, మసీదులు లేదా దుర్గాల వద్ద ప్రార్థనలు, బహిరంగ సహపంక్తి విందులు, ప్రవక్త జీవన పారాయణాలు, రాత్రి ఊరేగింపులు, మత గురువుల ప్రవచనాలు లాంటి కోలాహలాల మధ్య ఈ పర్వదినం నిర్వహించుకుంటారు. మహమ్మద్? ప్రవక్తను విశ్వశాంతి కోసం అల్లాహ్ నియమించాడని వారి ప్రగాఢ విశ్వాసం.మహమ్మద్? ప్రవక్త అరేబియాలోని మక్కాలో జన్మించాడని నమ్మకం. ఆయన జననాలకి ముందు ప్రజలు అజ్ఞాన అంధకారాల్లో జీవించే వారని, ప్రవక్త జననం తర్వాత పౌర సమాజంలో సమూల మార్పులు రావడానికి మహమ్మద్? బోధనలు, జీవిత విధానాలు ఉపయోగపడ్డాయి, చక్కటి మార్గనిర్దేశనం చేశాయి. ఈ పండుగ రోజున షీర్ కుర్మా, సెమియా స్వీట్లు అందరూ కలిసి ఆస్వాదించడం, దాన ధర్మాలు చేయడం, మానవత్వాన్ని ఆచరించడం, ఐక్యతను సాధించడం, న్యాయ బద్ధంగా జీవించడం లాంటి పునాదుల మీద మన జీవితాలు కొనసాగాయని ప్రవక్త సూచించారు. మహమ్మద్? ప్రవక్త బోధనలను తూచతప్పకుండా పాటిస్తూ మానవీయ కోణాన్ని అలవర్చుకొని మన జీవితాలను సుసంపన్నం చేసుకోవడానికి ప్రయత్నాలు చేద్దాం. ప్రవక్త దీవెనలను పొందుదాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి.

# వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా కట్టదిట్టంగా భద్రత ఏర్పాట్లు చేసిన జిల్లా ఎస్పీ

**సెప్టెంబర్ 4 (గురువారం)న కర్నూలు లో 730 వినాయక విగ్రహాల నిమజ్జనం...**
**నిమజ్జనం రోజున నగరంలో ట్రాఫిక్ మళ్ళింపు.**
**వినాయక నిమజ్జనంను ప్రశాంతవాతావరణంలో జరుపుకోవాలి .**
**కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**
**నిమజ్జనానికి 1,858 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు**
**భారీ సంఖ్యలో పోలీసు బలగాల మోహరింపు.**
**సాంకేతి పరిజ్ఞానాన్ని పూర్తిస్ధాయిలో వినియోగిస్తున్నాం. నిమజ్జనం అంతా డ్రోన్, సిసికెమెరాలు, విడియో కెమెరాలతో చిత్రీకీరణ.**
**ప్రశాంతంగా కొనసాగేలా భద్రతా చర్యలు చేపట్టాం.**
**ప్రజలు, మతపెద్దలు, రాజకీయ పార్టీలు, యువత, మీడియా జిల్లా పోలీసులకు సహాకరించాలి.**



**కర్నూలు :** కర్నూలులో 730 గణేష్ విగ్రహాల నిమజ్జనం సంధర్భంగా (గురువారం) సెప్టెంబర్ 4 న జిల్లా పోలీసుశాఖ కట్టుదిట్టమైన భారీ భద్రతా చర్యలు చేపట్టిందని, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేందుకు అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మంగళవారం తెలిపారు. బందోబస్తు విధులలో అడిషనల్ ఎస్పీలు, 12 మంది డిఎస్పీలు, 72 మంది సిఐలు మరియు ఆర్ ఐలు , 146 మంది ఎస్సైలు, 412 మంది ఎఎస్సై మరియు హెడ్ కానిస్టేబుల్స్ , 718 మంది పోలీసు కానిస్టేబుల్స్ , 14 ఎఆర్ సెక్షన్లు, 34 మంది మహిళా పోలీసులు, 17 స్పెషల్ పార్టీ పోలీసులు, 459 మంది హెూంగార్డులను మొత్తం 1,858 పోలీసులను మోహరిం పజేశామన్నారు. ఎవరికీ అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా నిమజ్జన ప్రక్రియ సంతోషంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ గారు జిల్లా ప్రజలకు , గణేష్ ఉత్సవ విగ్రహా నిర్వహకులకు ఈ క్రింది సూచనలు, సలహాలు తెలియజేశారు. విగ్రహాల నిర్వహకులు సమయపాలన పాటిస్తూ విగ్రహాల ఊరేగింపుకు అవసరమైన వాహానాలను, క్రేన్ల ను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. విగ్రహాల ఊరేగింపు వాహనాల పై చిన్నపిల్లలు ఉండకుండా ప్రమాదాల బారిన పడకుండా చూసుకోవాలన్నారు. నిమజ్జన సమయంలో కెసి కెనాల్ ఘాట్లు, కాలువలకు పిల్లలు, మహిళలను దూరంగా ఉంచాలన్నారు. ఊరేగింపులో వినాయక విగ్రహాలు తరలించే సమయంలో కరెంటు తీగలు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇతరుల మనోభావాలను గౌరవించాలన్నారు. అల్లరి మూకల పై గట్టి నిఘా ఏర్పాటు చేశామన్నారు.బాంబు డిస్పోజబుల్, డాగ్ స్క్వాడ్ బృందాలతో విస్తృత తనిఖీలు చేస్తున్నామన్నారు. అనుమానిత వస్తువులు గాని, వ్యక్తులు గాని తారసపడితే డయల్ 100 లేదా డయల్ 112 కు గాని, స్థానిక పోలీసులకు గాని ప్రజలు సమాచారం అందించాలన్నారు. నిమజ్జనం సంధర్భంగా కర్నూలు నగరంలో ట్రాఫిక్ మళ్ళింపు..వాహనచోదకులు, ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి పోలీసులకు సహాకరించాలి. గణేష్ నిమజ్జనం సంధర్భంగా సెప్టెంబర్ 4 వ తేది గురువారం ఉదయం 10 గంటల నుంచి గణేష్ నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే వరకు నగరంలో ట్రాఫిక్ ను మళ్లించినట్లు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. అత్యవసర ( 108, ఫైర్ , అంబులెన్సులు, పోలీసు వాహనాలు) సేవల కోసం పోలీసు వారితో అనుమతి పొందిన వాహనాలు మాత్రమే నిమజ్జన మార్గంలో అనుమతిస్తారు.

1) కర్నూలు ఆర్టీసి బస్టాండ్ నుండి రాజ్ విహార్ సెంటర్, గవర్నమెంట్ హాస్పిటల్, వినాయక్ ఘాట్, గాయత్రి ఎస్టేట్ వరకు ఎటువంటి వాహానాలకు అనుమతి ఉండదు. వాహానాల రాక, పోకల నిషేధం ఉంటుంది.

2) కర్నూలు ఆర్టీసి బస్టాండ్ నుండి ఆర్టీసి బస్సులు, ఇతర వాహానాలను బళ్ళారి చౌరస్తా మీదుగా కల్లూరు చెన్నమ్మ సర్కిల్, గుత్తి పెట్రోల్ బంక్ , బిర్లా జంక్షన్ , మద్దూర్ నగర్ సర్కిల్ , సి. క్యాంపు మీదుగా నంద్యాల చెక్ పోస్టు వైపు వాహానాల రాక, పోకలు ఉంటాయి.

3) ఆత్మకూరు, నంద్యాల, నందికోట్కూరు, నంద్యాల చెక్ పోస్టు వైపు నుండి నగరంలోనికి వచ్చే వాహానాలు సి. క్యాంపు, బిర్లాగేట్ , గుత్తి పెట్రోల్ బంక్ నుండి కల్లూరు చెన్నమ్మ సర్కిల్ , బళ్ళారి చౌరస్తా మీదుగా కర్నూలు బస్టాండ్ కు చేరుకుంటాయి.

4) హైదరాబాద్, గద్వాల, అలంపూర్ నుండి వచ్చే వాహానాలు తుంగభద్ర బ్రిడ్జి , సంతోష్ నగర్, బళ్ళారి చౌరస్తా మీదుగా కర్నూలు బస్టాండుకు చేరుకుంటాయి.

5) అనంతపురం, డోన్ నుండి వచ్చే వాహానాలు గుత్తి పెట్రోల్ బంకు, బళ్ళారి చౌరస్తా మీదుగా కర్నూలు బస్టాండ్ చేరుకుంటాయి.

నిమజ్జనం పూర్తయిన తర్వాత నిమజ్జన వాహానాలు దేవనగర్ మీదుగా కృష్ణ నగర్, కల్లూరు బ్రిడ్జి మీదుగా బయటకు వెళతాయి.జిల్లా ప్రజలు, మతపెద్దలు, రాజకీయ పార్టీలు, యువత , మిడియా కర్నూలు నిమజ్జన ఉత్సవ కార్యక్రమం ప్రశాంతంగా జరిగేందుకు సహాయ సహాకారాలు అందించాలని జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ విజ్ఞప్తి చేశారు.

# నగరం స్వచ్ఛతలో అగ్రస్థానంలో నిలవాలి

**కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**
**పారిశుద్ధ్య సిబ్బంది పనితీరు మెరుగుపడకపోతే కఠిన చర్యలు ట్రేడ్ లైసెన్స్ బకాయిలపై అలసత్వం వద్దు**



**కర్నూలు :** కర్నూలు నగరాన్ని రాష్ట్రంలోనే స్వచ్ఛతలో అగ్రస్థానంలో నిలబెట్టేలా పారిశుద్ధ్య విభాగ సిబ్బంది ప్రత్యేక చొరవ చూపాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ ఆదేశించారు. బుధవారం ఆయన స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో శానిటేషన్ ఇంస్పెక్టర్లు, కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకుముందు స్మార్టన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వినియోగ నివారణ, చెత్త సేకరణ వంటి అంశాలపై ప్రజల్లో విస్తృత చైతన్య కార్యక్రమాలు చేపట్టడంపై చర్చించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పారిశుద్ధ్య సిబ్బంది పనితీరు పర్యవేక్షణలో అలసత్వం సహించబోమని, ఎవరి విధుల్లోనైనా నిర్లక్ష్యం కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి డివిజన్ పరిశుభ్రతపై శానిటేషన్ ఇంస్పెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అలాగే ట్రేడ్ లైసెన్స్ బకాయిల వసూళ్లలో ఆలస్యం చేయకూడదని, ప్రతి రూపాయి ఆదాయం నగరాభివృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఎవరైనా కార్పొరేషన్కు నష్టం వాటిల్లే పనులు చేస్తే, వారి వేతనం నుండి ప్రజాధనం వసూలు చేస్తామన్నారు. ప్రజల్లో అవగాహన పెంపొందించి, కర్నూలు నగరాన్ని స్వచ్ఛతలో అగ్రస్థానంలో నిలబెట్టడం అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని, వస్తే 24 గంటల్లో పరిష్కరించాలని సూచించారు. సిబ్బంది ఇచ్చే సూచనలు, సమస్యలను పరిగణలోకి తీసుకుని పరిష్కరిస్తామని, అయితే ఆశించిన స్థాయిలో ఫలితాలు లేకపోతే చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, సిఎంఎం భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్ , ట్రైబక్ కులాల సంక్షేమం కోసం కృషి

**- ఎస్టీ కమీషన్ సభ్యులు సాకే అనిల్ కుమార్..**



**అనంతపురం :**బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తున్నారు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు యువ నాయకుడు నారా లోకేష్....ఏపీ రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పదవులల్లో దూకుడు పెంచారు చెప్పవచ్చు అందులో భాగంగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులుగా అనంతపురం జిల్లా సింగనమాల మండలం తరిమెల గ్రామానికి చెందిన టీడీపీ యువ నాయకుడు సాకే అనిల్ కుమార్ కు ఎస్టీ కమిషనర్ సభ్యులుగా ఎంపిక చేశారు....ఈ పదివి ఇచ్చిన మా ప్రియతమ నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు యువ నాయకులు నారా లోకేష్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బిజెపి అధ్యక్షుడు మాధవకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.... షెడ్యూల్ ట్రైబ్ కులాల కోసం నా వంతు కృషి చేస్తానుని ఎస్టీ కమిషన్ సభ్యులు సాకే అనిల్ కుమార్ అనంతపురం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు... ఎస్టి కమిషన్ సభ్యులుగా ప్రకటించిన తర్వాత అనిల్ కుమార్ వివిధ కుల సంఘాల నాయకులు, అభిమానులు టిడిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆయనకి శుభాకాంక్షలు తెలిపారు.... మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని అనిల్ కుమార్ అభిమానులు టీడీపీ కార్యకర్తలు శ్రేయోభిలాషులు వేలాది మంది ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వచ్చి మనస్పూర్తిగా ఆశీర్వదించారు

## పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా నిస్సహాయ స్థితిలో ఉన్నవారికి దుప్పట్లు పంపిణీ



**అనంతపురం :** అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాంరెడ్డి ఆధ్వర్యంలో నిస్సహాయ స్థితిలోఉన్నవారికి దుప్పట్లు ఆహారం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కుంటి మద్ది లాయర్ జయరాం రెడ్డి మా ప్రియతమ నాయకుడు జనసేన పార్టీ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి..పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకను పురస్కరించుకొని అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో నిస్సహాయుత స్థితిలో ఉన్న నిరాశ్యుల దగ్గరికి వెళ్లి దుప్పట్లు ఆహారాన్ని పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి,మెరుగు శ్రీనివాస్, ఆడవాల మంజునాథ్, భవాని నగర్ సాయి, ప్రవీణ్ కుమార్, సోహెబ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మాజీ గూడెం అయ్యప్పరాజు గూడెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది



**ఏలూరు జిల్లా :** లింగపాలెం మండలం లోని అయ్యప్ప రాజ గూడెం ధర్మాజీగూడెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది ఈ సమావేశానికి ప్రదీప్ కుమార్ హాజరయ్యారు వ్యవసాయ అధికారి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ వాడాలని తద్వారా అధిక లాభాలు పొందుతారని తెలిపారు ఈ పంట మీ పంటలు అందరూ నమోదు చేసుకోవాలని తెలపడం జరిగింది పటం జరిగింది ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు

## ఎస్సీ ఎస్టీ అఖిలపక్ష పొలికేక ఈ నెల 15 న విజయవంతం చేయండి



**అనంతపురం :**ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఆర్డిటి సంస్థ యొక్క ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యువల్ చేయాలని ఎస్సీ ఎస్టీ అఖిలపక్ష కమిటీ పొ లికేక ఆధ్వర్యంలో ఈరోజు కళ్యాణదుర్గం పట్టణం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈనెల 15 తారీకు ర్యాలీకు వేలాదిగా తరలి రావాలని నాయకులు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసిఆర్ దాస్, నెరమెట్ల ఎల్లన్న, అక్కులప్ప,సాకే హరి, దాసుగానపల్లి కుల్లాయప్ప, ఆదినారాయణ, సూరి, బుడిజం గల అంజి, మాజీ జెడ్పిటిసి రాజగోపాల్, నర్సినకుంట, రామాంజనేయులు గుడిసె, సీఎం నర్సింలు, కుందుర్పి ఓబయ్య, లక్ష్మణ్ మూర్తి ఓబయ్య, తిప్పన్నా, ఎల్లప్ప, మాజీ జెడ్పిటిసి కొల్లాపురప్ప, సింగల్ విండ ప్రెసిడెంట్ గోపాల్ నారాయణ,సీబీట్, లు తిప్పేస్వామి శ్రీనివాసులు, మంగళ కుంట మారుతి, మోహను సబ్ డివిజన్ నెంబర్, చెల్లమప్ప, వెంకటేష్లు,మారన్న వన్నూరు స్వామి, హనుమంత రాయుడు, కళ్యాణదుర్గం రవి, ఒంటిమిది నాగరాజు, తదితరులు పాల్గొన్నారు,

## భారతీయ భీమ్ సేన ఆధ్వర్యంలో తరిమెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మురళి నాయక్ కు విన్నతి పత్రం



**అనంతపురం :** భారతీయ భీమ్ సేన సంఘం వ్యవస్థాపకులు జై భీమ్ రామాంజినేయులు మరియు ఐక్య మాదిగ సమాజ్ వ్యవస్థాపకులు వంకరాజ్ కాలువ వెంకటేశులు కలిసి తరిమెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హాస్పిటల్స్ సిబ్బంది ఎంతమంది ఉన్నారు వాటిలో నర్సులు ఎంతమంది వారు ఎంత సమయానికి వస్తున్నారు నైట్ డ్యూటీ హాస్పిటల్ సిబ్బంది పని చేస్తున్నారా.. లేదా. అలాగే హాస్పిటల్ పరిశుభ్రత పాటించాలని నాలుగవ తరగతి ఉద్యోగస్తులు విషయాలు స్పష్టత ఇవ్వాలని స్థానిక డాక్టర్ శంకర్ నాయక్ ని కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నూతలపాటి ప్రభాకర్ భారతీయ భీమ్ సేన జిల్లా యూత్ ప్రెసిడెంట్ ఎం సి రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ కలిసిన జిల్లా నాయకులు



**ఏలూరు జిల్లా :** ఏలూరులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు శ్ పివిఎన్ మాధవ్ని కలిసి ధర్మాజీ గూడెం గ్రామంలో ఆక్రమణకు గురైన బస్టాండ్, మల్లసముద్రం చెరువు ఆక్రమణకు గురైందని వినతిపత్రం ఇవ్వడ మైనది దీనిపై సానుకూలంగా స్పందించిన రాష్ట్ర అధ్యక్షులు వారు దీనిపై అధికారులతో మాట్లాడితే హామీ ఇచ్చారు.

## బీకే పార్థసారథి జన్మదిన వేడుకలు పాల్గొన్న సింగనమల టిడిపి నాయకులు





**సింగనమల :** ఉమ్మడి జిల్లా పార్టీ మాజీ అధ్యక్షులు, పెనుగొండ మాజీ శాసనసభ్యులు టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు ప్రస్తుత హిందూపురం పార్లమెంట్ సభ్యులు పెద్దలు గౌరవనీయులు శ్రీ బి.కె పార్థసారథి జన్మదిన వేడుకల్లో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో గరుడంపల్లి పోతులయ్య , గాండ్ల విశాలాక్ష్మి , గంగలకుంట రమణ , టిఎన్టియుసి రాష్ట్ర అధికార ప్రతినిధి బ్యాళ్ల నాగేంద్ర , మాజీ తెలుగు యూవత రాష్ట్ర కార్యదర్శి మాసూలు చంద్రమోహన్ , టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కప్పల నరేష్ , బి కే పార్థసారథి అభిమానులు, పార్టీ కార్యకర్తలు మొదలగువారు పాల్గొని జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేయడం జరిగింది. అదేవిధంగా అనంత ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.

## గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు



**కర్నూలు :**కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ గణేష్ నిమజ్జన కార్యక్రమం కోసం ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్టు నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ తెలిపారు. బుధవారం ఆయన కెసి కెనాల్, స్టాంటన్‌పురం ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక ఘాట్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, భక్తులకు ఎలాంటి అంతరాయం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. లైటింగ్, సౌండ్ సిస్టమ్ లను సమగ్రంగా ఏర్పాటు చేశామని వివరించారు. వినాయకఘాట్ వద్ద 7 క్రేన్లు, స్టాంటన్‌పురం వద్ద 2 క్రేన్లు ఏర్పాటు చేశామన్నారు. 16 చోట్ల తాగునీటి సరఫరా పాయింట్లు ఏర్పాటు చేశామన్నారు. ప్రతిఘాట్ వద్ద మూడు షిఫ్ట్‌ల వారిగా మున్సిపల్ అధికారులు సిబ్బంది పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం పూర్తి చేసేందుకు భక్తులందరూ సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ గంగాధర్, ఏఈ జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు

# కబ్జాకు గురైన మాజీ నక్సలైట్ల భూమిని కాపాడండి

**అనంతపురం :**పుట్టపర్తి ఆర్డిఓ కార్యాలయం ముందు నిరసన తెలిపిన మాజీ నక్సలైట్లులోచర్ల విజయభాస్కర్ రెడ్డిపై ఘాటు వ్యాఖ్యలు చేశారు రాజారాం ఈ సందర్భంగా మాట్లాడుతూ పుట్టపర్తి మండలం కప్పలబండ సర్వేనెంబర్ 315లో మాజీ నక్సలైట్లకు కేటాయించిన స్థలాన్ని లోచర్ల విజయ భాస్కర్ రెడ్డి కబ్జా చేశాడని, అతని కబంధహస్తాల నుంచి మా భూములకు విముక్తి కల్పించాలని మాజీ నక్సలైట్, ధరణి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నరేంద్రబాబు అలియాస్ రాజారాం డిమాండ్ చేశారు. బుధవారం ఈ మేరకు అసోసియేషన్ సభ్యు లు, మాజీ నక్సలైట్లు అంతా కలిసి పుట్టపర్తి ఆర్డిఓ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అనంతరం ఆర్డిఓ సువర్ణ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ నక్సలైట్ రాజారాం మాట్లాడుతూ 14 సంవత్సరాల క్రితం మాజీ నక్సలైట్లు మైన మేము పునరావాసం కోసం ధరణి వెల్ఫేర్ అసోసియేషన్ పేరిట భూమి కొనుగోలు చేసి నివాసాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. అయితే మమ్మల్ని లోచర్ల విజయభాస్కర్ రెడ్డి నమ్మించి భూములను ఆక్రమించి, అనర్హులకు నుంచి లక్షలాది





రూపాయలు తీసుకొని పట్టాలు ఇప్పించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఊసరవెల్లి లా వ్యవహరిస్తున్న విజయ భాస్కర్ రెడ్డి తన తప్పును సరిదిద్దుకోకపోతే ధరణి వెల్ఫేర్ సొసైటీ సభ్యుల్లో తిరుగుబాటు వచ్చి ఆయన పాతాళానికి తొక్కుతారని హెచ్చరించారు. ధరణి వెల్ఫేర్ సొసైటీ సభ్యులుఇల్లునిర్మించుకుం టుంటే..విజయభాస్కర్ రెడ్డి గుండాలను పంపి భౌతిక దాడులు చేయించారని ఆరోపించారు. రాజకీయ పార్టీలు విజయభాస్కర్ రెడ్డి వ్యవహార శైలిని గుర్తించాలని అటువంటి వారికి వత్తాసు పలికితే ఆ రాజకీయ పార్టీలకే నష్టమన్నారు. నిజ నిర్ధారణ కమిటీ వేసి అధికారులు సమగ్ర విచారణ జరిపించి 12 సంవత్సరాలుగా ఉన్న ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన రాష్ట్ర అధ్యక్షులు చంద్రాచర్ల హరి, హనుమన్న, బాలు, శ్రీరాములు, పెద్దన్న, కుళ్లాయప్ప, కేశవరెడ్డి, చలపతి, ముత్యాలు బాలరాజు ఆంజనేయులు, గోవిందు, నాగలక్ష్మమ్మ,సరస్వతి, లీలాబాయి, సావిత్రిబాయి,రంగా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అనంతలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ఏర్పాట్ల పరిశీలన

**అనంతపురం :**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అనంతపురం జిల్లా పర్యటించనున్నారు. నగరం లోని శ్రీనగర్ కాలనీలో ఉన్న జిఎంఆర్ గ్రౌండ్స్, ఇంద్రప్రస్థ వద్ద సూపర్ సిక్స్ – సూపర్ హిట్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ లు పాల్గొన నున్నారు. బుధవారం సాయంత్రం ఈ ఏర్పాట్లను ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ జిల్లా ఎస్పీ పి.జగదీష్ జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ గుంటూరు మేయర్, ఉమ్మడి అనంతపురం జిల్లా టిడిపి అబ్జర్వర్ కోవెలమూడి నాని రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్, టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ టిడిపి రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ బీవీ వెంకటరాముడు తదితరులు పరిశీలించారు. మ్యాప్ ద్వారా ఏర్పాట్లను పరిశీలించి వివరాలను ముఖ్యమంత్రి



ప్రోగ్రాం కోఆర్డినేటర్, జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే తదితరులు ఆరా తీశారు. హెలిప్యాడ్, సభాస్థలి, పార్కింగ్, తదితర ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని పలు



సూచనలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, అనంతపురం ఆర్డిఓ కేశవ నాయుడు, డిపిఓ నాగరాజునాయుడు, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, తహసిల్దార్లు హరికుమార్, మోహన్ కుమార్, టిడిపి నాయకులు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో కొత్త (ప్రతిపాదిత) జిల్లాలు.. వాటి పరిధిలోకి వచ్చే అసెంబ్లీ నియోజకవర్గాలు

**పలాస:** ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి, పాతపట్నం
2. శ్రీకాకుళం: శ్రీకాకుళం, ఆముదాలవలస, నరసన్నపేట, ఎచ్చెర్ల, రాజాం
3. మన్యం పార్వతీపురం: పార్వతీపురం, కురుపాం, సాలూరు, పాలకొండ
4. విజయనగరం: విజయనగరం, చీపురుపల్లి, గజపతినగరం, నెల్లిమర్ల, శృంగవరపుకోట, బొబ్బిలి
5. విశాఖపట్నం: భీమిలి, విశాఖ ఈస్ట్, విశాఖ వెస్ట్, విశాఖ నార్త్, విశాఖ సౌత్, గాజువాక, పెందుర్తి
6. అల్లూరి సీతారామరాజు అరకు: అరకు, పాడేరు, మాడుగుల
7. అనకాపల్లి: అనకాపల్లి, చోడవరం, నర్సీపట్నం, యలమంచిలి, పాయకరావుపేట, తుని
8. కాకినాడ: కాకినాడ సిటీ, కాకినాడ రూరల్, ప్రత్తిపాడు, పిఠాపురం, జగ్గంపేట, పెద్దాపురం, రామచంద్రాపురం
9. తూర్పు గోదావరి రాజమహేంద్రవరం: రాజమండ్రి సిటీ, రాజమండ్రి రూరల్, కొవ్వూరు, నిడదవోలు, అనపర్తి, రాజానగరం, రంపచోడవరం
10. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ అమలాపురం: అమలాపురం, ముమ్మిడివరం, గన్నవరం, రాజోలు, కొత్తపేట, మండపేట
11. పశ్చిమ గోదావరి నరసాపురం: తణుకు, ఆచంట, పాలకొల్లు, నరసాపురం, భీమవరం, ఉండి, తాడేపల్లిగూడెం
12. ఏలూరు: ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు, గోపాలపురం, చింతలపూడి, పోలవరం
13. కృష్ణా మచిలీపట్నం: కైకలూరు, గుడివాడ, పెడన, మచిలీపట్నం, అవనిగడ్డ, పామర్రు
14. ఎన్టీఆర్ విజయవాడ: విజయవాడ ఈస్ట్, విజయవాడ వెస్ట్, విజయవాడ సెంట్రల్, తిరువూరు, నూజివీడు, గన్నవరం, పెనమలూరు, మైలవరం
15. అమరావతి: పెదకూరపాడు, తాడికొండ, మంగళగిరి, జగ్గయ్యపేట, నందిగామ
16. గుంటూరు: గుంటూరు ఈస్ట్, గుంటూరు వెస్ట్, తెనాలి, పొన్నూరు, ప్రత్తిపాడు
17. బాపట్ల: బాపట్ల, వేమూరు, చీరాల, రేపల్లె, పర్చూరు
18. పల్నాడు నరసరావుపేట: నరసరావుపేట, చిలకలూరిపేట, సత్తెనపల్లి, గురజాల, మాచర్ల, వినుకొండ
19. మార్కాపురం: మార్కాపురం, ఎర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి, దర్శి
20. ఒంగోలు: ఒంగోలు, అద్దంకి, సంతనూతలపాడు, కొండెపి, కందుకూరు
21. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు: నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, కావాలి, కోవూరు, ఉదయగిరి
22. గూడూరు: గూడూరు, వెంకటగిరి, సర్వేపల్లి, సూళ్లూరుపేట
23. శ్రీ బాలాజీ తిరుపతి: తిరుపతి, శ్రీకాళహస్తి, సత్యవేడు, నగరి, చంద్రగిరి
24. చిత్తూరు: చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు, పలమనేరు, కుప్పం
25. మదనపల్లి: మదనపల్లి, పీలేరు, పుంగనూరు, తంబళ్లపల్లి
26. సత్యసాయి హిందూపురం: హిందూపురం, కదిరి, ధర్మవరం, పుట్టపర్తి, పెనుగొండ, మడకశిర
27. అనంతపురం: అనంతపురం, రాయదుర్గం, కళ్యాణదుర్గం, గుంతకల్లు, ఉరవకొండ, రాప్తాడు, శింగనమల, తాడిపర్తి
28. ఆదోని: ఆదోని, పత్తికొండ, ఆలూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం
29. కర్నూలు: కర్నూలు, డోన్, నందికొట్కూరు, కోడుమూరు
30. నంద్యాల: నంద్యాల, శ్రీశైలం, ఆళ్లగడ్డ, బనగానపల్లె, పాణ్యం
31. వైఎస్సార్ కడప: కడప, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు, కమలాపురం, పులివెందుల
32. అన్నమయ్య రాజంపేట: రాజంపేట, రైల్వే కోడూరు, రాయచోటి, బద్వేలు

# జనసేన రాయలసీమ కోఆర్డినేటర్ దారం అనిత ఆధ్వర్యంలో మదనపల్లె పలు ప్రాంతాలలో ఘనంగానజన్మదిన వేడుకలు

**మదనపల్లి :**మదనపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఉదయం 10 గంటలకు సిపిఎం లోని నల్లవీర గంగమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి పవన్ కళ్యాణ్ కు శుభం జరగాలని కోరుకున్నారు పార్టీ పిలుపు మేరకు పండ్లు బ్రెడ్ రోగులకు సిటిఎం హాస్పిటల్ లో పంచడమైనది. 11 గంటలకు సిటిఎంలోని గంగులప్ప ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ మరియు భోజన వితరణ చేసి అనంతరం మదనపల్లి శాసన సభ్యులు, దారం అనిత ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేయడమైనది. మధ్యాహ్నం కర్ణాటక ముల్బాగిల్ నాచల్లి గ్రామంలో కర్ణాటక జనసేన పవన్ కళ్యాణ్ యూత్ అధ్యక్షులు సుబ్బు వారి కీం ఆధ్వర్యంలో నిరుపేద అయిన జనసైనికునికి ఉచిత గృహం ప్రారంబించి ఇవ్వడమైనది. సాయంత్రం 7 గంటలకు అమ్మ చెరువు మిట్ట గంగమ్మ గుడి ప్రాంగణంలో మేకల శివశంకర ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకురాలు డి కె చైతన్య ఆది కేశవు లు మరియు




మదనపల్లి జనసేన నాయకులు శ్రీరామ రామాంజ నేయులు పాల్గొన్నారు. అనంతరం వెలుగు పాఠశాల యందు మేకల శంకర సుధాకర్ లక్ష్మీపతి ఆధ్వర్యంలో మానసిక వికలాంగులకు



భోజనాలు ఏర్పాటు చేయడమైనది అనంతరం కర్ణాటక రాష్ట్రంలోని ముల్లుబాగల్ నియోజకవర్గంలో జనసైనికు డు సుబ్రహ్మణ్యం పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఇల్లు లేని పేదకు పవన్ కళ్యాణ్ బర్త్ డే గిఫ్ట్ గా ఒక ఇంటిని నిర్మించి అతనికి ఈరోజు బర్త్డే సందర్భంగా ఇవ్వడం జరిగినది ఇది చాలా గొప్ప కార్యక్రమంగా భావిస్తున్నాం ఇఓలా పలు కార్యక్రమాలు రోజంతా నిర్వహించడమైనది

# బార్లీ నీళ్ళతో అద్భుతమైన ప్రయోజనాలు- బీపీ, షుగర్ కంట్రోల్..!!



బార్లీ నీళ్లు. ఈ నీళ్లను తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. బార్లీ గింజల్లో అనేక పోషకాలు, ఔషధ విలువలు ఉంటాయి. ఇవి పలు వ్యాధులను నయం చేస్తాయి. గుప్పెడు బార్లీ గింజలను తీసుకుని నీటిలో వేసి మరిగించి ఆ నీటిని వడకట్టి గోరు వెచ్చగా ఉండగానే అందులో కాస్త తేనె, నిమ్మరసం కలిపి తాగేయాలి. ఇలా చేస్తుంటే అనేక లాభాలను పొందవచ్చు. బార్లీ గింజల్లో బీటా గ్లూకాన్ ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా అడ్డుకుంటుంది. దీంతో పాటుగా అనేక రకాల ప్రయోజనాలు ఉన్నాయి.బార్లీ నీటితో ఆరోగ్య పరమైన ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. బార్లీ గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తుంది. దీని వల్ల జీర్ణవ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. దీంతో అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్దకం వంటి సమస్యలు తగ్గుతాయి. అతిగా ఆహారం తింటున్ నవారు బార్లీ నీళ్లను రోజూ తాగుతుంటే ఫలితం ఉంటుంది. బార్లీ గింజల్లో ఉండే బీటా గ్లూకాన్ శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. బీపీ నియంత్రణలో ఉంటుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. బార్లీ నీటిలో అద్భుతమైన డిటాక్సిఫయింగ్ గుణాలు ఉంటాయి. కిడ్నీ స్టోన్లు కరిగిపోతాయి. కిడ్నీల పనితీరు మెరుగు పడుతుంది. బార్లీ గింజల నీళ్లను రోజూ తాగుతుంటే కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చుని చెబుతున్నారు.

# బెంగళూరు బుల్స్‌కు వరుసగా రెండో ఓటమి



విశాఖలోని పోర్టు స్టేడియంలో ప్రో కబడ్డీ లీగ్ 12వ సీజన్లో భాగంగా దబాంగ్ ఢిల్లీ, బెంగళూరు బుల్స్ మధ్య జరిగిన మ్యాచ్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ మ్యాచ్‌లో దబాంగ్ ఢిల్లీ 41-34 తేడాతో బెంగళూరు బుల్స్‌పై అద్భుతమైన విజయాన్ని నమోదు చేసింది. దీంతో ఢిల్లీ ఈ సీజన్లో తమ మొదటి విజయాన్ని సాధించగా.. బెంగళూరు బుల్స్‌కు ఇది వరుసగా రెండో ఓటమి. దబాంగ్ ఢిల్లీ కెప్టెన్ అశు మాలిక్ ఈ మ్యాచ్‌లో 15 పాయింట్లతో అద్భుతంగా రాణించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మ్యాచ్ ఆరంభం నుంచే ఢిల్లీ తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. మూడో నిమిషంలో 2-1 ఆధిక్యంలో ఉన్నప్పుడు.. ఢిల్లీ డిఫెన్స్ 'డూ ఆర్ డై' రైడ్‌లో బుల్స్ రైడర్ ఆకాష్ షిండేను ఔట్ చేసి తమ బలమైన వ్యూహాన్ని చూపించింది. ఐదో నిమిషంలో అశు మాలిక్ చేసిన సూపర్ రైడ్‌తో ఢిల్లీ స్కోర్ 6-1కి పెరిగి బెంగళూరు బుల్స్‌ను ఆలౌట్ చేసే దిశగా నెట్టింది. సూపర్ టాకిల్ సమయంలో కూడా అశు మాలిక్ పాయింట్లు సాధించాడు. అనంతరం ఢిల్లీ డిఫెన్స్ అద్భుతంగా పనిచేసి 10-3 ఆధిక్యం సాధించింది. ఢిల్లీ ఆలౌట్ తర్వాత కూడా పాయింట్లు సాధిస్తూ ఆధిక్యాన్ని 12-3కి పెంచుకుంది. అయితే యోగేష్.. అశు మాలిక్‌ను ఔట్ చేయడంతో బెంగళూరు బుల్స్ కొంత ఊరట పొందింది. కానీ ఢిల్లీ జట్టు ఆటగాడు నీరజ్ మళ్లీ ఆధిక్యాన్ని 8 పాయింట్ల తేడాతో నిలబెట్టాడు. హాఫ్‌టైమ్ సమయంలో 21-11 ఆధిక్యంలో నిలిచింది. రెండో సగంలో అశు మాలికత్ మరోసారి బుల్స్‌ను ఆలౌట్ చేసి ఢిల్లీకి 28-13 ఆధిక్యం తెచ్చి పెట్టాడు. చివరి ఐదు నిమిషాల్లో బుల్స్ పోరాటం కొనసాగించినప్పటికీ.. అప్పటికే ఆలస్యం కావడంతో పాయింట్ల తేడాను పూడ్చలేకపోయింది. దీంతో దబాంగ్ ఢిల్లీ 41-34 తేడాతో మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. ఢిల్లీ జట్టులో నీరజ్ నర్వాల్(7), ఫజల్ అత్రాచలి, సౌరవ్ నందల్(చెరో 3 పాయింట్లు) కూడా బాగా ఆడారు. మరోవైపు బెంగళూరు బుల్స్‌లో ఆకాష్ షిండే(3) నిరాశపరిచాడు. అయితే ఆకాష్ మాలిక్(8), అలీరేజా మీర్జైన్(10) కొంత మెరుగైన ప్రదర్శన కనబరిచారు.

విశాఖపట్నంలోని పోర్టు స్టేడియంలో జరిగిన ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) మ్యాచ్‌లో జైపూర్ పింక్ పాంథర్స్, మూడు సార్లు ఛాంపియన్ పట్నా పైరేట్స్ మధ్య హోరాహోరీ పోరు జరిగింది. చివరి వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో జైపూర్ పింక్ పాంథర్స్ 39-36 తేడాతో విజయం సాధించింది. జైపూర్ జట్టు తరపున యువ రైడర్ నితిన్ కుమార్ ధంకర్ అద్భుతంగా రాణించి 13 పాయింట్లతో మ్యాచ్ స్టార్‌గా నిలిచాడు. అతనికి తోడుగా, తన పీకేఎల్ అరంగేట్రం చేసిన అలీ సమాది చౌబ్‌తారాష్ కూడా 8 పాయింట్లు సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మ్యాచ్ ఆరంభంలోనే జైపూర్ ఆధిక్యం సాధించింది. నితిన్ కుమార్ రైడింగ్‌లో పాయింట్లు సాధించగా, నితిన్ రావల్, రోనక్ సింగ్, రెజా మిర్‌బఘేరి డిఫెన్స్‌లో రాణించారు. దీంతో మొదటి పది నిమిషాల్లోనే జైపూర్ 10-8 ఆధిక్యాన్ని సాధించింది. అనంతరం రెజా మిర్‌బఘేరి చేసిన ఒక కీలకమైన టాకిల్‌తో జైపూర్, పట్నా పైరేట్స్‌ను ఆలౌట్ చేసి తమ ఆధిక్యాన్ని 21-16కి పెంచుకుంది. మరోవైపు, పట్నా పైరేట్స్ తరపున కెప్టెన్ మణిందర్ సింగ్ ఒంటరి పోరాటం చేసి 15 పాయింట్లతో మెరిశాడు. అతనికి సుధాకర్ మరుతుముత్తు (9 పాయింట్లు), అయాన్ లోచ్చబ్ మద్దతునిచ్చారు. రెండో అర్ధభాగంలో మణిందర్ సింగ్ తన సూపర్-10 పూర్తి చేసి పట్నాకు ఆశలు రేపాడు. అలీ సమాది చౌబతారాష్ తన వేగం, నైపుణ్యంతో జైపూర్ ఆధిక్యాన్ని ఆరు పాయింట్ల వరకు పెంచినప్పటికీ, మణిందర్ సింగ్ రెండు పాయింట్ల రైడ్‌తో ఆధిక్యాన్ని నాలుగు పాయింట్లకు తగ్గించి మ్యాచ్‌ను మరింత ఉత్కంఠగా మార్చాడు. చివరి వరకు పట్నా జట్టు పోరాడినప్పటికీ, నితిన్ కుమార్, అలీ సమాదిల నిలకడైన ప్రదర్శనతో జైపూర్ పింక్ పాంథర్స్ విజయం సాధించింది. ఈ మ్యాచ్ అభిమానులకు మంచి వినోదాన్ని పంచిపెట్టింది.

# సంబరాల్లో విషాదంపై విరాట్ కోహ్లీ ఎమోషనల్ పోస్ట్

క్రికెట్ ఆటకు భారతదేశంలో ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ మరెక్కడా లేదని చెప్పవచ్చు! ముఖ్యంగా యువతరం ఎంతో ఇష్టపడే క్రికెట్, జీవితంలో ఒక ఏమోషన్‌గా మారిపోయింది. IPLతో అభిమానం మరింత పెరిగింది. ముఖ్యంగా ఎన్నో ఏళ్ల ఎదురుచూపుల తర్వాత ఒక ఫ్రాంచైజీ ట్రోఫీ గెలిస్తే అది మరింత ప్రత్యేకంగా ఉంటుంది. అలాంటి సందర్భం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు 2024లో వచ్చింది. కానీ ఆ విజయ సంబరాలు విషాదంలో ముగిసాయి. కోట్ల మంది ఫ్యాన్స్ ఆనందంలో మునిగిపోతుంటే, చరిత్రలో నిలిచిపోయేలా ఒక దుర్ఘటన చోటుచేసుకుంది. ఇక ఆ ఘటనపై విరాట్ కోహ్లీ తాజాగా ఒక వివరణ ఇవ్వడం వైరల్ అవుతోంది. 2024 జూన్ 4న బెంగళూరులోని ఎం.చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ తొలి ఐపీఎల్ ట్రోఫీ విజయోత్సవం జరిగింది. దాదాపు 2.5 లక్షల మంది అభిమానులు ఒకేచోట గుమికూడారు. ఆనందం, కేరింతలు, పాటలు అన్నీ నడుస్తున్న వేళ ఒక్కసారిగా నియంత్రణ తప్పింది. జనసంద్రంలో గందరగోళం ఏర్పడి తొక్కిసలాట జరిగింది. ఆ క్షణాల్లోనే 11 మంది ప్రాణాలు కోల్పోయారు. వందలాది మంది గాయపడ్డారు. ఒక టీమ్ సెలబ్రేషన్స్‌తో పండుగ కావాల్సిన సందర్భం విషాద వాతావరణం సృష్టించింది. ఆ రోజు జరిగిన దుర్ఘటనపై విచారణకు ఆదేశాలు జారీ అయ్యాయి. నివేదికల ప్రకారం, సరైన అనుమతులు లేకుండా భారీగా ప్రజలను ఆహ్వానించడం, తగిన సెక్యూరిటీ లేకపోవడం ప్రధాన కారణాలుగా తేలింది. సోషల్ మీడియా ద్వారా ఆర్సీబీ విస్తృతంగా ఫ్యాన్స్‌కి ఆహ్వానం పంపినందు వల్లనే జనాలు అధికంగా వచ్చారని అధికారులు చెప్పారు. పోలీసులు కూడా తక్కువ సంఖ్యలో ఉండటం వల్ల గుమికూడిన జనాన్ని కంట్రోల్ చేయలేకపోయారని అంగీకరించారు. ఫలితంగా ఫ్రాంచైజీనే బాధ్యత వహించాలని విమర్శలు వచ్చాయి. ఆర్సీబీలో ప్రధాన ఆటగాడిగా ఉన్న విరాట్ కోహ్లీ, ఆ ఉత్సవాల్లో ముఖ్య పాత్ర పోషించాడు. కానీ ఈ ఘటన తర్వాత ఆయన మనసు బరువెక్కింది. "మన ఫ్రాంచైజీ చరిత్రలో అత్యంత సంతోషకరమైన రోజు విషాదంగా మారింది. ఆ రోజు జీవితంలో మరచిపోలేని బాధ" అని అన్నారు. "ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల కోసం నేను ప్రార్థిస్తున్నాను. వారి నష్టం ఇప్పుడు మన జట్టు కథలో భాగం. ఇక నుంచి జాగ్రత్త, గౌరవం, బాధ్యతతో ముందుకు వెళ్తాం" అని కోహ్లీ అన్న మాటలు అభిమానుల హృదయాలను కదిలించాయి. ఈ విషాదం తర్వాత ఆర్సీబీ ఫ్రాంచైజీ వెంటనే చర్యలు తీసుకుంది. మరణించిన వారి కుటుంబాలకు 25 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించింది. "ఆర్సీబీ కేర్స్" పేరుతో ఒక ఫౌండేషన్‌ను కూడా ప్రారంభించింది. దీని ద్వారా భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసే చర్యలు తీసుకోవాలని హామీ ఇచ్చింది. స్టేడియం అధికారులు, లీగ్ నిర్వాహకులు, పోలీసులు కలిసి భద్రతా మార్గదర్శకాలు కఠినంగా పాటించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని స్పష్టం చేసింది. ఆ రోజు జరిగిన విషాదం ఇంకా అభిమానుల మనసుల్లో చెరగని ముద్ర వేసింది. ఒకవైపు తమ జట్టు విజయంపై గర్వం, మరోవైపు నిరపరాధుల ప్రాణనష్టం పై బాధ. ఇక విరాట్ కోహ్లీ స్పందన, ఆర్సీబీ చర్యలు అభిమానులకు కొంత ఊరటనిచ్చాయి. కానీ ఆ రోజు సంబరాల్లో కలిసిన కన్నీటి జ్ఞాపకం మాత్రం ఎప్పటికీ



మరవలేనిది. ఇకనైనా ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చాలా జాగ్రత్తలు తీసుకోవాలి అని ఫ్యాన్స్ రిక్వెస్ట్ చేస్తున్నారు.

## అమాంతం బరువు తగ్గిన
# రోహిత్ శర్మ

భారత క్రికెట్ జట్టుకు అద్భుతమైన కెప్టెన్‌లలో రోహిత్ శర్మ ఒకరు. అంతర్జాతీయ స్థాయిలో భారత్‌కు చిరస్మరణీయ విజయాలు అందించి సక్సెస్‌ఫుల్ కెప్టెన్‌గా రోహిత్ శర్మ గుర్తింపు పొందాడు. టీ20, టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన హిట్‌మ్యాన్ 2027 ప్రపంచకప్ వరకు వన్డే క్రికెట్‌లో కొనసాగాలని భావిస్తున్నాడు. అనంతరం క్రికెట్ నుంచి వైదొలగాలననే ప్రణాళికలో రోహిత్ ఉన్నాడు. అతడి క్రికెట్ పక్కనపెడితే రోహిత్ శర్మ బరువు తగ్గాడనే వార్త వైరల్‌గా మారింది. ఏకంగా 20 కిలోల బరువు తగ్గాడని.. స్లిమ్ అయ్యాడని చర్చ జరుగుతోంది. కొంతకాలంగా రోహిత్ శర్మ ఫిట్‌నెస్‌పై చర్చ జరుగుతోంది. రోహిత్ ఫిట్‌గా లేదని.. ప్రదర్శన పేలవంగా ఉందని తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే అక్టోబర్‌లో ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్ తర్వాత విరాట్, రోహిత్‌లను వన్డే జట్టు నుంచి తప్పించేందుకు బీసీసీఐ యోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. 2027 ప్రపంచకప్ టోర్నీకి శుభ్‌మన్ గిల్ సారథ్యంలో జట్టు వెళ్తుందనే వార్తలు కలకలం రేపుతున్నాయి. ఫిట్‌నెస్ లేని రోహిత్ శర్మతో ఐసీసీ వన్డే ట్రోఫీ కష్టమనే అభిప్రాయం నేపథ్యంలో హిట్‌మ్యాన్ తన ఫిట్‌నెస్‌పై దృష్టి సారించారని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. 2024 శ్రీలంక వన్డే సిరీస్ పూర్తి చేయడానికి ముందు రోహిత్ శర్మ తన ఫిట్‌నెస్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాడు. రోహిత్ శర్మ తన శరీరాన్ని తిరిగి ఫిట్‌గా మార్చుకోవడానికి తీవ్రంగా కృషి చేస్తున్నాడని తెలుస్తోంది. ఇటీవల మాజీ కోచ్ అభిషేక్ శర్మతో కలిసి బెంగళూరులోని ఎన్‌సీఏలో జరిగిన ఫిట్‌నెస్ పరీక్షలో రోహిత్ శర్మ పాల్గొని ఉత్తీర్ణుడయ్యాడు. ఇప్పుడు అతను పూర్తి ఫిట్‌నెస్‌ను తిరిగి పొందాడనే వార్త అతడి అభిమానులను సంతోషపరుస్తోంది. ఈ క్రమంలో రోహిత్ శర్మ దాదాపు 20 కిలోల బరువు తగ్గాడని తెలుస్తోంది. 95 కిలోల నుంచి 75 కిలోలకు చేరాడని సమాచారం.




# బిగ్‌బాష్ లీగ్‌లోకి అశ్విన్ ఎంట్రీ




భారత క్రికెట్‌లో ఇప్పటివరకు ఎంతోమంది లెజెండరీ ప్లేయర్స్ వేర్వేరు ఫార్మాట్లలో తమ ముద్ర వేశారు. కానీ ఐపీఎల్‌కి గుడ్‌బై చెప్పిన కొద్ది రోజుల్లోనే మరో అంతర్జాతీయ లీగ్‌లో అడుగుపెట్టే అవకాశాలు వస్తే ఎలా ఉంటుంది ఇదే ఇప్పుడు క్రికెట్ అభిమానుల్లో హాట్ టాపిక్ అయింది. రవిచంద్రన్ అశ్విన్ లాంటి లెజెండరీ బౌలర్ ఐపీఎల్ తర్వాత, భారీ క్రేజ్‌తో కొనసాగుతున్న ఒక విదేశీ లీగ్‌లో ఆడవచ్చని సమాచారం బయటకు రావడంతో ఆసక్తి మరింత పెరిగింది. ఒకవేళ ఇది నిజమైతే ఇండియన్ క్రికెట్ చరిత్రలో కొత్త కొత్త ట్రెండ్ ప్రారంభం అయినట్లే! ఇది అభిమానుల్లో ఆసక్తి, ఆత్రుతను పెంచుతోంది. అశ్విన్ పేరు వినగానే అందరికీ గుర్తొచ్చేది అతని మ్యాజికల్ ఆఫ్ స్పిన్. టెస్ట్ క్రికెట్‌తోపాటు, ఐపీఎల్‌లోనూ తన ప్రతిభను నిరూపించుకున్న ఈ ఆటగాడు ఎప్పుడూ సరికొత్త ట్రిక్స్‌తో ప్రత్యర్థులను కంగారు పెడతాడు. అశ్విన్ 2011 వరల్డ్ కప్ టీమ్‌లో కూడా ఉన్నాడు. తరువాతి దశల్లో భారత క్రికెట్‌లో కీలక ఆటగాడిగా ఎదిగాడు. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ తరపున తన ప్రాతినిధ్యం వహించాడు. ఇందులో తన అద్భుత ప్రదర్శనతో ఆయా జట్ల విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. 38 ఏళ్ల వయసులో కూడా క్రికెట్ పట్ల చూపుతున్న ప్యాషన్ నిజంగా ప్రేరణాత్మకం. క్రికెట్ వరల్డ్‌లో ఐపీఎల్ తర్వాత అత్యంత ఆదరణ ఉన్న టోర్నీ 'బిగ్‌బాష్ లీగ్'. క్రికెట్ ఆస్ట్రేలియా ఈ లీగ్‌ను ప్రతీ ఏడాది డిసెంబర్- జనవరిలో నిర్వహిస్తుంది. సాధారణంగా భారత ఆటగాళ్లు విదేశీ లీగుల్లో ఆడటానికి అనుమతి లేదు. అలా ఆడాలి అనుకుంటే పూర్తిస్థాయిలో ఇండియన్ క్రికెట్‌కు దూరం కావ్సల్సిందే. బీసీసీఐ కి సంబంధించిన ఎలాంటి లీగ్స్, టోర్నీలలో ఆడటానికి వీలుండదు. అయితే అశ్విన్ ఇటీవల ఐపీఎల్ కు రిటైర్మెంట్ ఇచ్చాడు. దీంతో అతనికి ఫారిన్ లీగుల్లో ఆడేందుకు అవకాశం ఉంది. ఈ క్రమంలోనే ఫారిన్ లీగ్ ఫ్రాంచైజీల నుంచి అశ్విన్‌కు ఆఫర్లు వస్తున్నట్లు తెలుస్తోంది. రీసెంట్‌గా ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు సీఈఓ టాడ్ గ్రీన్‌బర్గ్ ఇప్పటికే అశ్విన్‌తో సంప్రదింపులు జరిపారని వార్తలు వచ్చాయి. ఆయన మాట్లాడుతూ "అశ్విన్ లాంటి ఛాంపియన్ ఆటగాడు మా బిగ్‌బాష్ లీగ్ కి వస్తే ఆస్ట్రేలియా క్రికెట్‌కు లాభం" అని అన్నారు. అతడి అనుభవం, ప్రఖ్యాతి బీబీఎల్ స్థాయి పెంచుతుందని నమ్ముతున్నారు. కానీ సమస్య ఏమిటంటే, ఇప్పటికే ఎక్కువ జట్లు తమ బడ్జెట్‌ను పూర్తిస్థాయిలో వినియోగించాయి. అందువల్ల ప్రత్యేక కాంట్రాక్టులు, స్పాన్సర్ ఆధారిత డీల్స్ ద్వారా అశ్విన్‌ను తీసుకోవాలని బోర్డు ప్రయత్నిస్తోంది. ఆటగాడిగా మాత్రమే కాకుండా కోచ్‌గా, క్రికెట్ అనాలిస్ట్‌గా కూడా అశ్విన్ తన భవిష్యత్‌ను నిర్మించుకోవాలని అనుకుంటున్నాడు. ఇప్పటికే తన పాడ్‌కాస్ట్‌ల ద్వారా అభిమానులతో నేరుగా కనెక్ట్ అవుతూ ఉన్నాడు. బీబీఎల్ లాంటి లీగ్‌లో ఆడటం ద్వారా కోచింగ్‌లోనూ కొత్త విషయాలు నేర్చుకోవచ్చని, మీడియా రోల్స్ లో కూడా అవకాశాలు వెతుక్కోవచ్చని భావిస్తున్నాడు. ఇది కేవలం ఒక లీగ్‌లో ఆడటమే కాకుండా, భవిష్యత్తులో క్రికెట్‌లోనే ఓ రోల్ సంపాదించుకోవచ్చు! ఇప్పుడు అభిమానుల మదిలో ఉన్న ప్రధాన ప్రశ్న, అశ్విన్ బీబీఎల్‌లో ఏ జట్టు తరపున ఆడతాడు మెల్బోర్న్ స్టార్స్ లేదా రెనిగేడ్స్ జట్లు అశ్విన్‌ను తీసుకోవచ్చని చెబుతున్నారు. ఇది జరిగితే బీబీఎల్‌కు దక్షిణాసియా మార్కెట్‌లో మంచి రెస్పాన్స్ ఉంటుంది. అతని అడుగులు ఇతర భారత ఆటగాళ్లకు కూడా మార్గం చూపే అవకాశం ఉంది. ఐపీఎల్ తర్వాత కెరీర్ కొనసాగించాలనుకునే వారికి ఇది ప్రేరణగా నిలుస్తుంది. మొత్తంగా చూస్తే, అశ్విన్ బీబీఎల్‌లో అడుగు పెడతాడా లేదా అనేది ఇంకా క్లారిటీ రాలేదు. కానీ ఆయన పేరు వినిపించడం కూడా లీగ్‌కు కొత్త ఊపు తీసుకువచ్చింది. ఇది ఒక ఆటగాడి వ్యక్తిగత ప్రయాణం మాత్రమే కాదు, భారత క్రికెట్ భవిష్యత్తులో ఒక కొత్త ట్రెండ్ కూడా కావచ్చు. అశ్విన్ అడుగులు ఇతర ఇండియన్ స్టార్లకు దారి చూపవచ్చు. మరి అతని నిర్ణయం ఎలా ఉంటుందో చూడాలి.

## సోనీ బేకర్ పరమ చెత్త
# రికార్డ్ నమోదు

క్షిణాఫ్రికాతో జరిగిన తొలి వన్డేలో ఇంగ్లాండ్ యువ పేసర్ సోనీ బేకర్ అంతర్జాతీయ క్రికెట్లోకి అడుగుపెట్టాడు. తన అరంగేట్రంలోనే అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచి సోనీ అవాంఛనీయ రికార్డును సృష్టించాడు. లీడ్స్‌లోని హెడింగ్లీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ కేవలం 131 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో దక్షిణాఫ్రికా ఐడెన్ మార్క్రామ్, ర్యాన్ రికెల్టన్ అద్భుతమైన బ్యాటింగ్ తో ఆకట్టుకున్నారు. ఐడెన్ మార్క్రామ్ చేసిన ఈ దాడితో సోనీ బేకర్ పూర్తిగా నిరాశ చెందాడు. ఫలితంగా, 22 ఏళ్ల ఈ ఫాస్ట్ బౌలర్ 7 ఓవర్లలో 76 పరుగులు చేశాడు. దీంతో, ఇంగ్లాండ్ తరపున వన్డే అరంగేట్రంలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా సోనీ బేకర్ అవాంఛనీయ రికార్డును కలిగి ఉన్నాడు. ఈ అవాంఛనీయ రికార్డు గతంలో లియామ్ డాసన్ పేరిట ఉండేది. 2016లో పాకిస్థాన్‌పై వన్డే అరంగేట్రం చేసిన డాసన్ 8 ఓవర్లలో 70 పరుగులు ఇచ్చాడు. దీంతో అరంగేట్రంలోనే అత్యధిక పరుగులు చేసిన ఇంగ్లీష్ బౌలర్‌గా నిలిచాడు. ఇప్పుడు, ఈ అవాంఛిత రికార్డును సోనీ బేకర్ సృష్టించాడు.



# పున్నమి సరస్సులో పుట్టిన వెన్నెల శిల్పం .. శ్రీనిధి శెట్టి!




వెండితెరపై విరిసిన కలువల మాదిరిగా చాలామంది అందమైన కథానాయికలు కనిపిస్తూ ఉంటారు. అందానికి ఉదాహరణలే తప్ప నిర్వచనాలు ఉండవు. ఎవరి అందం వారిది .. ఎవరి ప్రత్యేకత వారిది. విశాలమైన నేత్రాలతో మనసులు కొల్లగొట్టేవారు కొందరైతే, సంపెంగ మొగ్గలాంటి నాసికతో చూపులు కట్టిపడేసేవారు మరికొందరు. చక్కని మందహాసంతో మంత్రం వేస్తూ, ఆకర్షణీయమైన చీరకట్టుతో ఆకట్టుకునేది ఇంకొందరు.

అలా మంత్రముగ్ధులను చేసే అందమైన కథానాయికల జాబితాలో శ్రీనిధి శెట్టి కూడా కనిపిస్తుంది. నాజూకుతనానికి నమూనాగా కనిపించే శ్రీనిధి శెట్టి, మోడలింగ్ వైపు నుంచి సినిమాలలోకి వచ్చింది. తొలి సినిమా 'కేజీఎఫ్'తోనే సంచలన విజయాన్ని అందుకుంది. అంతేకాదు ఎంతోమంది అభిమానులను సంపాదించుకుంది. తన హైట్ వైపు నుంచి ఆమె ఎక్కువ మార్కులు కొట్టేసింది. ఎన్నో ఆఫర్లు ఆమె గుమ్మం ముందుకు తీసుకొచ్చిన సినిమా ఇది. అయినా ఆమె అంగీకరించిన ప్రాజెక్టులు చాలా తక్కువ.

'కోబ్రా' సినిమాతో కోలీవుడ్ కి పరిచయమైన శ్రీనిధి శెట్టి, ఆ తరువాత ' హిట్ 3' సినిమాతో తెలుగు తెరపైకి వచ్చింది. 'హిట్ 3' సినిమా మంచి వసూళ్లను రాబట్టింది. అంతే కాదు ఇక్కడ ఆమె అభిమానుల సంఖ్య పెరిగేలా చేయగలిగింది. ఆ తరువాత ఆమె తెలుగులోనే సిద్ధూ జొన్నలగడ్డ జోడీగా, 'తెలుసు కదా' అనే సినిమా చేసింది. నీరజ కోన దర్శకత్వం వహించిన ఈ సినిమా, అక్టోబర్ 17వ తేదీన థియేటర్లకు రానుంది.

ఈ నేపథ్యంలోనే ఆమె వెంకటేశ్ సరసన సందడి చేయనున్నట్టుగా కొన్ని రోజులుగా ఒక వార్త షికారు చేస్తోంది. వెంకటేశ్ - త్రివిక్రమ్ కాంబినేషన్ లో ఒక ప్రాజెక్టు పట్టాలెక్కింది. త్వరలోనే రెగ్యులర్ షూటింగు మొదలు కానుంది. ఇందులో ఇద్దరు కథానాయికలు ఉంటారట. ఒక కథానాయికగా శ్రీనిధి శెట్టిని తీసుకున్నారని వినికిడి. ఈ జోడీ చాలా బాగుంటుందని అంటున్నారు. అదే నిజమైతే, ఇక్కడ శ్రీనిధి జోరు కొనసాగడం ఖాయమేనని అనుకోవాలి.

# ఈ-కామర్స్ సంస్థలకు సోనాక్షి సిన్హా వార్నింగ్




తన ఫొటోలను అనుమతి లేకుండా వ్యాపార ప్రయోజనాల కోసం వాడుకుంటున్న కొన్ని ఈ-కామర్స్ సంస్థలపై బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తన చిత్రాలను వెంటనే తొలగించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని సోషల్ మీడియా వేదికగా హెచ్చరించారు. తాను తరచుగా ఆన్‌లైన్‌లో షాపింగ్ చేస్తుంటానని, ఆ సమయంలో కొన్ని ప్రముఖ వెబ్‌సైట్లలో తన ఫొటోలను చూసి షాక్ అయినట్లు సోనాక్షి తెలిపారు. తన అనుమతి కానీ, కనీసం సమాచారం కానీ లేకుండా తన వ్యక్తిగత ఫొటోలను వాణిజ్య ప్రకటనల కోసం వాడుకోవడం నైతికంగా సరైంది కాదని ఆమె అన్నారు. "ఏదైనా డ్రెస్ లేదా ఆభరణం నచ్చితే, ఆ బ్రాండ్ వివరాలతో సోషల్ మీడియాలో పోస్ట్ పెడతాను. అంతమాత్రాన నా ఫొటోలను మీ వెబ్‌సైట్‌లో పెట్టుకుని వ్యాపారం చేసుకుంటానంటే అస్సలు ఊరుకోను. వెంటనే నా ఫొటోలు తొలగించండి, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని తన పోస్టులో సోనాక్షి సిన్హా హెచ్చరించారు. సెలబ్రిటీల ఫొటోలను వారి అనుమతి లేకుండా వ్యాపారానికి వాడుకోవడం సరికాదంటూ సోనాక్షి తీసుకున్న ఈ స్టాండ్‌కు పలువురు నెటిజన్లు మద్దతు తెలుపుతున్నారు. ఇక సినిమాల విషయానికొస్తే, సోనాక్షి సిన్హా ఇటీవల 'నికితా రాయ్' అనే సైకలాజికల్ థ్రిల్లర్‌తో ప్రేక్షకులను పలకరించారు. ఆమె సోదరుడు ఖుష్ ఎస్ సిన్హా దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అర్జున్ రాంపాల్, పరేశ్ రావల్ కీలక పాత్రలు పోషించారు. గతేడాది విడుదలైన 'హీరామండీ' వెబ్‌సిరీస్‌తో కూడా సోనాక్షి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.

# బెల్లంకొండ 'కిష్కింధపురి' ట్రైలర్ వచ్చేసింది..



యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటించిన హారర్ థ్రిల్లర్ 'కిష్కింధపురి'. వినూత్నమైన టైటిల్‌తో ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించిన ఈ చిత్రం ఇప్పుడు విడుదలకు సిద్ధమైంది. తాజాగా చిత్రబృందం ట్రైలర్‌ను విడుదల చేయడంతో పాటు, సినిమా విడుదల తేదీని అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమా ఈ నెల 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా విడుదలైన ఈ ట్రైలర్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఉత్కంఠభరితమైన సన్నివేశాలు, భయానకమైన విజువల్స్‌తో ట్రైలర్ ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా ట్రైలర్ చివర్లో అనుపమ పరమేశ్వరన్ భయపెట్టే లుక్‌లో కనిపించడం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. బెల్లంకొండ తన పవర్‌ఫుల్ నటనతో మరోసారి మెప్పించబోతున్నారని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. ఈ చిత్రానికి కౌశిక్ పెగళ్లపాటి దర్శకత్వం వహిస్తున్నారు. ఇదిలా ఉండగా, 'కిష్కింధపురి' సినిమా సెన్సార్ కార్యక్రమాలను కూడా పూర్తి చేసుకుంది. చిత్రంలోని తీవ్రమైన హారర్ సన్నివేశాల కారణంగా సెన్సార్ బోర్డు ఈ సినిమాకు 'ఏ' సర్టిఫికేట్ జారీ చేసింది. సినిమా రన్‌టైమ్ 2 గంటల 5 నిమిషాలుగా ఖరారు చేశారు. ఒక హారర్ థ్రిల్లర్‌కు ఇది సరైన నిడివి అని, కథను ఎక్కడా సాగదీయకుండా ఉత్కంఠగా చెప్పేందుకు ఇది దోహదపడుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చైతన్ భరద్వాజ్ అందిస్తున్న సంగీతం, నేపథ్య సంగీతం సినిమాలోని హారర్ మూడ్‌ను మరింత పెంచుతుందని చిత్రబృందం ధీమా వ్యక్తం చేస్తోంది. ఇప్పటికే టీజర్, ట్రైలర్‌తో మంచి బజ్ క్రియేట్ చేసిన 'కిష్కింధపురి' థియేటర్లలో ప్రేక్షకులకు ఎలాంటి అనుభూతిని ఇస్తుందో చూడాలి.


# ఈ సినిమాతో ప్రేక్షకులకు పాత రోజులు గుర్తుకు వస్తాయి



## : లిటిల్ హార్ట్స్ కథానాయకి శివానీ నాగారం

ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యే అంశాలున్న సినిమా లిటిల్ హార్ట్స్ అని ఆ సినిమా కథానాయిక శివానీ నాగారం పేర్కొన్నారు. 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న శివానీ ఇటీవల 'లిటిల్‌హార్ట్స్' సినిమాలో నటించారు. ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ పతాకంపై సాయి మార్తాండ్ దర్శకత్వంలో ఆదిత్య హాసన్ నిర్మాతగా ఈ సినిమా రూపొందగా, బన్నీ వాస్, వంశీ నందిపాటి విడుదల చేస్తున్నారు. లిటిల్ హార్ట్స్ ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వస్తున్న సందర్భంగా శివానీ నిన్న హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సినిమా విశేషాలను పంచుకున్నారు. తాను మంచి కథ కోసం ఎదురు చూస్తున్న సమయంలో చిన్నప్పటి స్నేహితుడైన సంగీత దర్శకుడు సింజిత్ ఈ సినిమా కథ గురించి చెప్పినపుడు, ఆ తర్వాత

# రాజమౌళిపై కెన్యా మంత్రి ప్రశంసల వర్షం



భారత్‌కు తిరుగుపయనమైన రాజమౌళి చిత్ర బృందం ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం »%SSMB% 29'. ఈ సినిమాకు సంబంధించి ఒక కీలకమైన అప్‌డేట్‌ను కెన్యా విదేశాంగ శాఖ మంత్రి ముసాలియా ముదావడి స్వయంగా వెల్లడించారు. ఆఫ్రికాలో జరుగుతున్న ఈ సినిమా షూటింగ్ షెడ్యూల్ పూర్తయిందని, చిత్ర బృందం భారత్‌కు తిరుగుపయనమైందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాజమౌళి, ఆయన కుమారుడు కార్తికేయతో పాటు ఇతర ప్రతినిధులతో తాను సమావేశమైన ఫొటోలను ఆయన సోషల్ మీడియాలో పంచుకున్నారు. కెన్యాలో సినిమా షూటింగ్ జరుపుకోవడంపై మంత్రి ముదావడి హర్షం వ్యక్తం చేశారు. "ప్రపంచంలోని గొప్ప ఫిలిం మేకర్లలో ఒకరైన రాజమౌళికి గత రెండు వారాలుగా కెన్యా వేదికగా నిలిచింది. తన అద్భుతమైన కథనాలతో, విజువల్స్‌తో ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన దార్శనికుడు ఆయన" అని ముదావడి తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో ప్రశంసించారు. ఆసియాలోనే అతిపెద్ద చిత్ర నిర్మాణ సంస్థ తమ దేశంలో షూటింగ్ జరుపుకోవడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. సినిమాకు సంబంధించిన ఆసక్తికర వివరాలను కూడా మంత్రి పంచుకున్నారు. తూర్పు ఆఫ్రికాలోని పలు దేశాల్లో లొకేషన్ల కోసం వెతికిన తర్వాత, రాజమౌళి బృందం కెన్యాను ప్రధాన షూటింగ్ ప్రదేశంగా ఎంచుకుందని ఆయన తెలిపారు. సినిమాలోని ఆఫ్రికా సన్నివేశాల్లో దాదాపు 95 శాతం చిత్రీకరణ తమ దేశంలోనే జరిగిందని స్పష్టం చేశారు. మసాయ్ మారా, నైవాషా, సంబురు, అంబోసెలీ వంటి సుందరమైన ప్రదేశాల్లో కీలక సన్నివేశాలను చిత్రీకరించినట్లు వివరించారు.

ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా 120కి పైగా దేశాల్లో విడుదల కానుందని మంత్రి ముదావడి వెల్లడించారు.